అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :277 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ శుక్రవారం- 17 - ఏప్రిల్ - 2026

## తిరుమల శ్రీవారి దర్శనానికి 8 గంటల సమయం



తిరుమల కొండపై ఓ మోస్తరు రద్దీ

భక్తులతో నిండిన 18 కంపార్ట్‌మెంట్లు

నిన్న శ్రీవారిని దర్శించుకున్న 77,077 మంది భక్తులు

హుండీ ద్వారా రూ.3.47 కోట్ల ఆదాయం

తిరుమల శ్రీవారి సన్నిధిలో భక్తుల రద్దీ ఓ మోస్తరుగా కొనసాగుతోంది. టైమ్ స్లాట్ సర్వదర్శనం (ఎస్ఎస్ డీ) టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనం కోసం సుమారు 8 గంటల సమయం పడుతోందని అధికారులు తెలిపారు. గురువారం ఉదయం నాటికి, తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 18 కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండి ఉన్నాయి. భక్తుల రద్దీకి అనుగుణంగా టీటీడీ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. మిగతా..2లో

## నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని తేజస్వి సూర్య కించపరిచారన్న హరీశ్



తెలంగాణ త్యాగాల పునాదులపై ఏర్పడిందని వ్యాఖ్య

రక్తపాతంతో కూడిన విభజనతో తెలంగాణను పోలుస్తారా అని మండిపాటు

మోదీ బాటలో నడుస్తూ తేజస్వి విషం చిమ్ముతున్నారని ఆగ్రహం

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పార్లమెంట్ వేదికగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచిన తేజస్వి సూర్య, వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దశాబ్దాల పోరాటం, వేలాది మంది యువతీ యువకుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణను, రక్తపాతంతో కూడిన విభజనతో పోల్చడం అమరవీరుల త్యాగాలను అవమానించడమేనని మండిపడ్డారు. మిగతా..2లో

## తెలంగాణ సమాజానికి తేజస్వీ సూర్య క్షమాపణలు చెప్పాలి




- తెలంగాణ ఏర్పాటును దేశ విభజనతో పోల్చడంపై ఆగ్రహం
- తెలంగాణ ఎంపీలు మౌనంగా ఉండటమేమిటని ప్రశ్న
- ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారని మండిపాటు
- తెలంగాణ వ్యతిరేకత బీజేపీకి నరనరాన నిండి ఉందన్న కేటీఆర్
- తేజస్వీ సూర్య వ్యాఖ్యలపై బీజేపీ భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్

హైదరాబాద్: పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై బీజేపీ నాయకులు మరోసారి తమ ద్వేషాన్ని వెళ్లగక్కారని,

### తెలంగాణను అవమానించిన
## తేజస్వి సూర్య ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

- తెలంగాణ ఏర్పాటును భారత్-పాక్ విభజనతో పోల్చిన తేజస్వి సూర్య
- తేజస్వి వ్యాఖ్యలను లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించాలని పొన్నం డిమాండ్
- బీజేపీ ఎంపీలు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్న



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోలుస్తూ బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పెను దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ తేజస్వి సూర్యపై నిప్పులు చెరిగారు. తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు అత్యంత అజ్ఞానంతో కూడుకున్నవని, అవి ప్రజాస్వామ్యానికే విఘాతం కలిగించేలా ఉన్నాయని పొన్నం పేర్కొన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలను వెంటనే లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించాలని, రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన రాష్ట్రాన్ని అవమానించినందుకు ఆయన ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ డీఎన్ఏ ఉన్న ప్రతి ఒక్కరూ ఈ వ్యాఖ్యలను ఖండించాలని పొన్నం పిలుపునిచ్చారు. రాష్ట్ర గౌరవాన్ని కించపరిస్తే తెలంగాణ బీజేపీ ఎంపీలు ఎందుకు మౌనంగా ఉంటున్నారు? అని ఆయన నిలదీశారు. తెలంగాణ ఏర్పాటు అనేది దశాబ్దాల పోరాటమని, వేలాది మంది త్యాగాల ఫలితమని, దానిని విద్వేషపూరిత విభజనతో పోల్చడం రాజ్యాంగాన్ని కించపరచడమేనని మండిపడ్డారు. తేజస్వి సూర్యకు తెలంగాణ చరిత్రపై కనీస అవగాహన లేదని ఎద్దేవా చేశారు. ఒక జాతీయ పార్టీకి చెందిన ఎంపీ ఇంత బాధ్యతారాహిత్యంతో మాట్లాడటం సరికాదని హితవు పలికారు.

### తేజస్వి సూర్యపై కల్వకుంట్ల కవిత నిప్పులు..
## రాజీనామా చేయాలని డిమాండ్




- తెలంగాణ అస్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడారంటూ తేజస్విపై కవిత ఫైర్
- పవిత్రమైన ఉద్యమాన్ని అగౌరవపరిస్తే ఊరుకోబోమని హెచ్చరిక
- కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్న

హైదరాబాద్ : పార్లమెంట్ వేదికగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కార్చిచ్చు రేపాయి.

### తెలంగాణలో పలు జిల్లాలకు
## ఆరెంజ్ అలర్ట్




- రానున్న రెండు రోజుల్లో పలు జిల్లాల్లో మరింత పెరగనున్న ఎండలు
- మేడ్చల్, హైదరాబాద్ సహా పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్
- మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 వరకు బయటకు వెళ్లొద్దంటున్న వైద్య నిపుణులు

### మోదీ ప్రసంగంలో
## డీలిమిటేషన్ ప్రస్తావన లేదు

- రాష్ట్రాల ఆందోళనలను ఉద్దేశపూర్వకంగా విస్మరించారు
- లోక్‌సభలో ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రసంగంపై తీవ్ర విమర్శలు గుప్పించిన కాంగ్రెస్
- మోదీ తన స్పీచ్‌లో డీలిమిటేషన్ అనే కీలక అంశాన్ని మినహాయించారని ఆరోపణలు




ఢిల్లీ : మహిళా రిజర్వేషన్ల అమలు కోసం తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ లోక్‌సభలో చేసిన ప్రసంగంపై కాంగ్రెస్ మండిపడింది. మోదీ తన ప్రసంగంలో నియోజకవర్గాల పునర్విభజన అనే కీలక అంశం మినహా మిగతా అన్ని విషయాలపై మాట్లాడారని ఎద్దేవా చేసింది. దక్షిణాది, తూర్పు, ఈశాన్యం, ఉత్తర భారతదేశంలోని పలు రాష్ట్రాల ఆందోళనలను తన ప్రసంగంలో మోదీ ఉద్దేశపూర్వకంగా విస్మరించారని ఆరోపించింది.

### దేశ పార్లమెంటరీ చరిత్రలో
## మరిచిపోలేం

- దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు
- మహిళలకు అవకాశం ఇస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారన్న ప్రధాని మోదీ
- మహిళల బిల్లు విషయంలో అందరూ కలిసి రావాలని పిలుపు




ఢిల్లీ : మహిళా రిజర్వేషన్ల అమలు కోసం తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై చర్చలో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ లక్ష్య సాధనలో మహిళల పాత్ర చాలా కీలకమని వివరించారు. మహిళలకు అవకాశం ఇస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారని పేర్కొన్నారు. గతంలో మహిళా రిజర్వేషన్ల బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు ఇచ్చిన విషయం గుర్తుచేసిన ప్రధాని రిజర్వేషన్లను త్వరగా అమలుచేసేందుకు చేస్తున్న ప్రయత్నానికి ఇప్పుడు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మహిళా బిల్లును వ్యతిరేకించే వారిని మహిళలు క్షమించరన్న ప్రధాని మోదీ, సమయం చూసి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. దేశ పార్లమెంటరీ చరిత్రలో ఈరోజును మరిచిపోలేమన్న మోదీ, ఈ చారిత్రక సమయంలో పాలుపంచుకోవడం

## నారీ శక్తి చట్టం చరిత్రాత్మకం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్




- మహిళా రిజర్వేషన్ బిల్లు చరిత్రాత్మక ముందడుగు అని కొనియాడిన పవన్
- మహిళా సాధికారతకు జనసేన పార్టీ కట్టుబడి ఉందని స్పష్టీకరణ
- వివిధ రంగాల్లో రాణిస్తున్న భారత మహిళల విజయాలను ప్రస్తావించిన పవన్
- నారీశక్తి అనేది నినాదం కాదని, మన నాగరికతకు బలమని వ్యాఖ్య
- రాజ్యాంగ రూపకల్పనలో మహిళల పాత్రను గుర్తు చేసుకున్న జనసేనాని

### స్వీయ జనగణనలో వివరాలను నమోదు చేసుకున్న
## సీఎం చంద్రబాబు

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వీయ జనగణనలో తన వివరాలను నమోదు చేసుకున్నారు.
- జనగణన ప్రక్రియలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.



అమరావతి, ఏప్రిల్ 16: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వీయ జనగణనలో తన వివరాలను నమోదు చేసుకున్నారు. జనగణన ప్రక్రియలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. హౌస్ లిస్టింగ్- హౌస్ సెన్సెస్ కార్యక్రమంలో భాగంగా ఆన్ లైన్ ద్వారా వివరాల నమోదు ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. ఓవ.ఎవఅంబం.ద్రశీజ.ఱఅ వెబ్ సైట్ ద్వారా ముఖ్యమంత్రి వివరాలను నమోదు చేసుకున్నారు. మొత్తం 33 ప్రశ్నలతో కూడిన ఈ సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను మిగతా..2లో

### డీలిమిటేషన్‌పై ప్రధాని భరోసా
## హర్షం వ్యక్తం చేసిన నారా లోకేశ్



- రాష్ట్రాల సీట్ల నిష్పత్తిలో మార్పు ఉండబోదన్న మోదీ
- దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందుతున్న సమయంలో ప్రధాని హామీ ఎంతో కీలకమన్న లోకేశ్
- ఎన్డీయే సమాఖ్య స్ఫూర్తికి కట్టుబడి ఉంటుందని వ్యాఖ్య

అమరావతి : నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలో ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదని, పార్లమెంట్‌లో రాష్ట్రాల సీట్ల నిష్పత్తిలో మార్పు ఉండబోదని ప్రధానమంత్రి మోదీ ఇచ్చిన హామీపై ఏపీ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని చేసిన ఈ ప్రకటన దక్షిణాది రాష్ట్రాలకు పెద్ద ఊరటనిస్తుందని ఆయన పేర్కొన్నారు. జనాభా నియంత్రణలో ముందున్న దక్షిణాది రాష్ట్రాలు, సీట్ల విభజన వల్ల తమ ప్రాధాన్యత తగ్గుతుందని ఆందోళన చెందుతున్న తరుణంలో మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## తిరుమల శ్రీవారి దర్శనానికి 8 గంటల సమయం

నిన్న (ఏప్రిల్ 15) ఒక్కరోజే 77,077 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వెల్లడించింది. 27,241 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీకి రూ.3.47 కోట్ల ఆదాయం లభించింది.

## డీలిమిటేషన్‌పై ప్రధాని భరోసా
## హర్షం వ్యక్తం చేసిన నారా లోకేశ్

ప్రధాని ఇచ్చిన హామీ ఎంతో కీలకమని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఎన్డీయే ప్రభుత్వం సమాఖ్య స్ఫూర్తికి కట్టుబడి ఉందనడానికి ప్రధాని మాటలే నిదర్శనమని కొనియాడారు. ఏ రాష్ట్రం కూడా నష్టపోకుండా అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నదే కూటమి ఉద్దేశమని స్పష్టం చేశారు. "ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదు.. ఇది ఎన్డీయే గ్యారెంటీ" అంటూ లోకేశ్ ఎక్స్ వేదికగా ధీమా వ్యక్తం చేశారు. సమానత్వమే కూటమి లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణలో పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

హైదరాబాద్: తెలంగాణలో భానుడు భగభగలాడుతున్నాడు. రాష్ట్రవ్యాప్తంగా ఎండల తీవ్రత పెరుగుతుండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతుండటంతో వాతావరణ శాఖ అత్యంత కీలకమైన హెచ్చరికలను జారీ చేసింది. ముఖ్యంగా నేడు, రేపు ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. రానున్న రెండు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది. ఉష్ణోగ్రతలు క్రమేపీ 1 నుంచి 2 డిగ్రీల వరకు పెరగొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. నేటి నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వడగాలులు వీచే ప్రమాదం ఉంది. ఆరెంజ్ హెచ్చరికలు ఉన్న జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉంది. ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు తీవ్రంగా ఉంటాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రాకపోవడమే మంచిది. ఒకవేళ బయటకు వెళ్లాల్సి వస్తే తలపాగా, గొడుగు వంటివి వినియోగించాలని, డీహైడ్రేషన్ కాకుండా తగినంత నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్ల వంటి ద్రవ పదార్థాలను తీసుకోవాలని హితవు పలుకుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు ఎండల పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## తేజస్వి సూర్యపై కల్వకుంట్ల కవిత నిప్పులు..
## రాజీనామా చేయాలని డిమాండ్

ఈ వ్యాఖ్యలపై స్పందిస్తూ మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సోషల్ మీడియా వేదికగా తేజస్వి సూర్యపై విరుచుకుపడ్డారు. నిండు పార్లమెంట్‌లో తెలంగాణ అస్తిత్వాన్ని, అమరవీరుల త్యాగాలను కించపరిచేలా మాట్లాడటంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నీకు ఎంత ధైర్యం ఉంటే తెలంగాణ ఏర్పాటును ఒక విద్వేషపూరిత విభజనతో పోలుస్తావు? అంటూ నిప్పులు చెరిగారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన తేజస్వి సూర్య తన ఎంపీ పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అంటే ఒక పోరాటమని, కోట్లాది మంది కలల సాకారమని... అటువంటి పవిత్రమైన ఉద్యమాన్ని అగౌరవపరిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ వంటి బీజేపీ అగ్రనేతలు ఈ వ్యాఖ్యలపై ఎందుకు మౌనంగా ఉన్నారని కవిత ప్రశ్నించారు. సొంత రాష్ట్రాన్ని అవమానిస్తుంటే అడ్డుకోని వారు పదవుల్లో ఉండటానికి అనర్హులని, తెలంగాణ ప్రజలకు వారు సమాధానం చెప్పి తీరాలని డిమాండ్ చేశారు.

## నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని
## తేజస్వి సూర్య కించపరిచారన్న హరీశ్

ఇవాళ బీఆర్ఎస్ ఎంపీలే సభలో ఉండి ఉంటే తేజస్వి సూర్య సంగతి తేల్చేవారని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ రాజ్యాంగబద్ధంగా జరిగిందని గుర్తుచేసిన హరీశ్ రావు... ఈ రాష్ట్రం నేడు దేశానికే ఆదర్శంగా నిలవడాన్ని బీజేపీ జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. ఒకవేళ తెలంగాణ ఏర్పాటు భారత్-పాక్ విభజన వంటిదే అయితే, ఆనాడు పార్లమెంట్‌లో బీజేపీ ఈ బిల్లుకు ఎందుకు మద్దతు ఇచ్చిందని ఆయన సూటిగా ప్రశ్నించారు. గతంలో ప్రధాని మోదీ కూడా రాష్ట్ర ఏర్పాటుపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఇప్పుడు తేజస్వి సూర్య అదే బాటలో నడుస్తూ విషం చిమ్ముతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రం నుంచి ఎన్నికైన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీల మౌనాన్ని హరీశ్ రావు తీవ్రంగా తప్పుబట్టారు. తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచి, ఢిల్లీ పెద్దల ముందు రాష్ట్ర గౌరవాన్ని తాకట్టు పెట్టడం సిగ్గుచేటని ఆరోపించారు. తెలంగాణ ఆత్మగౌరవంపై దాడి చేసే శక్తులను ఇక్కడి ప్రజలు ఎన్నడూ క్షమించరని, త్యాగాల చరిత్రను అగౌరవపరిస్తే సహించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.

## సైనిక ఘర్షణ సమస్యలను పరిష్కరించలేదు
## అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు జరగాలి

శ్చిమాసియా అయినా శాంతి, సుస్థిరతలకే తమ మద్దతు ఉంటుందన్న మోదీ

పశ్చిమాసియా, ఉక్రెయిన్ యుద్ధాలపై భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. సైనిక ఘర్షణ సమస్యలను పరిష్కరించలేదని ఆయన స్పష్టం చేశారు. ఈవిషయంలో భారత్, ఆస్ట్రియాలు ఏకాభిప్రాయంతో ఉన్నాయని మోదీ తేల్చి చెప్పారు. అది ఉక్రెయిన్ అయినా, పశ్చిమాసియా అయినా శాంతి, సుస్థిరతలకే తమ మద్దతు ఉంటుందన్నారు. నానాటికీ పెరుగుతున్న ప్రపంచ సవాళ్లకు పరిష్కారాలను సూచించేందుకు అంతర్జాతీయ స్థాయి సంస్థల్లో సంస్కరణలు జరగాలనే దానిపైనా భారత్, ఆస్ట్రియాలు ఒకే అభిప్రాయంతో ఉన్నాయని ప్రధాని చెప్పారు. ఆస్ట్రియా ఛాన్స్‌లర్ క్రిస్టియన్ స్టాకర్ నాలుగు రోజుల భారత పర్యటన కోసం మంగళవారమే న్యూఢిల్లీకి చేరుకున్నారు. గురువారం రోజు భారత ప్రధాని, ఆస్ట్రియా ఛాన్స్‌లర్ ద్వైపాక్షిక భేటీ జరిగింది. అనంతరం ఏర్పాటుచేసిన సంయుక్త మీడియా సమావేశంలో నరేంద్ర మోదీ మాట్లాడారు.

ప్రపంచంలో చాలా సీరియస్, ఉద్రిక్త పరిస్థితులు

"ప్రస్తుతం యావత్ ప్రపంచం చాలా సీరియస్, ఉద్రిక్త పరిస్థితులను చవిచూస్తోంది. ఈ సవాళ్లు అన్ని ప్రపంచ దేశాలను ప్రభావితం చేస్తున్నాయి, ఆందోళనకు గురి చేస్తున్నాయి. సైనిక ఘర్షణలను కొనసాగిస్తూ పోతే, శాశ్వత పరిష్కారం అనేది అస్సలు లభించదు. అందుకే పశ్చిమాసియా, ఉక్రెయిన్‌లలో శాంతి, సుస్థిరతల స్థాపన అత్యవసరమని భారత్, ఆస్ట్రియా భావిస్తున్నాయి. ఇక ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో సహా పెకిలించాలనే ఉమ్మడి లక్ష్యాన్ని ఇరుదేశాలు కలిగి ఉన్నాయి" అని ప్రధాని మోదీ చెప్పారు.

భారత వాణిజ్యం, పెట్టుబడులకు కొత్త శక్తి

"ఇటీవలె భారత్ – యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కుదిరింది. దీంతో భారత్, ఈయూ మధ్య సరికొత్త సువర్ణ అధ్యాయం మొదలైంది. నేను 2024లో ఆస్ట్రియా పర్యటనకు వెళ్లాను. గత 4 దశాబ్దాల్లో ఆస్ట్రియా పర్యటనకు వెళ్లిన తొలి భారత ప్రధానమంత్రిని నేనే. ఆ పర్యటన ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో కీలక మైలురాయిగా నిలిచింది. ఇప్పుడు ఆస్ట్రియా ఛాన్స్‌లర్ విదేశీ పర్యటనలో తొలి గమ్యస్థానంగా భారతే ఉండటం సంతోషకరం. భారత్‌తో సంబంధాల బలోపేతానికి ఆస్ట్రియా ఇస్తున్న ప్రాధాన్యానికి ఇదొక నిదర్శనం. ఈ పర్యటనతో ఇరుదేశాల మధ్య సహకారం, అన్ని రంగాల్లో వికాసం విషయంలో కొత్త దశ మొదలవుతుందని ఆశిస్తున్నాం. దీంతో భారతదేశ వాణిజ్యం, పెట్టుబడుల విభాగాలకూ కొత్త శక్తి లభిస్తుంది" అని ప్రధాని మోదీ తెలిపారు.

ఆస్ట్రియా నర్సింగ్ రంగంలో భారత నిపుణులకు ఛాన్స్

"ఆస్ట్రియా అనుభవం, భారత్ వేగం, స్థాయులను కలగలిపి యావత్ ప్రపంచం కోసం విశ్వసనీయమైన టెక్నాలజీలు, సప్లై చైన్లను అందుబాటులోకి తెస్తాం. రక్షణ, సెమీ కండక్టర్లు, క్వాంటమ్, బయోటెక్నాలజీ విభాగాల్లోనూ ఇరుదేశాల భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తాం. ఇందులో భాగంగా గురువారం రోజు ఐఐటీ ఢిల్లీ, ఆస్ట్రియాలోని మోంటన్ యూనివర్సిటీ మధ్య అవగాహనా ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. 2023లోనే భారత్ – ఆస్ట్రియా మధ్య సమగ్ర వలసలు, మొబిలిటీ ఒప్పందం కుదిరింది. ఇప్పుడు కొత్తగా కుదిరిన ఒప్పందంలో భాగంగా నర్సింగ్ రంగంలోని భారత నిపుణులు కూడా ఆస్ట్రియాకు వెళ్లొచ్చు. సంయుక్త పరిశోధనలు, స్టార్టప్‌ల భాగస్వామ్యం వంటి విభాగాలనూ బలోపేతం చేస్తాం. గురువారం రోజు మేం ఇండియా – ఆస్ట్రియా వర్కింగ్ హాలిడే కార్యక్రమాన్నీ ప్రారంభిస్తున్నాం" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

టన్నెలింగ్, ఇంజినీరింగ్‌లలో ఆస్ట్రియాకు అపార అనుభవం

"మౌలిక సదుపాయాలు, ఆవిష్కరణలు, సుస్థిరతతో ముడిపడిన పలు విభాగాల్లో భారత్, ఆస్ట్రియాలు ఇప్పటికే కలిసి పనిచేస్తున్నాయి. ఢిల్లీ మెట్రో, రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధి, స్వచ్ఛ ఇంధన ఉత్పత్తి, పట్టణ వికాసం, అటల్ టన్నెల్ (హిమాచల్ ప్రదేశ్), గిర్నార్ రోప్ వే (గుజరాత్) లాంటి ఇంజినీరింగ్ అద్భుతాలను సాకారం చేయడంలో ఆస్ట్రియన్ కంపెనీలు కీలక పాత్ర పోషించాయి. సొరంగాల నిర్మాణం(టన్నెలింగ్), ఇంజినీరింగ్ అద్భుతాల ఆవిష్కరణలో ఆస్ట్రియాకు అపార అనుభవం ఉంది. ఇది భారతదేశంలో అభివృద్ధి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఎంతో దోహదం పడింది. హిమాలయాల్లో 10వేల అడుగుల ఎత్తులో అటల్ టన్నెల్‌ను నిర్మించారు. ఇప్పుడు కూడా ఎన్నో భారత మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో ఆస్ట్రియన్ కంపెనీల భాగస్వామ్యం ఉంది" అని ప్రధాని తెలిపారు.

ఆ 3 విభాగాల్లో కలిసి పనిచేస్తాం : స్టాకర్

భారత్, ఆస్ట్రియాలు వాణిజ్యం, టెక్నాలజీ, హరిత ఇంధనం వంటి విభాగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకుంటాయని ఆస్ట్రియా ఛాన్స్‌లర్ క్రిస్టియన్ స్టాకర్ వెల్లడించారు. దీనివల్ల ఇరుదేశాల ప్రజలు, వ్యాపారాలకు కొత్త అవకాశాలు ఏర్పడతాయన్నారు.

## స్వీయ జనగణనలో వివరాలను నమోదు చేసుకున్న సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



ఏపీ జనగణన డైరెక్టర్ జె.నివాస్ ముఖ్యమంత్రికి వివరించారు. ఈ నెల 30వ తేదీ వరకు ప్రజలు స్వయంగా ఆన్‌లైన్‌లో తమ ఇళ్లకు సంబంధించిన వివరాలు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించామని ముఖ్యమంత్రికి తెలిపారు. మే 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఎన్యుమరేటర్ అధికారులు ఇంటింటికీ వెళ్లి భౌతికంగా ఇళ్ల గణన ప్రక్రియను చేపడతారని తెలియచేశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో పౌరులందరికీ సమానంగా అభివృద్ధి ఫలాలు అందించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. దీని కోసం కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధి ప్రణాళికల్ని రూపొందించటం అవసరమని, ఈ లక్ష్య సాధనలో జనగణన కార్యక్రమం అత్యంత కీలకమని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత తొలిసారిగా ఏపీలో జనగణన కార్యక్రమం జరుగుతోందని, ఇది కేవలం సమాచార సేకరణ మాత్రమే కాకుండా అభివృద్ధికి బలమైన పునాది వేస్తుందని అభిప్రాయపడ్డారు. జనాభా లెక్కల కార్యక్రమం రెండు దశల్లో జరగనుందని, మొదటి దశలో ఇవాల్టి నుంచే ఇండ్ల గణన ప్రారంభమైందని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి ప్రారంభమయ్యే రెండో దశలో జనాభా లెక్కల సేకరణ ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ప్రారంభమైన హౌస్ లిస్టింగ్- హౌస్ సెన్సెస్ కార్యక్రమంలో ప్రజలు స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునే అవకాశం ఉందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి కోరారు. సరైన వివరాలను నమోదు చేయటం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించాలని ప్రజలను కోరారు. జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## నారీ శక్తి చట్టం చరిత్రాత్మకం: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తీసుకువచ్చిన 'నారీ శక్తి వందన్ అధినియం సవరణ బిల్లు' ఒక చరిత్రాత్మక ముందడుగు అని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా పాలనలో వారికి సముచిత స్థానం దక్కుతుందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహిళా సాధికారతకు జనసేన పార్టీ మాటలతో కాకుండా చేతలతో ఎప్పుడూ మద్దతుగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్న పవన్ కల్యాణ్, "2019 ఎన్నికల్లో మేము వాగ్దానం చేసినట్లుగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల పట్ల మా నిబద్ధత, సమాన అవకాశాలు, సరైన ప్రాతినిధ్యంపై మాకున్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది" అని తెలిపారు. మహిళలు సమాజానికి పునాది అని, కుటుంబాలను తీర్చిదిద్దడం నుంచి దేశ నిర్మాణంలో పాలుపంచుకోవడం వరకు వారి పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. "మహిళ ఎదిగితే దేశం ఎదుగుతుంది. ఇది వారికి కొత్త హక్కులు ఇవ్వడం కాదు, వారికి న్యాయంగా చెందాల్సిన వాటిని తిరిగి ఇవ్వడం. బలమైన మహిళలు బలమైన కుటుంబాలను నిర్మిస్తారు. బలమైన కుటుంబాలు బలమైన దేశాన్ని నిర్మిస్తాయి. ఇకపై 'నారీ శక్తి' కేవలం నినాదం కాదు, మన నాగరికతకు బలంగా నిలుస్తుంది. న్యాయమైన, సమానమైన, సాధికారత కలిగిన భారతదేశాన్ని నిర్మించడానికి ఈ స్ఫూర్తితో ముందుకు సాగుదాం" అని పవన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న భారత మహిళల విజయాలను ఆయన కొనియాడారు. సైప్రస్‌లో జరిగిన ఉమెన్స్ క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో గెలిచి, ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌కు సవాల్ చేసే హక్కును పొందిన తొలి భారతీయ మహిళగా ఆర్. వైశాలి చరిత్ర సృష్టించడాన్ని ప్రస్తావించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఇస్రో శాస్త్రవేత్త రీతూ కరిధాల్ నుంచి ఒలింపిక్స్‌లో పీవీ సింధు, మీరాబాయి చాను, బాక్సింగ్‌లో నిఖత్ జరీన్ వరకు ఎందరో మహిళలు దేశానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన దాక్షాయణి వేలాయుధన్, హంసా మెహతా, దుర్గాబాయి దేశ్‌ముఖ్, విజయలక్ష్మీ పండిట్, రాజకుమారి అమృత్ కౌర్ వంటి వారి సేవలను పవన్ గుర్తు చేసుకున్నారు. "ప్రతిభకు అవకాశం తోడైనప్పుడు, మహిళలు నాయకత్వం వహిస్తారు, రాణిస్తారు, దేశాలకు స్ఫూర్తిగా నిలుస్తారని ఈ విజయాలన్నీ నిరూపిస్తున్నాయి" అని ఆయన పేర్కొన్నారు.



## దేశ పార్లమెంటరీ చరిత్రలో మరిచిపోలేం- దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు

మొదటి పేజి తరువాయి

అదృష్టంగా భావిస్తున్నాని అన్నారు. దేశ రాజకీయాల్లో మహిళల పాత్ర కీలకమని, వారిని కలుపుకుని ముందుకెళ్తున్నామని చెప్పారు. మహిళలకు అవకాశం ఇస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారని కొనియాడారు. "ఎవరైతే రాజకీయ కోణంలోనే ఆలోచిస్తారో, నేను వారికి ఒక సలహా ఇవ్వాలనుకుంటున్నా. ఒక మిత్రుడిగా సలహా ఇస్తున్నాను. ఇది అందరికీ ఉపయోగపడుతుంది. మహిళా బిల్లును వ్యతిరేకించే వారిని మహిళలు క్షమించరు. మన దేశంలో ఎప్పటి నుంచి అయితే మహిళా రిజర్వేషన్ల చర్చ జరిగిందో, ఆ తర్వాత ఎప్పుడెప్పుడు ఎన్నికలు వచ్చాయో, ప్రతి ఎన్నికల్లోనూ మహిళలకు లభించే ఈ హక్కును ఎవరెవరైతే వ్యతిరేకించారో, దేశంలోని మహిళలు వారిని క్షమించలేదు. వారి పరిస్థితి అధ్వాన్నం కంటే అధ్వాన్నంగా మార్చారు. 2024 ఎన్నికల్లో మాత్రం అలా జరగలేదు. ఎందుకు జరగలేదు? ఎందుకంటే 2024లో అందరూ ఏకాభిప్రాయంతో దీనిని ఆమోదించారు. కాబట్టి ఇది ఒక అంశంగానే మిగలలేదు. ఎవరి పక్షాన రాజకీయ లబ్ధి కలగలేదు. ఎవరికీ నష్టం కూడా కలగలేదు. సహజ సిద్ధంగా ఏయే అంశాలు ఉన్నాయో ఆ అంశాల ఆధారంగానే ఎన్నికలు జరిగాయి. ఎందుకంటే 2024లో అందరూ కలిసి ఉన్నారు. చరిత్ర సాక్షిగా ఈ రోజు కూడా నేను ఒకటి చెబుతున్నాను. ఒకవేళ మనం అందరం కలిసి ఈ నిర్ణయం తీసుకుంటే అది ఏ ఒక్క పార్టీ విజయం కాకుండా దేశ ప్రజాస్వామ్యానికే గొప్ప విజయంగా మారుతుంది."

**నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి**

### డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు : మోదీ

మహిళా బిల్లుపై కొందరు ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన రాజకీయాలు చేస్తున్నారని ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదని తేల్చిచెప్పారు. చిన్న రాష్ట్రం, పెద్ద రాష్ట్రం అనే భేదాలు మాకు లేవని స్పష్టం చేశారు. "దేశం విషయంలో మనమంతా ఒక్కటవ్వాలి. దేశానికి మేలు చేసే ప్రతి విషయంలో సభ్యులంతా కలవాలి. ఈ బిల్లు తీసుకురాగానే కొందరు విభజన రాజకీయాలు చేస్తున్నారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన తీసుకువస్తున్నారు. విభజన రాజకీయాలు చేసే వారిని ప్రజలు ఇప్పటికే దూరం పెట్టారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదు. చిన్న రాష్ట్రం, పెద్ద రాష్ట్రం అనే భేదాలు మాకు లేవు. ఏ ప్రాంతానికీ అన్యాయం జరగదని హామీ ఇస్తున్నాం. ఏ రాష్ట్రానికీ నష్టం జరగదని వాగ్దానం చేస్తున్నాం. అనేక పార్టీలు మహిళల హక్కులను ఇన్నాళ్లూ అడ్డుకున్నాయి. దాన్ని గుర్తించే మేం ఇప్పుడు మహిళలకు వారి హక్కులు కల్పిస్తున్నాం. అనేక కారణాలు చూపించి గతంలో మహిళా బిల్లును అడ్డుకున్నారు. సాంకేతిక కారణాలు చూపించి 30 ఏళ్లపాటు మహిళా బిల్లును అడ్డుకున్నారు. మహిళా బిల్లుకు పార్టీలన్నీ ఏకగ్రీవంగా మద్దతివ్వాలి. మహిళలు తమ హక్కులపై 30 ఏళ్లుగా గొంతు విప్పుతున్నారు. క్షేత్రస్థాయిలో మహిళలు 30 ఏళ్లుగా పోరాడుతున్నారు. రాజకీయాల్లో శక్తిసామర్థ్యాలు చూపించేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నారు. ఎవరికైనా అవకాశం ఇస్తేనే కదా వారి సామర్థ్యం తెలుస్తుంది. మహిళా బిల్లుకు మద్దతిచ్చే పార్టీలకే మనుగడ ఉంటుంది. దేశ రాజకీయాల్లో, వివిధ రంగాల్లో మహిళలను కలుపుకుని వెళ్లాల్సిందే. దేశ ప్రయోజనాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నాం. మహిళల పురోగతిని కొన్ని పార్టీలు ఎందుకు అడ్డుకుంటున్నాయి? మహిళల శక్తిసామర్థ్యాలు తెలుసు కనుకే వారిని ప్రోత్సహిస్తున్నాం. మహిళా బిల్లు క్రెడిట్ మేం మాత్రమే తీసుకోం. మహిళా బిల్లు క్రెడిట్ అందరికీ దక్కుతుంది. మహిళా బిల్లుపై అన్ని పార్టీల నేతల ఫొటోలూ వేసుకోండి."

**నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

### మహిళల స్వావలంబన కూడా ఉంటేనే అది సంపూర్ణ వికసిత్ భారత్ : మోదీ

"మహిళా రిజర్వేషన్ బిల్లు దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు. 30 ఏళ్లపాటు ప్రయత్నాలు జరిగినా గతంలో ఇది సాకారం కాలేదు. చారిత్రక సందర్భంగా భాగం కావటం అదృష్టంగా భావిస్తున్నా. ఈ బిల్లు దేశ దశ, దిశను మార్చనుంది. వికసిత్ భారత్ అంటే రోడ్లు, రైళ్లు, మౌలిక సదుపాయాలు మాత్రమే కాదు. మహిళల స్వావలంబన కూడా ఉంటేనే అది సంపూర్ణ వికసిత్ భారత్. మహిళా రిజర్వేషన్ బిల్లును దేశప్రజలంతా స్వాగతిస్తున్నారు. ఈ బిల్లును తేవటంలో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదు. ఇది రాజకీయ పార్టీల కోసం తెచ్చింది కాదు దేశ ప్రజల కోసం తెచ్చిన బిల్లు. 30 ఏళ్ల క్రితమే మహిళా బిల్లు తెచ్చామంటున్నారు మరి ఎవరికైనా మేలు జరిగిందా? గ్రామీణస్థాయిలో రిజర్వేషన్ల వల్ల మహిళలకు రాజకీయ అవగాహన వచ్చింది. గ్రామీణ స్థాయిలో మహిళలు ఇప్పటికే నాయకులుగా రాణిస్తున్నారు. ఒక్కసారి 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చి చూస్తే మహిళా శక్తి ఏంటో చూస్తారు." అని ప్రధాని మోదీ అన్నారు.

## మోదీ ప్రసంగంలో డీలిమిటేషన్ ప్రస్తావన లేదు

మొదటి పేజి తరువాయి

చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు ఉద్దేశించిన మూడు బిల్లులపై ఓటింగ్‌కు పెట్టినప్పుడు అది వీగిపోతుందని కాంగ్రెస్ తెలిపింది. రాజ్యాంగాన్ని అణగదొక్కడానికి, వ్యవస్థను హైజాక్ చేయడానికి ప్రభుత్వం చేస్తున్న కుట్రపూరిత ప్రయత్నం లోక్‌సభలో నిస్సందేహంగా ఓటమిని చవిచూస్తుందని విమర్శించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు.

### మోదీ సర్కార్ విపక్షాల్లో నమ్మకాన్ని కలిగించలేకపోయింది : జైరాం రమేశ్

"ప్రధాని మోదీ తన సహజ స్వభావానికి భిన్నంగా లోక్‌సభలో కేవలం 40 నిమిషాల పాటు మాత్రమే ప్రసంగించారు. తనకు అలవాటైన రీతిలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో వాస్తవంగా చర్చనీయాంశమైన నియోజకవర్గాల పునర్విభజన అనే కీలక విషయం తప్ప మిగతా అన్ని అంశాల గురించి మోదీ మాట్లాడారు. డీలిమిటేషన్‌పై లేవనెత్తిన ఒక్క ఆందోళనను కూడా ఆయన పట్టించుకోలేదు. ప్రధాని మోదీ పదేపదే విపక్షాల సహకారం, ఈ బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించడం కోసం పిలుపునిచ్చారు. కానీ దురదృష్టవశాత్తు ఆయన ప్రభుత్వం విపక్షాల్లో నమ్మకాన్ని కలిగించలేకపోయింది. ఈ బిల్లుల గురించి తమ ప్రభుత్వం ప్రతి పార్టీతో సమావేశమైందని ప్రధాని మోదీ చెప్పారు. కానీ వాస్తవం ఏమిటంటే తమిళనాడు, బంగాల్‌లలో ఎన్నికల ప్రచారం ముగిసిన (ఏప్రిల్ 29) తర్వాత అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని విపక్ష నేత పదేపదే ఇచ్చిన పిలుపులను ప్రభుత్వం తిరస్కరించింది. లోక్‌సభ, అసెంబ్లీ స్థాయిల్లో నియోజకవర్గాల పునర్విభజనను చేపడుతున్నప్పటికీ కేంద్ర సర్కార్ అధికారికంగా గానీ, అనధికారికంగా గానీ ఒక్క రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా సంప్రదించలేదు."

**జైరాం రమేశ్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి**

### 'మోదీ ఉద్దేశపూర్వక అంధత్వాన్ని ప్రదర్శించారు'

డీలిమిటేషన్ ఎలా జరుగుతుందనే దానిపై ఎలాంటి వివరాలను లిఖితపూర్వకంగా వెల్లడించడానికి మోదీ ప్రభుత్వం నిరాకరించిందని జైరాం రమేశ్ విమర్శించారు. అందుకు బదులుగా లోక్‌సభ స్థానాలను సమూలంగా మార్చే ప్రమాదకరమైన బిల్లులను ప్రవేశపెట్టిందని ఆరోపించారు. పలువురు సీఎంలు, ఎంపీలు లేవనెత్తిన తీవ్రమైన సమస్యలను సాంకేతిక సాకులు అని ప్రధాని మోదీ ముద్ర వేశారని మండిపడ్డారు. దక్షిణాది, తూర్పు, ఈశాన్యం, నార్త్ ఇండియాలోని పలు రాష్ట్రాల ఆందోళనల పట్ల మోదీ ఉద్దేశపూర్వక అంధత్వాన్ని ప్రదర్శించారని దుయ్యబట్టారు. ఆ ప్రాంతాల ప్రజల న్యాయమైన ఆందోళనలను అత్యంత నిర్లక్ష్యంగా కొట్టిపారేశారని విమర్శించారు. ఈ నెల చివరలో జరిగే ఎన్నికల్లో తమిళనాడు, బంగాల్ ప్రజలు ఈ అవమానానికి నిస్సందేహంగా ప్రతిస్పందిస్తారని అన్నారు. ప్రధాని తన ప్రసంగంలో తన కుల నేపథ్యాన్ని కూడా సౌకర్యవంతంగా ప్రస్తావించారని గుర్తు చేశారు. కానీ మహిళా రిజర్వేషన్ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందినప్పుడు (2023 సెప్టెంబరులో) నుంచి ఈ రోజు (గురువారం) వరకు ప్రతిపక్షం నిరంతరం లేవనెత్తుతున్న అంశంపై మోదీ తన ప్రసంగంలో స్పందించలేదన్నారు. "ఇతర వెనుకబడిన వర్గాలకు చెందిన మహిళల కోసం రిజర్వేషన్‌లో కోటాను ప్రవేశపెట్టాలి. కానీ ప్రధాని మోదీ రాజకీయ ప్రయోజనాల కోసం తన గుర్తింపును ప్రదర్శిస్తూనే ఉన్నారు. కానీ ఈ డిమాండ్ పట్ల కావాలనే చెవిటివారిలా వ్యవహరిస్తున్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్ల కారణంగా దేశవ్యాప్తంగా నారీమణుల్లో వచ్చిన రాజకీయ చైతన్యాన్ని ప్రధాని మోదీ పరోక్షంగా అంగీకరించారు. క్షేత్రస్థాయిలో జరిగిన ఈ విప్లవం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దార్శనికతకు ప్రతిరూపం అనే విషయాన్ని మోదీ ప్రస్తావించలేదు. మహిళల అభ్యున్నతి పట్ల కాంగ్రెస్ నిబద్ధతను ఎవరూ సవాలు చేయలేరు. రాజ్యాంగాన్ని ఉల్లంఘించి, వ్యవస్థను హైజాక్ చేసే ఈ కుట్రపూరిత ప్రయత్నంలో రేపు (శుక్రవారం) సాయంత్రం 4 గంటలకు లోక్‌సభలో మోదీ ప్రభుత్వం నిస్సందేహంగా ఓటమిని చవిచూస్తుంది. బిల్లును ప్రవేశపెట్టేందుకు జరిగిన ఓటింగ్ కేవలం ఒక ట్రైలర్ మాత్రమే" అని జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు.

## తెలంగాణ సమాజానికి తేజస్వీ సూర్య క్షమాపణలు చెప్పాలి: కేటీఆర్

మొదటి పేజి తరువాయి

ఆ పార్టీ నేతలకు తెలంగాణ అస్తిత్వంపై ఏమాత్రం గౌరవంలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటాన్ని భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చడం అత్యంత మూర్ఖత్వమని, ఇలాంటి అహంకార పూరిత, తెలంగాణ వ్యతిరేక వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. బీజేపీ నాయకులు పదేపదే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, అమర వీరుల త్యాగాలను అవమానించడం అలవాటుగా మార్చుకున్నారని మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మొదలు ఈరోజు ఎంపీ తేజస్వీ సూర్య వరకు ప్రతి ఒక్కరు తెలంగాణ వ్యతిరేకతను పదేపదే చాటుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటుపై విషం కక్కుతూ బీజేపీ చేస్తున్న వ్యాఖ్యలను తెలంగాణ సమాజం గుర్తు పెట్టుకుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం అనేది ఎవరి దయాదాక్షిణ్యాల వల్లనో, ఎవరి భిక్ష వల్లనో ఏర్పడలేదని అన్నారు. దశాబ్దాల పాటు సాగిన సుదీర్ఘ పోరాటం, వేలాదిమంది యువకుల బలిదానాల ఫలితంగా ఈ గడ్డ విముక్తి పొందిందని గుర్తు చేశారు. అస్తిత్వం కోసం ప్రజలు చేసిన ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాన్ని దేశ విభజన లాంటి విషాదకర సంఘటనలతో పోల్చడం ద్వారా బీజేపీ తన కుసంస్కారాన్ని బయటపెట్టుకుందని విమర్శించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదని ఆయన హెచ్చరించారు. పార్లమెంటు సాక్షిగా తోటి ఎంపీ తెలంగాణపై విషం చిమ్ముతున్నా, అక్కడే ఉన్న ఎనిమిది మంది రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండటం అత్యంత సిగ్గుచేటని దుయ్యబట్టారు. కనీసం తెలంగాణ నుంచి ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ ఎంపీలు కూడా బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలను ఖండించకుండా మౌనంగా ఉండడం దారుణమని అన్నారు. తమ కళ్ల ముందే తెలంగాణను అవమానిస్తున్నా అడ్డుకోలేకపోయిన వీరు, ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని భావిస్తున్న ఈ ఎంపీల వైఖరిని తెలంగాణ సమాజం గమనిస్తోందన్నారు. తెలంగాణను కించపరిచిన తేజస్వీ సూర్య తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలకు బీజేపీ పార్టీ కూడా తెలంగాణ ప్రజలకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే తేజస్వీ సూర్య వ్యాఖ్యలే బీజేపీ అధికారిక విధానంగా భావించాల్సి వస్తుందని కేటీఆర్ హెచ్చరించారు.



# బాధితులకు భరోసా కేంద్రాలు కొండంత అండ







### కేంద్ర పనితీరును అడిగి తెలుసుకున్న అడిషనల్ డీజీపీ చారు సిన్హా

### నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని ఆదేశం

### కరీంనగర్ భరోసా కేంద్రం తనిఖీ

**విజేత,కరీంనగర్ :** లైంగిక వేధింపులకు గురైన మహిళలు, చిన్నారులకు సురక్షితమైన వాతావరణంలో చేయూతను అందించి, వారిలో ఆత్మస్థైర్యం నింపేందుకు 'భరోసా' కేంద్రాలు కొండంత అండగా నిలుస్తున్నాయని రాష్ట్ర అడిషనల్ డీజీపీ (సీఐడీ ఉ ఏసీబీ) చారు సిన్హా పేర్కొన్నారు. గురువారం నాడు కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా కొత్తపల్లిలో ఉన్న 'భరోసా' కేంద్రాన్ని ఆమె సందర్శించి, క్షేత్రస్థాయిలో అందుతున్న సేవలను తనిఖీ చేశారు.కేంద్రంలోని ప్రతి విభాగాన్ని సందర్శించిన అడిషనల్ డీజీపీ, సిబ్బందితో మాట్లాడి పనితీరును సమీక్షించారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన ఆమె, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. బాధితులకు తక్షణ న్యాయ సహాయం, కౌన్సిలింగ్ అందించడంలో ఏమాత్రం జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "తెలంగాణ పోలీసు శాఖలోని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలు మంచి సత్ఫలితాలను ఇస్తున్నాయి. లైంగిక వేధింపుల కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా పక్కాగా ఆధారాలను సేకరించాలి. బాధితులకు ప్రభుత్వం నుండి అందాల్సిన నష్టపరిహారం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలి" అని అధికారులను ఆదేశించారు. 2024 డిసెంబర్లో ప్రారంభమైన ఈ కేంద్రం, బాధితులకు పోలీస్ స్టేషన్లు మరియు ఆసుపత్రులకు తిరిగే ఇబ్బంది లేకుండా ఒకే చోట అన్ని సేవలు అందించడం అభినందనీయమన్నారు.తనిఖీ అనంతరం భరోసా కేంద్రం ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ వెంకటస్వామి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పుల్లయ్య, ఎస్సై అనూష, భరోసా కేంద్రం సిబ్బంది మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం 6 గ్యారంటీల అమలు కోసం 1000 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు

### జిల్లా కలెక్టర్ కె.హైమావతి తెలిపారు






**విజేత,సిద్దిపేట ప్రతినిధి :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలలో మండల స్థాయి సభ నిర్వహించారు. అందులో భాగంగా కొమరవెల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కొమరవెల్లి మండల స్థాయి సభలో జిల్లా కలెక్టర్ కె.హైమావతి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సంబంధిత శాఖల మండల అధికారులు ఆయా శాఖల ద్వారా చేపట్టిన ప్రజా అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల వివరాలు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజలను ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములను చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజులపాటు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని దానిలో భాగంగా ఈ నెల 2వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించామని, జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో మండల స్థాయి సభను నిర్వహిస్తున్నామని అన్నారు. మే మాసంలో నియోజకవర్గ స్థాయి మరియు జిల్లాస్థాయి సమావేశం నిర్వహిస్తామని అన్నారు. 99 రోజుల కార్యచరణలో భాగంగా ప్రతివారం ఒక డిపార్ట్మెంట్ థీమ్ ను తీసుకొని జూన్ 11వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని మొదటివారం ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఫైల్ క్లియరెన్స్, పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించామని, తర్వాత హెల్త్ వీక్, ఇప్పుడు అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజల సురక్షిత ప్రయాణం కోసం వాహనదారులు తప్పకుండా రహదారి భద్రత నియమాలు పాటించాలని సూచించారు. సంక్షేమ కార్యక్రమాలు, డ్రగ్స్ నియంత్రన, రైతు సంక్షేమం, విద్యా కార్యక్రమాలు, క్రీడలు యువజన సంక్షేమం,మహిళా సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ అంశాలపై నిర్ణీత ప్రణాళిక ప్రకారం 99 రోజులలో నిర్వహిస్తామని తెలిపారు. రైతులు పంట మార్పిడి విధానం మరియు సేంద్రియ వ్యవసాయం చేసి పాటించి అధిక దిగుబడిని సాధించడంతోపాటు భూమి సారం పెరిగేలా చూడాలని అన్నారు.జిల్లాలో కొత్తగా 25 వేల రేషన్ కార్డులను మంజూరు చేయడంతో పాత రేషన్ కార్డులలో 37 వేల మంది సభ్యులను చేర్చి ప్రతినెల 6580 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, జిల్లాలో 11241 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా 9954 ఇండ్ల గ్రౌండింగ్ జరిగిందని 204 కోట్ల రూపాయల బిల్లులను చెల్లించడం జరిగిందని కొత్తగా ప్రతి నియోజకవర్గానికి మరొక 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్యాస్ సబ్సిడీ కోసం 22 కోట్ల 83 లక్షల రూపాయలు సబ్జరీ అందించడం జరిగిందని, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు వినియోగించుకున్న లబ్ధిదారులకు 152 కోట్ల రూపాయల విలువైన ఉచిత విద్యుత్ అందించడం జరిగిందనీ, రైతు భరోసా పథకం ద్వారా మూడు లక్షల పదకొండు వేల మంది రైతుల ఖాతాలలో 392 కోట్ల రూపాయలను తాజాగా జమ చేయడం జరిగిందని, 330 కోట్ల రూపాయలు మహిళల ఉచిత బస్సు ప్రయాణం కు చెల్లించడం జరిగిందని, పేద ప్రజల అభివృద్ధి, రైతుల సంక్షేమ, అభివృద్ధి కోసం 1 వెయ్యి కోట్ల రూపాయలు ఆరు గ్యారెంటీ ల ద్వారా జిల్లాలో ప్రభుత్వం ఖర్చు చేయడం తెలిపారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ స్కూల్ వ్యవస్థను ప్రవేశపెట్టిందని దానిలో భాగంగా మర్కుక్ మండలంలో ఈ విద్యా సంవత్సరం నుండి తెలంగాణ పబ్లిక్ స్కూల్ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కొండపాక మండల కేంద్రంలో 200 కోట్ల రూపాయలతో 16 ఎకరాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామంలో ఇప్పటికే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయనున్నదని ఈ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయల జీవిత బీమా ప్రతి కుటుంబానికి లభిస్తుందని తెలిపారు. పిల్లలు ఆరోగ్యంగా ఎదిగేందుకు ఈ విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ కాలేజీలలో కూడా ఉచిత మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయనున్నదని అదేవిధంగా ప్రైమరీ స్కూల్స్, హై స్కూల్స్ తో పాటు ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ఉదయం అల్పాహారం కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం చేపట్టనున్నదని తెలిపారు.ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా పోలీస్ శాఖ వారి ద్వారా రహదారి భద్రత పై మరియు మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ద్వారా పౌష్టికాహారం తీసుకోవడంపై ప్రతిజ్ఞ చేయించారు.మహిళా శిశు సంక్షేమ శాఖ వారు ఏర్పాటు చేసిన పౌష్టికాహారం ఎగ్జిబిషన్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, తాసిల్దార్, ఎంపీడీవో, సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులు సర్పంచులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులపై కబ్జా గ్యాంగ్ రాజ్యం..! నల్లబెల్లిలో అక్రమాల హడావిడి

### నన్నెవరు ఆపుతారు? అన్న ధైర్యం... అధికారుల మౌనంపై మండిపాటు 29 గ్రామాల్లో చెరువు భూముల దోపిడి... కలెక్టర్ తక్షణ జోక్యం కోరుతున్న ప్రజలు






**విజేత నల్లబెల్లి :** మండలంలో చెరువుల భూములపై కబ్జాదారుల అక్రమాలు రోజురోజుకు విపరీతంగా పెరుగుతూ ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. చెరువుల సంరక్షణ కోసం అమల్లో ఉన్న చట్టాలు కేవలం కాగితాలకే పరిమితమైపోయాయని స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.మండలంలోని పలు గ్రామాల్లో చెరువు భూములను ఆక్రమించి బోర్లు వేయడం, ఆ నీటిని వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం బహిరంగంగానే కొనసాగుతుండటం గమనార్హం. ఈ అక్రమాల వెనుక కొందరు ప్రభావశీలుల అండ ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నన్నెవరు అడుగుతారుఅన్నట్టుగా కబ్జాదారులు నిర్భయంగా వ్యవహరించడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది.మండల పరిధిలోని 29 గ్రామపంచాయతీల్లో చెరువు భూముల అక్రమ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయన్న ఆరోపణలు సంచలనంగా మారాయి. ప్రజా ఆస్తులను కాపాడాల్సిన అధికారుల నిర్లక్ష్యమే ఈ దందాకు బలమవుతోందని స్థానికులు మండిపడుతున్నారు.ఇప్పటికైనా ఆర్డీవో,తహసీల్దార్లు తక్షణమే ఫీల్డ్‌లోకి దిగి పరిశీలనలు చేపట్టాలని,అక్రమ ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారే అవకాశముందని హెచ్చరిస్తున్నారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని చెరువుల భూములను రక్షించడంతో పాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

# పోలిస్టేషన్ కి హాజరై జామిన్ సమర్పించి వచ్చిన బిఆర్ఎస్ నాయకులు

### కౌన్సిలర్ ఆకుల యాదగిరిని కిడ్నప్ చేసామంటూ తప్పుడు ఆరోపణలతో మాపై కేసు నమోదు.




**విజేత, ఇబ్రహీంపట్నం :-** మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ సీట్లు కైవసం చేసుకోలేనప్పటికి చైర్మన్ పీఠం కైవసం చేసుకోవాలన్నా దురుదేశంతో మా పై తప్పుడు ఆరుపణలు చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో జరిగిన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ కౌన్సిలర్ ఆకుల యాదగిరిని కిడ్నప్ చేసామంటూ తప్పుడు ఆరోపణలతో మాపై కేసు నమోదు చేయడం జరిగిందని మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కేసు హై కోర్టులో విచారణ ఉండటంతో కోర్టు ఆదేశాల మేరకు గురువారం ఇబ్రహీంపట్నం పోలిస్టేషన్ లో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డికిషన్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు వచ్చి జామిన్ సమర్పించి రావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి మెజారిటి సీట్లు కైవసం చేసుకోలేనప్పటికి చైర్మన్ పీఠం కైవసం చేసుకోవాలన్నా దురుదేశంతో మా పై తప్పుడు ఆరుపణలు చేస్తూ, అధికార పార్టీ స్థానిక ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి అధికారం ఉందని పోలీసులను పావుగా వాడుకొని ఇష్టనుసారంగా తప్పుడు కేసులు పెట్టడం జరిగిందని, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో మెజారిటీ ఉన్న బిఆర్ఎస్ పార్టీ చైర్మన్ పీఠం దక్కిచుకుందని ప్రజలు అభివృద్ధి, న్యాయం వైపే మొగ్గ చూపరని, మాపై గానీ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై ఏలాంటి తప్పుడు కేసులు పెట్టిన న్యాయం కోసం ఎంతవరకైనా పోరాటం చేస్తామని అన్నారు. ఇవన్నీ గమనిస్తున్నా ప్రజలు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఏ ఎన్నికలు వచ్చిన బిఆర్ఎస్ కే పట్టాం కడుతున్నారని అన్నారు.

# వెంకన్న గుడిలో చోరీ వెండి, బంగారు ఆభరణాలు దోచుకెళ్లిన దుండగులు





**విజేత మామడ:** మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం రాత్రి దొంగలు చోరీకి పాల్పడ్డారు. స్థానికుల కథనం ప్రకారం, ఆలయ ప్రధాన గేటు గొళ్ళెం విరగగొట్టి లోపలికి ప్రవేశించిన దుండగులు, గర్భగుడి తలుపు తాళాలను పగులగొట్టారు. అనంతరం సీసీ కెమెరా వైర్లను కత్తిరించి ఆధారాలను చెరిపివేయడానికి ప్రయత్నించారు. ఆలయ నిర్వాహకుల వివరాల ప్రకారం, శ్రీ వేంకటేశ్వర స్వామివారి విగ్రహంపై ఉన్న సుమారు 13 గ్రాముల బంగారం, 5 కిలోల వెండిని దొంగలు అపహరించారు. ఇదే ఆలయంలో గతంలో కూడా హుండీ డబ్బులను దోచుకెళ్లిన ఘటనలు జరిగినట్లు తెలిపారు. ఇటీవల నిర్వహించిన శ్రీ వారి కళ్యాణం సందర్భంగా నుంచే దొంగలు రెక్కీ నిర్వహించి ఈ చోరీకి పాల్పడినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.ఈ నేపథ్యంలో, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన నాకాబందీ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# కరీంనగర్ 12 వ డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ ఆధ్వర్యంలో మహిళల బైక్ ర్యాలీ







**విజేత, కరీంనగర్ :** మహిళలకు చట్ట సభల్లో 33%రిజర్వేషన్లు కల్పించే నారి శక్తి వందన్ చట్టంకు మద్దతుగా కరీంనగర్లో నారీశక్తి స్కూటీ ర్యాలీ లో పాల్గొనడం జరిగిందిఇందులో సరస్వతి శోభ, కొల్లూరి స్వరూప, నూనె కోమల, సింగిరెడ్డి సమతా, బుజ్జా సృజన, రమణ, స్వరూప వాసుదేవ కాలనీ నుండి తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

# పిల్లలు ఆడుతూ పాడుతూ చదువు నేర్చుకునేలా ప్రీ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేయాలి..!



**విజేత మామడ:** మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు చిన్నారుల కోసం మండలం లోని కమల్ కోట గ్రామం లో పూర్వ ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని సర్పంచ్ రావుల ముత్యంరెడ్డి బుధవారం రోజు నిర్మల్ జిల్లా విద్యాశాఖాధికారి సాయన్నను వారి కార్యాలయంగా లో కలసి వినతిపత్రం జరిగింది. ఆటపాటలతో కూడిన అభ్యసనం ద్వారా చిన్నారులకు ఆహ్లాదకర వాతావరణం ఏర్పడి ప్రాథమిక పాఠశాల చదువుకు ఆసక్తి పెరిగి క్రమశిక్షణ అలవడుతుందని ముత్యంరెడ్డి డీఈఓ కు వివరించారు. సానుకూలంగా స్పందించిన డీఈవో వచ్చే విద్యా సంవత్సరం నుండి ఏర్పాటు చేసేలా హామీ ఇవ్వడం జరిగిందని ముత్యంరెడ్డి మీడియాకు తెలిపారు.

# శారీరక సంబంధం కోసం దారుణం..

### ప్రియుడితో కలిసి భర్తను హత్య చేయించిన భార్య





**విజేత హన్మకొండ జిల్లా బ్యూరోచీఫ్ :** హన్మకొండ జిల్లా, పరకాలలో దారుణం ఆధారాలు దొరక్కుండా పెట్రోల్ పోసి తగులబెట్టిన నిందితులుభార్య, ప్రియుడు సహా ఎనిమిది మందిని అరెస్టు చేసిన పోలీసులు, హన్మకొండ జిల్లాలో పరకాలలో దారుణం జరిగింది. వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడనే కారణంతో భార్య తన ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసింది. భర్తను అతి కిరాతకంగా చంపి, ఆధారాలు దొరక్కుండా పెట్రోల్ పోసి తగులబెట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పరకాలకు చెందిన సుమన్ ఒక రెస్టారెంటులో పని చేస్తున్నాడు. అతనికి భార్య లావణ్య, ఇద్దరు పిల్లలు. భార్యకు కమలాపూర్ మండలం వంగపల్లికి చెందిన ఒక వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ విషయమై భార్యాభర్తల మధ్య పలుమార్లు గొడవలు జరిగాయి.ఈ క్రమంలో తనభర్తనువదిలించుకోవాలనుకున్న లావణ్య, ప్రియుడితో కలిసి చంపేందుకు ప్లాన్ వేసింది. ఇందుకోసం ఒక ముఠాకు సుఫారీ ఇచ్చింది. ఈ క్రమంలో ఆమె కొద్దిరోజుల క్రితం తన పుట్టింటికి వెళ్లింది. ఆ తర్వాత, ఈ నెల 3వ తేదీ నుంచి భర్త సుమన్ కనిపించకుండా పోయాడు. కొడుకు కోసం వెతికిన సుమన్ తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.భార్యపై అనుమానం వచ్చిన పోలీసులు ఆ దిశగా విచారణ జరపగా, ప్రియుడితో కలిసి భర్తను చంపినట్లు అంగీకరించింది. సుఫారీ గ్యాంగ్ మొదట అతనిని బీరు సీసాలతో విచక్షణారహితంగా పొడిచి చంపింది. ఈనెల 4వ తేదీన ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం దయ్యాలవాగు సమీపంలో సుమన్‌పై పెట్రోల్ పోసి కాల్చివేశారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు, ఆ తర్వాత ఎనిమిది మందిని అరెస్టు చేశారు. లావణ్యతో పాటు ప్రియుడు, సుఫారీ తీసుకున్న వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

# వికలాంగుల పెన్షన్ 6000 లకు పెంచాలి

### అసెంబ్లీ ఎన్నికలలో వికలాంగులకు ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమం.

### ఎన్ పీ ఆర్ డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.అడివయ్య.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా విస్తృత సమావేశం వినోభా నగర్ లోని స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ లో జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి భుజంగా రెడ్డి అధ్యక్షతన నిర్వహిచారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.అడివయ్య హాజరై మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్లో వికలాంగుల సంక్షేమనికి నిధుల కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శించింది. ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన 3,24,234 కోట్ల బడ్జెట్లో వికలాంగుల సంక్షేమనికి 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం 5 శాతం నిధులు కేటాయించాలి. కానీ బడ్జెట్ కేటాయింపుల్లో వికలాంగుల సంక్షేమ శాఖను పూర్తిగా విస్మరించారు.2025-26 బడ్జెట్లో 77 కోట్లు కేటాయించిన ప్రభుత్వం 2026-27 బడ్జెట్లో నిధుల కేటాయింపులో ఎలాంటి పురోగతి లేదు.మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖకు 3143 కోట్లు కేటాయించిందని, ఇందులో వికలాంగుల సంక్షేమనికి ఎంత కేటాయించారో ప్రకటించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికలలో చేయూత పెన్షన్స్ పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 2025-26 బడ్జెట్లో 14,628.91 కోట్లు కేటాయిస్తే 2026-27 బడ్జెట్లో 14,861 కోట్లు కేటాయించారు. 2023 డిసెంబర్ లో ప్రభుత్వం నిర్వహించిన ప్రజపాలనలో చేయూత పెన్షన్స్ కోసం 24.85 లక్షల మంది దరఖాస్తూలు చేసుకుంటే బడ్జెట్లో 232.09 కోట్లు అదనంగా కేటాయించిన ప్రభుత్వం అర్హులైన 2 లక్షల మందికి కొత్తగా పెన్షన్స్ మంజూరు చేస్తామని ప్రకటించడం అంటే చేయూత లబ్ధిదారులను మోసం చేయడమే అవుతుంది.పుట్టిన బిడ్డ నుండి 5 ఏండ్ల లోపు వయస్సున్న పిల్లలో పుట్టుకతో వచ్చే వైకల్యాలను గుర్తించి, శాశ్వత అంగవైకల్యంగా మారకుండా నివరించడానికి ప్రకటించిన బాలభరోసా పథకానికి బడ్జెట్లో నిధులు కేటాయించకుండా పథకాన్ని ఏవిదంగా అమలు చేస్తారు. వికలాంగులకు సహాయ పరికరాల కొనుగోలు కోసం బడ్జెట్లో నిధులు కేటాయించలేదు. ప్రభుత్వ కార్యాలయలను వికలాంగులు వినియోగించుకునెందుకు అనుకూలంగా లేని 95 శాతం ప్రభుత్వం కార్యాలయాలను వికలాంగులు వినియోగించుకునే విదంగా మార్చడానికి బడ్జెట్లో నిధులు కేటాయించలేదు. బడ్జెట్లో స్పెషల్ ఎడ్యుకేషన్ అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లోపించింది. ఇంటర్మీడియట్ చదువుతున్న వికలాంగులకు రేట్రోఫిట్టెడ్ మోటారైజ్డ్ వాహనాలను అందించాలని బడ్జెట్ లో ప్రస్థావించిన ప్రభుత్వం, నిధులు మాత్రం కేటాయించలేదు. 2016 ఆర్ డి పి చట్టంతో పాటు నేషనల్ ట్రస్ట్, నేషనల్ పాలసీ, 2017 మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్ వంటి చట్టాలను అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని అన్నారు. ఏ ఐ ఏ డబ్ల్యు యూ జిల్లా కార్యదర్శి కె జగన్, ఎన్ పి ఆర్ డి జిల్లా కార్యదర్శి జెర్కొని రాజు మాట్లాడుతూ... జిల్లాలో వికలాంగులకు పంపిణి చేయాల్సిన సహాయ పరికరాలు పంపిణి చేయడం లేదని అన్నారు. స్వయం ఉపాది రుణాల కోసం దరఖాస్తులు చేసిన వారికి రుణాలు ఇవ్వడం లేదని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం జిల్లాలో ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రతి నెల మొదటి వారంలోనే పంపిణి చేయాల్సిన ఉన్న ఎందుకు పంపిణి చేయడం లేదని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో 5 శాతం వికలాంగులకు కేటాయించాలని జివో ఉన్న ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు.సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధక్షులు కసాల యాదయ్య, జిల్లా కార్యదర్శి జర్కొని రాజు, జిల్లా కమిటీ సభ్యులు మొఘుద్దటి ప్రమోద్ కుమార్, జంగయ్య, మురళీ, రాఘవేందర్, బాషా, మధునాలా యాదయ్య, పాపిరెడ్డి, గూడం యాదయ్య, కార్యకర్తలు విజయ్, బుచ్చిరెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నెహ్రు తదితరులు పాల్గొన్నారు.

# శారీరక సంబంధం కోసం దారుణం..

### ప్రియుడితో కలిసి భర్తను హత్య చేయించిన భార్య



**విజేత హన్మకొండ జిల్లా బ్యూరోచీఫ్ :** హన్మకొండ జిల్లా, పరకాలలో దారుణం ఆధారాలు దొరక్కుండా పెట్రోల్ పోసి తగులబెట్టిన నిందితులుభార్య, ప్రియుడు సహా ఎనిమిది మందిని అరెస్టు చేసిన పోలీసులు,హన్మకొండ జిల్లాలో పరకాలలో దారుణం జరిగింది. వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడనే కారణంతో భార్య తన ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసింది. భర్తను అతి కిరాతకంగా చంపి, ఆధారాలు దొరక్కుండా పెట్రోల్ పోసి తగులబెట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పరకాలకు చెందిన సుమన్ ఒక రెస్టారెంటులో పని చేస్తున్నాడు. అతనికి భార్య లావణ్య, ఇద్దరు పిల్లలు. భార్యకు కమలాపూర్ మండలం వంగపల్లికి చెందిన ఒక వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ విషయమై భార్యాభర్తల మధ్య పలుమార్లు గొడవలు జరిగాయి.ఈ క్రమంలో తనభర్తనువదిలించుకోవాలనుకున్న లావణ్య, ప్రియుడితో కలిసి చంపేందుకు ప్లాన్ వేసింది. ఇందుకోసం ఒక ముఠాకు సుఫారీ ఇచ్చింది. ఈ క్రమంలో ఆమె కొద్దిరోజుల క్రితం తన పుట్టింటికి వెళ్లింది. ఆ తర్వాత, ఈ నెల 3వ తేదీ నుంచి భర్త సుమన్ కనిపించకుండా పోయాడు. కొడుకు కోసం వెతికిన సుమన్ తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.భార్యపై అనుమానం వచ్చిన పోలీసులు ఆ దిశగా విచారణ జరపగా, ప్రియుడితో కలిసి భర్తను చంపినట్లు అంగీకరించింది. సుఫారీ గ్యాంగ్ మొదట అతనిని బీరు సీసాలతో విచక్షణారహితంగా పొడిచి చంపింది. ఈనెల 4వ తేదీన ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం దయ్యాలవాగు సమీపంలో సుమన్‌పై పెట్రోల్ పోసి కాల్చివేశారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు, ఆ తర్వాత ఎనిమిది మందిని అరెస్టు చేశారు. లావణ్యతో పాటు ప్రియుడు, సుఫారీ తీసుకున్న వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

# నకిలీ పత్తి విత్తనాల గుట్టు రట్టు 150 కేజీలు స్వాధీనం, ముగ్గురు అరెస్టు

**విజేత బెల్లంపల్లి :** తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ పత్తి విత్తనాల అక్రమ రవాణాపై పోలీసులు దాడులు నిర్వహించి 150 కేజీల విత్తనాలను స్వాధీనం చేసుకొని ముగ్గురిని అరెస్టు చేశారు.రామగుండం కమిషనరేట్ పరిధిలో కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్, మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్, తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య పర్యవేక్షణలో ఈ చర్యలు చేపట్టారు.బోయపల్లి బోర్డ్ ఎన్ హెచ్-363 సమీపంలో బెల్లంపల్లి నుండి తాండూర్‌కు ఆటోలో నకిలీ పత్తి విత్తనాలు తరలిస్తున్నారని సమాచారం అందడంతో తాండూర్ ఎస్సై కె. ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి కొండలే సుష్మ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటోలో 150 కేజీల నకిలీ విత్తనాలు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో వూస సుబ్బారావ్ (48), ఒగరి సమ్మయ్య (35), ఆటో డ్రైవర్ మగ్దూం ఖాన్ (42)లను అరెస్టు చేశారు. వీరు కర్నూల్ ప్రాంతానికి చెందిన గుంటుపల్లి శ్రీనివాస్ వద్ద ఈ విత్తనాలను కొనుగోలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. ప్రధాన



నిందితుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.నకిలీ పత్తి విత్తనాల వినియోగం వల్ల భూమి సారవంతత తగ్గిపోవడంతో పాటు పంట దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని, పర్యావరణంపై కూడా ప్రభావం చూపుతుందని అధికారులు హెచ్చరించారు. గ్లైఫోసేట్ మిశ్రమ విత్తనాలు వాడటం వల్ల రైతులకు ఆరోగ్య సమస్యలు వచ్చే



అవకాశం ఉందన్నారు.రైతులు ప్రభుత్వ అనుమతి పొందిన దుకాణాల నుంచే విత్తనాలు కొనుగోలు చేసి తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎక్కడైనా నకిలీ విత్తనాల విక్రయం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్, తాండూర్ సీఐ దేవయ్య, మండల వ్యవసాయ అధికారి కొండలే సుష్మ, ఎస్సై ప్రసాద్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# చిగురుమామిడి లో ఘనంగా నాటక రంగ దినోత్సవం

**విజేత : చిగురుమామిడి :** చిగురుమామిడి మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద కళాకారుల కమిటీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో తెలుగు నాటక రంగ దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి టెంకాయ కొట్టి పూజా కార్యక్రమం తో పాటు పాటలు పాడి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరామోజు రాజ్ కుమార్ మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం పంతులు జన్మదినం సందర్భంగా 2007 నుండి ఏప్రిల్ 16 ను తెలుగు నాటక రంగా దినోత్సవం గా ప్రభుత్వం ప్రకటించడం చాలా సంతోషమైన విషయమే కానీ మన సంస్కృతి సంప్రదాయాలను ఇతిహాసాలను జానపదాలను వేష భూషణాలతోని రంగులద్దుకుని ఆ పాత్రలో లీలమై దానికి జీవం పోస్తూ కళ్ళకు కట్టినట్లు చూపెట్టె కళాకారులు ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండానే అహర్నిశలు సమాజా మనుగడకై కృషి చేస్తున్నారు అలాంటి 50 సంవత్సరాలు దాటిన కళాకారులకు నెలకు 5000 రూపాయల పింఛను ఇవ్వాలి యువ కళాకారులను ప్రోత్సహిస్తూ వారికి నెలకు 15 వేల రూపాయల జీవనాభివృద్ధి కల్పించాలి కళాకారులకు వారు ఉపయోగించే భుషణలు,మేకప్ సెట్టు, వాయిద్య పరికరాలు, సౌండ్ సిస్టం తదితరమైనవి ప్రభుత్వం ఉచితంగా అందించాలి మండల మరియు పట్టణ కేంద్రాలలో కళావేదికను ఏర్పాటు చేయాలి అని ప్రభుత్వాన్ని నాయకులను కోరారుఈ కార్యక్రమంలో రాజకుమార్ తో పాటు మండల కమిటీ ప్రధాన కార్యదర్శి రాధరపు సంపత్, జిల్లా సహాయ కార్యదర్శి చందబోయిన పరశురాములు,మండల సహాయ కార్యదర్శి కూతడి కొమురయ్య,గౌరవ సలహాదారు నిలిగొండ కిషన్, మల్లం శ్రీనివాస్,చొప్పదండి సుధాకర్,మొగిలి బొందయ్య, గందె రాములు,విశ్వనాథం సత్తయ్య, పోలోజు కుమారస్వామి,నిలిగొండ సదానందం,అనువోజు బాలకృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు భద్రత అవగాహన సదస్సు





### ప్రమాద బాధితులను ఆదుకుంటే 25 వేలు రివార్డ్



**విజేత,కరీంనగర్ ప్రతినిధి :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రవాణా శాఖ గురువారం తిమ్మాపూర్ వాగేశ్వరి కాలేజీలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డి టి ఓ ప్రజా ప్రతినిధులు అధికారులు డిహెచ్ఓ తదితరులు పాల్గొన్నారుడిహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ 25 26 సంవత్సరానికి గాను 2000 పైగా ఆక్సిడెంట్ అయిన 54 మంది డెత్ అయ్యారని వాహనదారులకు సూచనలు ఇచ్చారు ఆటో డ్రైవర్స్ గాని ఫోర్ వీలర్స్ డ్రైవర్స్ గాని బైక్ నడిపేవారు గానీ జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంగా సీట్ బెల్ట్ కంపల్సరీ పెట్టుకోవాలని బైక్ వాహనదారులు హెల్మెట్స్ కంపల్సరీ ధరించాలని సూచన ఇచ్చారు.డిటిఓ మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ రోడ్ సేఫ్టీ సెల్ ఫోన్ మాట్లాడుకుంటూ డ్రైవింగ్ చేయవద్దని ఫోర్ వీలర్స్ డ్రైవర్ సీటు మరియు పక్కకు ఉన్న సీటు వారు కూడా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచన ఇచ్చారు జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించకపోవడమే ట్రిపుల్ రైడింగ్ చేయడం వల్లే ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని పోలీసుల నిరంతరనిగా చర్ల వల్ల ప్రమాదాల రేటు చాలావరకు తగ్గిందని ప్రమాదం జరిగిన గోల్డెన్ అవర్ లో బాధితులను ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడిన వారికి ప్రభుత్వం 25 వేల నగదు బహుమతి అందజేస్తుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు రహదారి ప్రమాద బాధితుల కోసం ప్రభుత్వం అందిస్తున్న రైతులను వివరించారు రహవీర్ పథకం ఎంపిక చేసిన ఆస్పత్రుల్లో ప్రమాద బాధితులకు లక్ష యాభై వేల రూపాయల వరకు ఉచిత నగదు రహిత క్యాష్లెస్ చికిత్స అందుబాటులో ఉంది హిట్ అండ్ రన్ కేసులు బాధితులకు ప్రభుత్వం తరఫున ప్రత్యేక ఆర్థిక సహాయం అందుతుంది అని తెలిపారు ఇలాంటి అవేర్నెస్ ప్రోగ్రాములు వాగేశ్వరి యాజమాన్యం నిర్వహిస్తున్నందుకు ప్రశంసలు తెలిపారు.ఇందులో ఆటో డ్రైవర్లు ఫోర్ వీలర్స్ డ్రైవర్స్ యజమానులు బైక్ రైడర్స్ స్టూడెంట్స్ మెడికల్ కాలేజ్ స్టూడెంట్స్ ప్రజా ప్రతినిధులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజలకు గుడ్ న్యూస్ ముందస్తు ఇంటి పన్నుపై 5% రాయితీ



**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి: పట్టణ ప్రజలకు మున్సిపాలిటీ శుభవార్త తెలియజేసింది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్నును ముందుగానే చెల్లిస్తే 5 శాతం రాయితీ పొందవచ్చని మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఎర్లీ బర్డ్' పథకం ఈ నెల 30వ తేదీ వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని చెప్పారు. గడువు ముగిసేలోపు పన్ను చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పట్టణ ప్రజలను కోరారు. ఇంటి పన్నును ఆన్లైన్ ద్వారా లేదా మున్సిపల్ కార్యాలయంలో నేరుగా చెల్లించవచ్చని వివరించారు. ఈ పథకం ద్వారా ప్రజలు ఆర్థికంగా లాభపడటంతో పాటు, మున్సిపాలిటీకి ఆదాయం సమయానికి అందేలా సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# నియమాలు పాటిస్తేనే ప్రాణ రక్షణ: ఏసీపీ రవికిరణ్

**విజేత బెల్లంపల్లి :** రోడ్డు నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఏసీపీ రవికిరణ్ అన్నారు. బెల్లంపల్లి కాంటా చౌరస్తా వద్ద ఆటో డ్రైవర్లు, ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. అలాగే వాహనానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# దానంగా ఇచ్చిన ప్లాట్ ను రిజిస్టర్ చేయండి

### బిజెపి జాతీయ నాయకులు అమర్ దిక్షిత్



**విజేత కృష్ణ :** కృష్ణ మండలకేంద్రంలో అమర్ దిక్షత్ వారు ఐదు లక్షల విలువైన ఓపెన్ స్థలమును కర్ణాటక రాష్ట్రములోని మఠం కి దానంగా ఇచ్చాము అని కర్ణాటక లో ఉన్న మఠం స్వామి వారు ప్రజల ఉపయోగం కొరకు ఒక పెద్ద భవనం కోటి రూపాయలతో నిర్మిస్తామని తెలియజేసారు కృష్ణ పుష్కరాలకు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని రెండు సంవత్సరాల నుండి ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నాము అని ఆ ప్లాట్ రిజిస్ట్రేషన్ కోసం అ స్వామి వారికి ప్లాట్ రిజిస్టర్ చేపించడం సాధ్యం కావటం లేదు గ్రామపంచాయతీ సెక్రటరీ ఒక పంచనామా చేసి ఇస్తే అది రిజిస్ట్రీ అవుతుంది అని సబ్ రిజిస్టర్ మక్తల్ వారు తెలియజేసారు ఎన్నిసార్లు పంచాయతీ ఆఫీస్ కు తిరిగినా ప్రజా మీటింగ్ లో నా సమస్య చెప్పిన లాభం లేక పోయినది, కనుక నేను మంత్రి గారి దగ్గర మరియు జిల్లా కలెక్టర్ గారి దగ్గర ఈ సమస్య తీసుకొని వెళ్లాలనుకున్నాను, అని ప్రజా ప్రతినిధుల మీటింగ్తో ఎవ్వరికి లాభం లేదు అని చాయ్ బిస్కెట్ దండగ అని వారు తెలిపారు

# గౌడ ప్రజా ప్రతినిధులకు ఆత్మీయ సన్మానం



**విజేత, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :** జయశంకర్ జిల్లాలోని మున్సిపల్ చైర్మన్ గౌడ కౌన్సిలర్లకు జయశంకర్ జిల్లాలోని గౌడ కమ్యూనిటీ సర్పంచులకు,ఉప సర్పంచ్ లకు17/04/2026 శుక్రవారం రోజున ఉదయం9:30 గంటలకు భూపాలపల్లి మున్సిపల్ ఆఫీసు హాల్లో ప్రజా ప్రతినిధులకు సన్మాన కార్యక్రమంజరుగును. ఈ కార్యక్రమానికి జయశంకర్ జిల్లాలోని మున్సిపల్ చైర్మన్,గౌడ కౌన్సిలర్లు జయశంకర్ జిల్లాలోని గౌడ కమ్యూనిటీ సర్పంచులు, ఉప సర్పంచులు అందరూ హాజరు కాగలరని తెలంగాణ గౌడ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ తెలిపారు.

# ఎమ్మెల్యే జోక్యంతో నల్లబెల్లిలో స్పీడ్ అందుకున్న మొక్కజొన్న కొనుగోళ్లు



**విజేత నల్లబెల్లి :** నర్సంపేటలో మొక్కజొన్న కొనుగోలు జాప్యంపై ఆక్షేపిస్తూ రైతులు బుధవారం ఉదయం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించగా, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వెంటనే స్పందించి పరిస్థితిని సమీక్షించారు. మార్క్‌ఫెడ్ ఇప్పటికే కొనుగోలు చేసిన మొక్కజొన్నకు గోదాములు సరిగా లభించకపోవడంతో ఆలస్యం జరిగినట్లు ఎమ్మెల్యే వివరించారు. సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. రెండు--మూడు రోజుల్లో ప్రభుత్వ మద్దతుదరపై పూర్తిస్థాయి కొనుగోలు ప్రారంభమవుతుంది అన్నారు. రైతుల ఇబ్బందులపై జిల్లా కలెక్టర్‌తో చర్చించి తాత్కాలిక గోదాముల ఏర్పాటు, పరిపాలనా సమస్యల పరిష్కారం వేగవంతం చేస్తున్నామని తెలిపారు. రైతుల వద్ద ఉన్న పంట ఒక్క గింజ కూడా నష్టపోకుండా ప్రభుత్వం సంపూర్ణంగా కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే ఇచ్చిన హామీతో రైతుల్లో విశ్వాసం పెరిగింది. ఈ నేపథ్యంలో నేడు ఉదయం నుంచే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద బార్దన్ గోనెసంచుల కోసం భారీగా రైతులు తరలి రావడం విశేషంగా మారింది.

# ఓటు వెయ్యడానికి తప్ప అభివృద్ధి కి నోచుకోలేదు

## ప్రత్యేక నియోజకవర్గం కావాలి. జగదేవపూర్ ఉప సర్పంచ్ మచ్చ గణేష్



**విజేత గజ్వేల్:** ఇ మధ్య సోషల్ మీడియా లో ఒక న్యూస్ వైరల్ అవుతుంది.. అది మన దేశం లో డిలీమిటేషన్ తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గల పెంపు గురించి మన జగదేవపూర్ సిద్దిపేట జిల్లాలో అతి పెద్ద మండలం ఉమ్మడి మెదక్ జిల్లాలో అతి పెద్ద 4 వ మండలం మన జగదేవపూర్ ప్రజలు ప్రభుత్వలకు ఓటు వెయ్యడానికి తప్ప అభివృద్ధి కి నోచుకోలేదు.గత 25 సంవత్సరాలనుండి తు తు మంత్రాంగనే అభివృద్ధి చెందుతుంది. మరి ఇంకా మన సొతహాగా మన మండలానికి ఉన్న సొంత వనరులతో అభివృద్ధి జరిగింది తప్ప వేరే ఏం లేదు మనకు సొంతగా నియోజకవర్గ స్థాయి కావాల్సిన అవసరం ఉంది. అందువల్ల మనం అందరం పార్టీలకు అతీతంగా కలిసి ఒక జేఏసీ గా ఏర్పడి ప్రత్యేక నియోజకవర్గశీ కావాలని కోరుకుందాం

# వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు వహించాలి: బెల్లంపల్లి డాక్టర్




**విజేత బెల్లంపల్లి :** వేసవి ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రవి సూచించారు. ముఖ్యంగా మధ్యాహ్నం సమయంలో అనవసరంగా బయట తిరగకుండా ఉండాలని తెలిపారు. అత్యవసరంగా బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ, సన్ గ్లాసెస్ ధరించడం అవసరమని చెప్పారు. అలాగే లేత రంగుల్లో ఉన్న వదులైన కాటన్ దుస్తులు ధరించడం వల్ల శరీరానికి చల్లదనం కలుగుతుందని వివరించారు. రోజంతా తగినంత నీరు, మజ్జిగ, నిమ్మరసం వంటి ద్రవాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలైన తలనొప్పి, తల తిరగడం, అలసట, వాంతులు కనిపిస్తే వెంటనే జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వడదెబ్బకు గురైన వారిని చల్లటి ప్రదేశానికి తరలించి, చల్లని నీటితో ఒళ్లంతా తుడుస్తూ ప్రథమ చికిత్స అందించాలి. అవసరమైతే వెంటనే వైద్యుడిని సంప్రదించాలన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

## మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి మండల్ పరిధిలోని మాత్ పల్లి గ్రామానికి చెందిన బోనాల లక్ష్మి కి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి విడుదలైన 17000 రూపాయల చెక్కును భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి బాధితురాలికి అందజేశారు.ఈ సందర్భంగా అనుముల సంపత్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు చోరువతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బాధితురాలికి అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రెటరీ బోనాల రాజు ,జిల్లా కౌన్సిల్ మెంబర్ గౌరారం క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల తిరుపతి లో శ్రీవారి దర్శనం చేసుకున్నా శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి విజయ నాయక్ కుటుంబీకులు



**విజేత జీలుగుమిల్లి :** తిరుమల కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామిని శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారికి అధికారులు సంప్రదాయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జగదీశ్వరి, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలందరికీ సుఖ సంతోషాలు కలగాలని కోరుకున్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విజయవంతం కావాలని స్వామివారిని వేడుకున్నారు. రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం క్రీడా అభివృద్ధికి కృషి కొనసాగిస్తాం శ్రీవారి ఆశీస్సులతో రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని జగదీశ్వరి పేర్కొన్నారు. క్రీడా రంగ అభివృద్ధికి మరింత శ్రద్ధతో సేవలు అందిస్తామని తెలిపారు. యువతకు క్రీడల్లో ప్రోత్సాహం కల్పించడం తమ ముఖ్య లక్ష్యమని అన్నారు. ఆలయ అధికారులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి భక్తి పరవశంలో స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల మధ్య ఆధ్యాత్మిక వాతావరణంలో దర్శనం ముగిసింది.

# ఈనెల 17న భీమవరం బ్రిడ్జికు పవన్ కళ్యాణ్ చే శంకుస్థాపన....

## 14 ఏళ్ల నిరీక్షణకు మోక్షం కలిగింది....

## రూ 22 కోట్లతో రెండు బ్రిడ్జిలు, ఒక సీసీ రోడ్డుకు శంకుస్థాపన ఎమ్మెల్యే అంజిబాబు....



**విజేత,భీమవరం:** ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న యనమదుర్రు బ్రిడ్జిలకు మోక్షం కలిగిందని, ఈనెల 17వ తేదీ ఉదయం 11 గంటలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వర్చువల్ గా శంకుస్థాపన చేస్తారని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. బుధవారం వారి కార్యాలయంలో మాట్లాడారు. 14 ఏళ్ల నిరీక్షణకు మోక్షం కలిగిందని, రూ 7 కోట్లతో గొల్లవాని తిప్ప బ్రిడ్జి, రూ 20 కోట్ల భీమవరం బ్రిడ్జి లకు అప్రోచ్ వేయడానికి ఈనెల 17న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వర్చువల్ గా శంకుస్థాపన చేస్తారని అన్నారు. అదే విధంగా డిఎన్నార్ కళాశాల వద్ద రూ 2 కోట్లతో పూర్తి చేసిన సిమెంట్ రోడ్డును కూడా వర్చువల్ గా పవన్ కళ్యాణ్ ప్రారంభిస్తారని తెలిపారు. ఈ మహోత్తర కార్యక్రమానికి కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు ప్రజలందరూ పాల్గొనాలని కోరారు.

# షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయిన మొక్కజొన్న పంటను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు

## నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యుత్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి



**విజ;త :చిగురుమామిడి:** విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా చేతికొచ్చిన మొక్కజొన్న పంట షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా కాలిపోయిందని బాధిత రైతు బొల్లి లింగయ్యకు లక్ష రూపాయల తక్షణ నష్టపరిహారం అందజేసి,విద్యుత్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య డిమాండ్ చేశారు.చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో బుధవారం కాలిపోయిన మొక్కజొన్న పంటను బిఆర్ఎస్ పార్టీ నాయకుల బృందం బాధిత రైతులతో కలిసి ప్రమాదం జరిగిన తీరును గురువారం పరిశీలించారు.ఎన్నో కష్టాలు పడితే పంట చేతికి వచ్చిందని సంబర పడేలోపే ఇలా 30 గుంటల్లో పంట షార్ట్ సర్క్యూట్ జరిగి పంట కాలిపోవడం చాలా బాధాకరమని బాధిత రైతు లచ్చవ్వ సంపత్ లను ఓదార్చారు.లూజు వైర్లతో ప్రమాదం జరుగుతుందని పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు చెప్పినప్పటికీ పట్టించుకోకపోవడం,రైతుల సమస్యపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు.వెంటనే సంబంధిత అధికారులు కాలిపోయిన పంటను పరిశీలించి తక్షణ నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ చిగురుమామిడి మండల రైతంగంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని,అత్యధిక ఓట్ల మెజారిటీ ఇచ్చి గెలిపిస్తే ఇక్కడి ప్రజలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.సాగునీరు అందక వందల ఎకరాల్లో వరి పంటలు ఎండిపోతే కనీసం రైతులను పట్టించుకునే పరిస్థితి లేదని,ఈ ప్రాంత ప్రజలకు మంచి బుద్ధి చెబుతున్నారని మంత్రి తీరుపై మండిపడ్డారు.మంత్రి వెంటనే స్పందించి బాధిత రైతును ఆదుకునేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లి వేణు,బీసీ సెల్ మండల అధ్యక్షుడు అనుమల్ల సత్యనారాయణ,మాజీమండల కో ఆప్షన్ మక్బుల్ పాషా,కూతురు శరభందర్ రెడ్డి, దోనపాటి కృష్ణారెడ్డి,దామ శ్రీనివాస్,ఎడెల్లి సంపత్,వార్డ్ సభ్యుడు ఆగయ్య,పిల్లి యాదగిరి,కూతురు వెంకట్ రెడ్డి, తిరుపతిరెడ్డి బుచ్చయ్య,తదితరులు ఉన్నారు.

# నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి



బెల్లంపల్లి ఏసిపి వి. కిరణ్ కుమార్



**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఏసిపి వి. కిరణ్ కుమార్ సూచించారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో గురువారం తాళ్ల గురజాల సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రహదారిని ఎలా దాటాలి, వాహనాలను ఎలా నడపాలి, హెల్మెట్ ప్రాముఖ్యత వంటి అంశాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.వాహనదారులు జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని, రోడ్డు ప్రమాదం ఒక కుటుంబానికి తీవ్రమైన నష్టం కలిగిస్తుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు, వెనుక కూర్చునే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు.మద్యం సేవించి లేదా మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపకూడదని, రాంగ్ రూట్లో వెళ్లకూడదని తెలిపారు. తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడిపితే లైసెన్స్ సస్పెండ్ చేయబడుతుందని హెచ్చరించారు. 18 సంవత్సరాల లోపు వారు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అతివేగం ప్రమాదకరమని, పరిమిత వేగంలో వాహనాలు నడపాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం సిగ్నల్స్, బ్లైండ్ స్పాట్ల గుర్తింపు వంటి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అవసరానికి అనుగుణంగా బ్రీత్ అనలైజర్లు, స్పీడ్ గన్స్ అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు.ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని, యూనిఫామ్ ధరించడంతో పాటు వాహనాల్లో సైడ్ మిర్రర్లు ఉండాలని సూచించారు. ప్రజలు స్వచ్ఛందంగా సహకరిస్తేనే ప్రమాదాలను పూర్తిగా నివారించగలమని పేర్కొన్నారు.కార్యక్రమం అనంతరం మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించి, ఆటో డ్రైవర్లకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐ హనోక్, ఎస్సై కిరణ్ కుమార్, ఎస్సై రామకృష్ణ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తి భావంతోచాటుకున్న నరసవ్వ అంజయ్య దంపతులు

## 11,116 రూపాయలు విరాళం అందజేత



**విజేత గజ్వేల్:** భక్తి భావంతో చాటుకున్న పిట్టల నరసవ్వ అంజయ్య దంపతులు జగదేవపూర్ మండలం లోని పలుగు గడ్డ గ్రామం లో నూతనంగా నిర్మాణం చేపట్టిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం పోచమ్మ తల్లి ఆలయం నిర్మాణానికి గురువారం పిట్టల నరసవ్వ అంజయ్య దంపతులు 11,116 రూపాయలు విరాళాన్ని గ్రామ పెద్దల సమక్షంలో గ్రామస్తులకు అందజేశారు.సందర్భంగా పెద్దమ్మ తల్లి ఆలయం నిర్మాణానికి విరాళం అందజేసిన పిట్టల నరసవ్వ అంజయ్య దంపతులకు గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పిట్టల అంజయ్య మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి, పోచమ్మ తల్లి అమ్మవారి అనుగ్రహంతో గ్రామ ప్రజలందరూ బాగుండాలని గ్రామంలో గ్రామ దేవతల ఆలయాల పరిరక్షణ అందరిపై ఉండాలని గ్రామం లో నిర్మాణం లో ఉన్న పెద్దమ్మ తల్లి పోచమ్మ తల్లి ఆలయం కోసం విరాళం అందజేయడం మా అదృష్టంగా భావిస్తున్నానని భక్తి భావం సామాజిక సేవా అందరి బాధ్యత అని అన్నారు.మనం సంపాదించిన దాంట్లో లేని తృప్తి ఇలాంటి దేవాలయాలకు విరాళం అందజేయడం లోనే ఆనందం సంతృప్తి కలుగుతుందని అన్నారు. దేవాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.పలుగు గడ్డ గ్రామాభివృద్దే తన ధ్యేయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద మనిషి నర్ర ఇస్తారీ ఉప పెద్ద మనిషి రామచంద్రం,ఉప సర్పంచ్ రాజ్ కుమార్,మాజీ సర్పంచ్ రాజేశ్వరి రవి, గ్రామస్తులు పిట్టల ఆంజనేయులు, ఎల్లేష్, నర్ర పెద్ద కనకయ్య, రాజు, కృష్ణ, రమేష్, సుధాకర్, స్వామి, ఐలయ్య, నర్సింలు, వెంకటేష్, కనకయ్య ,కృష్ణ, రమేష్, రామచంద్రం రిపోర్టర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## టివిఎఈ జెఏసి గజ్వేల్ డివిజన్ చైర్మన్ సిరినేని భూపతి రాజు



**విజేత గజ్వేల్:** సమ్మెలో భాగంగా గజ్వేల్ డివిజన్ ఆఫీసు ముందు బతుకమ్మలతో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.తెలంగాణ జాయింట్ యాక్షన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తొమిదోవ రోజు ఉదయం 9 గంటల నుండి సమ్మెలో భాగంగా గజ్వేల్ డివిజన్ ఆఫీస్ ముందు ఆర్టిజన్స్ పిస్ రేట్,కార్మికుల సమ్మెలో పాల్గొని మద్దతు తెలుపుతు మాట్లాడుతున్న గజ్వేల్ డివిజన్ చైర్మన్ సిరినేని భూపతి రాజు సమ్మెను ఉద్దేశించి ఆర్టిజన్స్ కు ఏపీ ఎస్బి రూల్స్ ఇచ్చి కన్వర్షన్ ఇవ్వాల ని అలాగే అన్మాండ్ వర్కర్స్ ను సంస్థలు విలీనం చేసుకోవాలని పీస్ రేట్, కార్మికులకు 11 నెంబర్ జీవో ప్రకారం 30 రోజుల పరిధిలో కల్పించాలని విద్యుత్ సంస్థల పని చేసినటువంటి ఆర్టిజన్ కార్మికులందరికీ కూడా ఏపీఎస్బి రూల్స్ ఇవ్వాలని విద్యా అర్హతలను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని గత ప్రభుత్వము సంస్థల విలీనం చేసుకుంటునామని చెప్పి ఎటు కాకుండా చేసినటువంటి పరిస్థితి ఉంది కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి విద్యుత్ శాఖ మంత్రి ఎన్నికల ముందు పాదయాత్రలలో అనేక సభలలో ఇచ్చినటువంటి హామీలను విద్యుత్ కార్మికుల కుటుంబాల్లో వెలుగు నింపుతామని చెప్పడం జరిగింది.ఇచ్చినటువంటి హామీను నెరవేర్చాలని ఈ సందర్భంగా కోరారు. గతంలో డిపార్ట్మెంట్లో విలీనం చేసుకున్న వాళ్లను రెగ్యులర్ చేసుకున్న వాళ్లను ఏ విధంగా అయితే రెగ్యులర్ చేశారో ఆ విధంగా రెగ్యులర్ చేయాలని కోరారు. అన్మాండ్ వర్కర్స్ ని కూడా సంస్థలో విలీనం చేసుకోవాలని పీస్ రేట్ ,వర్కర్లను జీవో నెంబర్ 11 ప్రకారం వేతనాలు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా ఈ రోజు నుండి సమ్మె కొనసాగుతుంది కార్మికులందరూ కూడా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం కొనసాగిస్తాం అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ కన్వీనర్ వై శ్రీధర్,గజ్వేల్ డివిజన్ వైస్ చైర్మన్ దూలం యాదగిరి గౌడ్,ఖలీల్ పాషా,గజ్వేల్ డివిజన్ కో కన్వీనర్ చంద్రం యాదవ్,స్వామి,గజ్వేల్ డివిజన్ కోశాధికారి కుంట కిషన,గజ్వేల్ డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండ్ల శ్రీనివాస్,గుర్రం శ్రీనివాస్ ,గజ్వేల్ డివిజన్ జాయింట్ సెక్రెటరీ శ్రావణ్ రెడ్డి , జంగీర్, బుచ్చిరెడ్డి,బాలకిషన్ ,స్వామి గజ్వేల్ డివిజన్ జేఏసీ జిల్లా నాయకులు,రాజేందర్ రెడ్డి,నరేష్ రెడ్డి లక్ష్మణ్ , రమేష్ గౌడ్,గిరి యాదవ్,అమీర్,అశ్విని, ప్రియాంక, స్వప్న, సుమలత , మంగ,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# గురుదక్షిణగా గురువు కుటుంబానికి ఆర్థిక సహాయం



**విజేత చొప్పదండి :** చొప్పదండి పట్టణ వీణాదరి విద్యా నికేతన్ స్కూల్ 2002-03సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు సంబోజి శేఖర్ కుటుంబానికి రూ.40,500/- ఆర్థిక సహాయం అందచేశారు. సీనియర్ పాత్రికేయులు, వీణాదరి విద్యా నికేతన్ స్కూల్లో 2002-03 సంవత్సరం లో ఉపాధ్యాయునిగా పనిచేసిన సంబోజి శేఖర్ గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి గురుదక్షిణగా గురువు కుటుంబానికి వీణాదరి విద్యానికేతన్ 2002-03 పదవ తరగతి పూర్వ విద్యార్థులు 40,500/-రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మా జీవితాలకు వెలుగు చూపిన దీప స్తంభం జ్ఞానం మాత్రమే కాదు, విలువలు నేర్పిన మహానుభావుడు మా హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోయే ఆదర్శ గురువు అని గుర్తు చేసుకున్నారు. ఆయన అకాల మరణం తీరని లోటని మమ్మల్ని విడిచిపోయిన ఆయన ఆత్మకుశాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామని తెలిపారు.ఆయన చూపిన మార్గంలోనే మేము ముందుకు సాగుతామని, ఆయనచేసి బోధనలు ఎప్పటికీ మా జీవితాలకు మార్గదర్శకం అని అన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులందరూ కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెద్ది గోపికృష్ణ, కొల్లూరి జితేందర్ పాల్గొన్నారు.

# సామాజిక ఉద్యమ స్ఫూర్తిదారుడు దళితరత్న అవార్డు గ్రహీత ఇటికల బిక్షపతి



**విజేత, చేవెళ్ల :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా రవీంద్ర భారతి ఆడిటోరియం లో రాష్ట్ర మహనీయుల కమిటీ వైస్ చైర్మన్ బైరి వెంకటేష్ చేతులమీదుగా తెలంగాణ రాష్ట్ర మాస్తి హక్కుల పోరాట సమితి కన్వీనర్ ఇటిక్యాల బిక్షపతికి దళితరత్న అవార్డును ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం రోజు చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భవన్ లో విద్యార్థి సంఘాల నాయకులు మరియు చేవెళ్ల మండలం, అంతారం గ్రామ యువ నాయకుడు మాదిగ నాగేష్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాదిగ నాగేష్ మాట్లాడుతూ ఇటిక్యాల బిక్షపతి గత 40 ఏళ్ల నుండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే రమాబాయి అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ సాహు మహారాజ్ లాంటి మహనీయుల ఆశయ సాధన కోసం కృషి చేసినటువంటి బావలు గల వ్యక్తి బిక్షపతి అని అన్నారు. విద్యార్థి సంఘ నాయకులు ఖానాపురం రాజేష్, అరుణ్ మాట్లాడుతూ ఇటిక్యాల బిక్షపతి సమాజశాస్త్రంలో ప్రావీణుడై ఎం వి ఎఫ్ ఫౌండేషన్ లో పనిచేస్తూ అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతూ సామాజిక స్ఫూర్తితో సామాజిక ఉద్యమకారుడిగా సమాజ మార్పు కోసం ఎంతో కృషి చేస్తున్నారని. పేద విద్యార్థుల చదువుల కోసం తన వంతు సహాయం చేస్తూ ఇతరులతో కూడా చేయిస్తూ పేద విద్యార్థులు చదువులకు తోడ్పాటునఅందిస్తున్న గొప్ప గుణగణాలు గల వ్యక్తి మన చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామానికి సంబంధించిన వ్యక్తి ఇటిక్యాల బిక్షపతి ఇలాంటి వ్యక్తికి దళిత రత్న అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని సమాజ సేవలో భాగంగా మరెన్నో అవార్డులు బిక్షపతికి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొజ్జంకి జైపాల్, శ్రీనివాస్, దయాకర్ సూర్యప్రకాష్ తదితరులున్నారు.

# మావుళ్ళమ్మ నిత్యాన్నదాన భవనానికి శంకుస్థాపన....

ఇక రోజుకు 2 వేల మంది భక్తులకు నిత్యాన్నదానం....

దాతల సహకారం మరువలేనిది త్వరలోనే అమ్మవారి

స్వర్ణ వస్త్రం పూర్తి ఎమ్మెల్యే అంజిబాబు....



**విజేత,భీమవరం ;** భీమవరం శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి శాశ్వత నిత్యాన్నదానంకు భవనం లేక భక్తులు దేవస్థానం సభ్యులు ఇబ్బందులు పడేవారని, ఇక ఆ సమస్య తీరినట్లేనని, ప్రతి రోజు సుమారు 2 వేల మంది భక్తులకు నిత్య అన్నప్రసాద వితరణ జరిగేలా స్థలం ఏర్పాటు అయ్యిందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. గురువారం శ్రీమావుళ్ళమ్మ నిత్యాన్నదాన భవనానికి ఎమ్మెల్యే అంజిబాబు శంకుస్థాపన చేశారు. అమ్మవారి ఆలయం ఎదురుగా యేలుబండి ఆదిత్య కుటుంబీకుల స్థలంలో అమ్మవారి నిత్య అన్న ప్రసాద వితరణ జరిగేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని, దాతలు అందిస్తున్న సహకారం మరువలేదని అన్నారు. త్వరలోనే అమ్మవారి స్వర్ణ వస్త్రాన్ని కూడా పూర్తి చేస్తామన్నారు. ఆలయ ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్, ఆలయ చైర్మన్ బోండాడ నాగ భూషణం మాట్లాడుతూ నిత్యాన్నదానానికి ఆలయ ప్రాంగణంలో స్థలం లేకపోవడంతో భక్తులు ఇబ్బంది పడేవారికి, యేలుబండి ఆదిత్య కుటుంబీకులు స్పందించి 5 ఏళ్లపాటు స్థలాన్ని అందించారని, ఈ స్థలం భక్తులకు అనువుగా భవనం ఏర్పాటు చేసి భక్తులకు అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు మద్దిరాల మల్లిఖార్జున శర్మ, ఆలయ పాలకవర్గ సభ్యులు రామాయణం శ్రీనివాస్, అరసవల్లి సుబ్రమణ్యం, ఇందుకూరి సుబ్రహ్మణ్య రాజు, ఉడిసి మీనాక్షి, అతికెల ఆంజనేయ ప్రసాద్, గుసిడి శిరీష, కారెంపూడి ఆదిలక్ష్మి, మిర్తిపాటి గున్నేశ్వరరావు, మల్లువలస లక్ష్మి, గొంతిన రమణ, యండ సత్యవతి, పాపోలు ఏడుకొండలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్ నినో తో ప్రమాదం తస్మాత్ జాగ్రత్త



**విజేత కరీంనగర్ ప్రతినిధి :** ఇప్పుడు మనం అనుభవిస్తున్నది సాధారణ వేసవి వేడి కాదు. ఇది ఎల్ నినో అనే ప్రమాదకర పరిస్థితి రాక ఇది నిశ్శబ్దంగా ప్రాణాలను తీసుకోవచ్చు మన ప్రియమైన వారిని మన నుండి దూరం చేయవచ్చు మే నెల దగ్గర పడే కొద్ది పరిస్థితి మరింత తీవ్రమౌతుంది ఎల్లినో అంటే సరళంగా చెప్పాలంటే పసిఫిక్ మహాసముద్రంలోని నీరు చాలా వేడిగా మారుతుంది దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా గాలుల ప్రవాహం మారుతుంది సాధారణంగా మేలో వర్షాలు తీసుకువచ్చే దక్షిణ పశ్చిమ మాన్సూన్ ఈసారి ఆలస్యంగా రావచ్చు లేదా తక్కువగా ఉండవచ్చు అంటే వర్షాలు పడాల్సిన సమయంలో తీవ్రమైన వేడి ఉంటుంది ఈ పరిస్థితి చాలా ప్రమాదకరం ఆరోగ్యంగా ఉన్న వాళ్ళు కూడా హిట్ స్ట్రోక్ వల్ల ప్రాణాలు కోల్పోవచ్చు అందుకే మన ప్రాణాలను కాపాడుకోవడానికి వెంటనే జాగ్రత్తలు తీసుకోవాలి దాహం వేసే వరకు వేచి ఉండకండి అది ప్రమాదకరం దాహం అనేది శరీరం ఇప్పటికే నీరసం ఈ గురైందని సూచిస్తుంది ప్రతి గంటకు నీళ్లు తాగాలి పిల్లలు వృద్ధులు తప్పనిసరిగా నీళ్లు తాగుతున్నారని చూసుకోండి ఎప్పుడూ మీ దగ్గర నీళ్లు బాటిల్ ఉంచుకోండి అత్యంత ప్రమాదకర సమయం ఉదయం 11 నుండి మధ్యాహ్నం మూడు వరకు ఈ సమయంలో సూర్య రష్మి నేరుగా శరీరంపై పడుతుంది వీలైనంతవరకు ఇంట్లోనే ఉండండి పాఠశాల క్రీడా కార్యక్రమాల విషయంలో జాగ్రత్తగా ఆలోచించండి మీ పిల్లల ప్రాణం ఏ మెడల్ కంటే ఎక్కువ విలువైనది కాదు నలుపు రంగు దుస్తులను నివారించండి అవి ఎక్కువ వేడిని గ్రహిస్తాయి తెలుపు లేదా గులాబీ వంటి లేత రంగు పత్తి దుస్తులు ధరించండి హిట్ స్ట్రోక్ లక్షణాలు తీవ్రమైన తలనొప్పి మూర్ఛ పగిలిపోవడం వాంతులు చెమట లేకుండా పొడి చర్మం ఈ లక్షణాలు ఉంటే వెంటనే నీడ ఉన్న ప్రదేశానికి తీసుకెళ్లి తడి గుడ్డతో శరీరాన్ని తుడవాలి మరియు వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలి జంతువులను మర్చిపోవద్దు మీ ఇంట్లో ఉన్న కుక్కలు పిల్లలు మాత్రమే కాకుండా వీధి జంతువులకు కూడా సహాయం చేయండి ఇంటి ముందు లేదా గోడ దగ్గర నీళ్లు ఉంచండి నీడ ఉండేలా చూసుకోండి కాబోయే ఎల్ నేను పరిస్థితిని ఎదుర్కోవడానికి మనమంతా సిద్ధంగా ఉండాలి. మనం సురక్షితంగా ఉంటేనే ఈ ప్రమాదం నుంచి బయటపడగలం

# 100కిలోల తలంబ్రాలు తీసుకొచ్చిన రామకోటి కృషి అభినందనీయం

ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి

రామకోటి రామరాజు రామభక్తి అమోఘం

మహిమాన్వితమైనవి భద్రాచల తలంబ్రాలు

కోటి తలంబ్రాల దీక్ష భక్తులందరికి పంపిణి




**విజేత గజ్వేల్ :** భద్రాచల సీతారాముల కళ్యాణానికి ప్రతి సంవత్సరం గోటి తలంబ్రాలను క్వింటల్లా కొద్ది అందించి తిరిగి ముత్యాల తలంబ్రాలు తీసుకొచ్చి భక్తులకు ఉచితంగా అందజేసి రామభక్తిని చాటుకుంటున్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు. గురువారం నాడు భద్రాచలం నుండి వచ్చిన 100కిలోల ముత్యాల తలంబ్రాలకు స్వాగతం పలికారు ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ సంస్థకు ఇవ్వని 100కిలోల తలంబ్రాలు రామకోటి రామరాజు భక్తికి మెచ్చి అందుజేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. గ్రామ, గ్రామాన గోటితో వడ్లను ఒలిపించి భద్రాచలం అందించి మరల తలంబ్రాలు తీసుకొచ్చి వారికి అందించడం అనేది శ్రమతో కూడుకున్న పని ఐన భక్తితో రామకోటి రామరాజు చేయడం అయన రామభక్తికి నిదర్శనం అన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ భద్రాచల దేవస్థానం అపర రామదాసుగా గుర్తించిన భక్తుడు రామకోటి రామరాజు. నిరంతరం రాముని సేవలో ఉండడం, భద్రాచలం నుండి 100కిలోల తలంబ్రాలు తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్ర అంతా తిరిగి అందించడం అభినందనీయం అన్నారు. సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ రామనామం అమోగమైనదన్నారు. 100కిలోల తలంబ్రాలు భద్రాచల దేవస్థానం రామకోటి రామరాజుకు అందించడం వాటిని ఇక్కడికి తీసుకొచ్చి లక్షల మందికి అందించడం సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధాంతి పాల్గొన్నారు.

# ప్రజాసేవయే లక్ష్యంగా చలివేంద్రాలను ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ జిహెచ్ఎంసి కార్పొరేటర్ అభ్యర్థి జాలిగం రాకేష్!

చలివేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వివేకానంద్!!





**విజేత,శివంపేట :** వేసవికాలంలో ఎండలు మండిపోతున్న ఈ సమయంలో ప్రజల దాహాన్ని తీర్చాలన్న సంకల్పంతో బి ఆర్ ఎస్ పార్టీ జిహెచ్ఎంసి కార్పొరేటర్ అభ్యర్థి జలిగం రాకేష్ సుచిత్ర సర్కిల్లో 132 జీడిమెట్ల డివిజన్ చౌరస్తాలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్ర కార్యక్రమాని ప్రారంభించడానికి బి ఆర్ ఎస్ వీప్, ఎమ్మెల్యే వివేకానంద్, పిసిసి వెంకట్ రెడ్డి, మరియు ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ చైర్మన్ కిరణ్ మై చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం గొప్ప విషయం అని అన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న వ్యక్తి జలగం రాకేష్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జీడిమెట్ల డివిజన్ సమన్వయ కమిటీ సభ్యులుమరియు కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ కుటుంబ సభ్యులు తదితరులు చలివేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ం

# ఫీల్డ్ అసిస్టెంట్లను సన్మానించిన అడిషనల్ కలెక్టర్



**విజేత : తుర్కపల్లి :** తుర్కపల్లి మండలానికి చెందిన ఇబ్రహీంపూర్ ఫీల్డ్ అసిస్టెంట్ గడిపే ఇంద్రయ్య, తిరుమలపురం ఫీల్డ్ అసిస్టెంట్ హుస్సేన్, ములకలపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ సుజాత లు మండలానికి చెందిన ముగ్గురు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉండడం పట్ల మండల అధికారులు, మండల ప్రజలు వర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నాగిరెడ్డి, అడిషనల్ డిఆర్డిఓ గుర్రం సురేష్, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ మందడి ఉపేందర్ రెడ్డి, పాల్గొన్నాఫీల్డ్ అసిస్టెంట్ల ను సన్మానించిన అడిషనల్ కలెక్టర్ ఉపాధి హామీ పనిలో అత్యధిక ఎన్ఎంఎం ఎస్ ద్వారా హాజరు పరుస్తూ అత్యధిక కూలీలతో పని చేసిన 13 మంది ఫీల్డ్ అసిస్టెంట్ ను గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్స్ భాస్కరరావు శాలువాతో సన్మానించి 1000 రూపాయలు ప్రైజ్ మనీ అందజేసి అభినందించారు

# రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంక్ సాధించిన తూర్పతి జానకి

తూర్పతి జానకిని సన్మానించిన కౌన్సిలర్ మీనాక్షి సత్యనారాయణ



**విజేత చేవెళ్ల :** కష్టపడి చదివే గుణం ఉంటే.పేదరికం అడ్డుకాదని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివి కూడా అద్భుతాలు సృష్టించవచ్చని తూర్పతి జానకి నిరూపించింది. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో బైపీసీ (దీఖూజ) విభాగంలో జానకి ఏకంగా 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించి, రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకును సొంతం చేసుకుంది. ఈ అద్భుత ప్రతిభతో తన గ్రామానికి, జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తెచ్చింది. జానకి సాధించిన విజయానికి గుర్తింపుగా, స్థానిక కౌన్సిలర్ కరికే మీనాక్షి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కుమార్తెను ప్రోత్సహించి, ఈ స్థాయికి చేర్చిన తండ్రి యాదయ్యను కౌన్సిలర్ శాలువాతో సత్కరించి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జానకి కుటుంబాన్ని అభినందించారు, మాజీ సర్పంచ్ సామ మాణిక్య రెడ్డి, గ్రామస్తులు సామ విఠల్ రెడ్డి, సాలె శేఖర్, చీర రమేష్, చీర శ్రీనివాస్, సిదిగిద్ద మహిపాల్ రెడ్డి, కరికే మహేందర్, జూలూరి నరేందర్ తదితరులు పాల్గొని జానకి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# యూజీడీ కనెక్షన్ పనులను పర్యవేక్షించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి ఇంటి నుంచి ఇచ్చే కనెక్షన్ల పనుల్లో వేగం పెంచాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. నగరంలోని 24వ డివిజన్ గాయత్రి నగర్ లో గురువారం యు జి డి అనుసంధాన పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన చోట మున్సిపల్ పబ్లిక్ హెల్త్ శాఖ ఆధ్వర్యంలో కనెక్షన్ లు ఇస్తున్నారన్నారు. నగరవాసులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అయితే పనులు నాణ్యతతో చేపట్టాలని, ఇంటి యజమానులకు భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సరైన పద్ధతిలో పనులు పూర్తి చేయాలన్నారు. అధికారులు కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. పనులు చేసే బృందాలని పెంచాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు ఇపకాయల సుమిత్రా కిషోర్, మఠం పవన్, చింతకాయల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వేలంపాట ద్వారా చెంబకూరు గ్రామపంచాయతీ 3,56,998లక్షల ఆదాయం



**విజేత రామసముద్రం :** రామసముద్రం మండలంలోని మేజర్ పంచాయతీ చెంబకూరు పలు వనరులు వారపు సంత, దినసరి మార్కెట్, బస్టాండ్ గేటుకు నిర్వహించిన వేలం పాట ద్వారా రూ. 3,56,998ఆదాయం వచ్చినట్లు డిప్యూటీ ఎంపిడిఓ కృష్ణవేణి, తెలిపారు. గురువారం చెంబకూరు పంచాయతీ కార్యాలయం వద్ద డిప్యూటీ ఎంపిడిఓ కృష్ణవేణి పంచాయతీ సెక్రటరీ రెడ్డి శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాటలో ముగ్గురు పాల్గొనగా సంవత్సర కాలంపాటు వసూలు చేసుకొనే హక్కును దిన్నిమీద హరిజన వాడకు చెందిన గొర్రెల శంకర్ రూ 3,56,998హెచ్చుగా పాడి సంత, బస్టాండ్ గేటు, దినసరి మార్కెట్ లను దక్కించుకున్నారు.ఈ వేలం పాటలో డిప్యూటీ ఎంపిడిఓ కృష్ణవేణి, పంచాయతీ సెక్రటరీ రెడ్డిశేఖర్, కూటమి నాయకులు రామ్మూర్తి రంగాని వెంకటేష్, మహ్మద్ ఇలియాజ్,కైకాల బాబు స్థానికులు చంద్రశేఖర్( ఆజాద్ )ఫ్రూట్స్ ఉస్మాన్,వేలం పాటధారులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ఏపీ మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు హవా

అభినందనలు తెలిపిన ప్రిన్సిపల్ మునిస్వామి నాయక్



**విజేత రామసముద్రం :** మండలంలోని దిన్నిపల్లె సమీపంలోని ఏ పి మోడల్ కళాశాల విద్య అభ్యసించిన విద్యార్థులకు బుధవారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో ఏపీ మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు హవా ఇంటర్ మొదటి సంవత్సరం ఎల్ మేఘన 488-500 సి ఇ సి కె సౌజన్య 480-500ఎం పి సి హేమశ్రీ 458-490 మార్కులతో ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ రెండవ సంవత్సరం పి. గీతా ఎం పి సి 959/1000ఎ. జ్ఞానశ్రీ ఎం పి సి 957/ 1000,పి. పల్లవి 955/1000ఎం పి సి విద్యార్థులు మంచి మార్కులు సాధించి, పాఠశాలకి, కళాశాలకి, తల్లిదండ్రులకి గౌరవాన్ని దక్కించారు. గతంలో పాఠశాల స్థాయిలో మా ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహంతో ఈ విజయం సాధించామని మరిన్ని విజయాలు సాధిస్తామని విద్యార్థులు ఆత్మవిశ్వాసం ప్రకటించారు.ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్, వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు ఉపాధ్యాయులు అభినందించారు, ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్ మాట్లాడుతూ ముందుగా మన ఉపాధ్యాయులకు అభినందనలుమరియు కృతజ్ఞతలు తెలుపుతున్న విద్యార్థులకు మంచిగా విద్యని భోదించి పరీక్ష ఫలితాల్లో మనపాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులతో ఫలితాలు రావడం సంతోషంగా ఉన్నదని,పాఠశాలలో చదివి మంచి మార్కుల తో ఫలితాలు సాధించిన విద్యా ర్థులకు అభినందనలు తెలుపుతున్న మున్నుముందు మంచి ర్యాంకులతో భవిష్యత్తు బాగుండాలన్నారు.

# రైతు వేదికలో మండల స్థాయి సమావేశం



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలో ని రైతు వేదికలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి మండల ప్రత్యేక అధికారి, ఎంఆర్వో సరిత మండల స్థాయి అధికారులు, లైన్ శాఖ అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో సర్పంచ్ ఉప సర్పంచ్లకు పథకాల అమలు, ప్రగతిపై సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు.


# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**విజేత, తరిగొప్పుల :** మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఉప సర్పంచ్ చిలివేరు మహేందర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పండుగ కనుకయ్య, పాక్స్ సీఈఓ వెంకటయ్య, బొత్తల పర్రె సర్పంచ్ భూక్య రవి నాయక్, మాజీ డైరెక్టర్ సుంకరి రాజయ్య , వార్డు సభ్యులు చింతల జైపాల్, రైతులు సుంకర రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై మామడ రైతువేదికలో సమీక్షా సమావేశం...



**విజేత మామడ:** మండలకేంద్రంలోని రైతువేదిక లో గురువారం 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. జెడ్పీసీఈఓ భాగ్యలక్ష్మీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వం ప్రకటించిన 99 రోజుల కార్యాచరణ, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులు సమగ్రంగా చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వినూత్న, తాసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ సుశీల్ రెడ్డి,ఎంపీఓ హరికృష్ణ సూపరింటెండెంట్ ఉపేందర్ ఇతర ప్రభుత్వ శాఖ అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# భారత జనగణన 2027 గృహ జాబితా మరియు గృహ గణన ప్రక్రియ

**విజేత పోలవరం :** ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గంలో ఘనంగా ప్రారంభించారు. భారత జనగణన 2027గృహ జాబితా గణన ప్రక్రియ కార్యక్రమాన్ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఐటీడీఏ కార్యాలయంలో అధికారికంగా ప్రారంభించారు.దీనిలో భాగంగా జీలుగుమిల్లి తాసిల్దార్ వెంకటేశ్వరరావు నేరుగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఫోన్ ద్వారా ఆయన స్వీయ గణన రిజిస్ట్రేషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జనగణన దేశ అభివృద్ధికి అత్యంత కీలకమని, ప్రభుత్వ విధానాల రూపకల్పనలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి కుటుంబం నిజమైన మరియు ఖచ్చితమైన సమాచారాన్ని అందించడం ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 2026 మే 1 నుండి 30 వరకు గృహ గణన కార్యక్రమం నిర్వహించబడుతుంది. అలాగే పౌరులు స్వీయ గణన (Self Enumeration) విధానం ద్వారా 2026 ఏప్రిల్ 16 నుండి 30 వరకు తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం కల్పించబడింది.



**ప్రభుత్వం అందించిన**

https://se.census.gov.in వెబ్‌సైట్ లేదా క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలు స్వీయ గణన పూర్తి చేయవచ్చు.దీనిలో భాగంగా ప్రజలకు సూచనలు కుటుంబ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలి అవసరమైన పత్రాలను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలి గణన సిబ్బందికి పూర్తి సహకారం అందించాలి ఏవైనా సందేహాల కోసం టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ 1855 ను సంప్రదించవచ్చునని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పిఓ రాములు నాయక్, డిటి పెద్దిరాజు, రెవెన్యూ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారుఅధికారులు, సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్ష ఫలితాలలో భీమవరం తిరుమల విద్యార్థుల విజయ దుందుభి...



**విజేత,భీమవరం ;** నేడు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో భీమవరం తిరుమల జూనియర్ కాలేజ్ విద్యార్థులు అత్యద్భుతమైన ఫలితాలు సాధించారని విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలియ జేశారు.ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షఫలితాలలో ఎమ్.పి.సి. విభాగంలో 470 మార్కులకు గాను 487 మార్కులతో పి.ఎమ్.దీప కార్తీకసాయి, జి.దివ్య డి. రిషితరామ్,వి.శ్రీనిధి మరియు పి.మోహన్య భీమవ రం పట్టణంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవటంతో పాటు ఒకరికి లేదా ఇద్దరికి కాకుండా 51మందికి465 మార్కులు పైగా రావటం అత్య ద్భుతమైన ఫలితాలు సాధించటానికి నిదర్శనంఅని తెలియ జేసారు.460 పైగా సాధించిన వారు 298 మంది,450 పైగా సాధించిన వారు 577 మంది,440 పైగా సాధించిన వారు 711 మంది,420 పైగా సాధించిన వారు 913 మంది,400 పైగా సాధించిన వారు 1019 మంది అలాగే బైపిసి విభాగంలో 455 మార్కులకు గాను 450 మార్కులతో జి. శర్మ మరియు జి.ఆర్.లక్ష్మీ భవాని ప్రథమ స్థానం కైవసం చేసుకోగా, 449 పైగా మార్కులు సాధించినవారు 9 మంది,440 పైగా సాధించిన వారు 50 మంది, 400 పైగా సాధించిన వారు 89 మంది సాధించారని అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలలో ఎమ్.పి.సి. విభాగంలో 1000 మార్కులకు బి.హర్షిత నాగ సాయి మరియు బి.హేమ అంజలి- 992 మార్కులతో మొదటి స్థానం కైపసం చేసుకోగా,980 పైగా మార్కులు సాధించిన వారు 198 మంది, 970 పైగా సాధించిన వారు 332 మంది, 960 పైగా సాధించిన వారు 439 మంది మరియు 900 పైగా సాధించినవారు 774 మంది.అలాగే బైపిసి విభాగంలో 1000 మార్కులకు జి.మన స్విని 989 మార్కులతో ప్రథమ స్థానం కైవసం చేసుకోగా,కె. శ్రావ్య మరియు కె. మానస 987 మార్కులు,980 పైగా మార్కులు సాధించినవారు 21 మంది, 970 పైగా సాధించిన వారు 41 మంది, 900 పైగా సాధించిన వారు80 మంది అని తెలియ జేసారు.విద్యాసంస్థల డైరెక్టర్స్ జి.సతీష్బాబు,ఎస్.సాయిరాజు మరియు పి.శ్రీనివాసవర్మ మాట్లా డుతూ ప్రథమ సంవత్సరం ఉత్తీర్ణత 99.5 శాతం మరియు ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణత 99.8 శాతం అలాగే ప్రథమ మరియు ద్వితీయ సంవత్స రం బై.పి.సి.విభాగంనందు 100 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలియజేస్తూ, ఈ ఫలితాలను సాధించిన విద్యార్థులకు, సిబ్బందికి అభినందనలు మరియు తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలియచేసారు.

# సంజీవని కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరికి తెలియజేయాలి

## ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

**విజేత రామకుప్పం :** రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు కుప్పం నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా చేపట్టిన సంజీవిని హెల్త్ కార్యక్రమం ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలకు చేర్చాల్సిన బాధ్యత అధికారులు మరియు ప్రజాప్రతినిధులు ఉందని రాష్ట్ర శాసనమండలి సభ్యుడు, ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం కడ ప్రత్యేక అధికారి వికాస్ మరమత్ పేర్కొన్నారు. బుధవారం రామకుప్ప మండల పరిధిలోని విజలాపురం వీర్నమల మరియు రామకుప్పం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమీక్ష కార్యక్రమాన్ని ఆరు నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక ఆసుపత్రిలో సిబ్బంది ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు సిబ్బంది హాజరు స్థానికంగా మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలను పరిశీలించారు. సందర్భంగా రామకుప్పం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో అదనపు గదులను నిర్మించడానికి అధికారులు స్థల సేకరణతో పాటు నిర్మాణ పనులు చేపట్టడానికి ఎస్టిమేట్లు వెంటనే తయారు చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన సంజీవిని కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలు సంజీవిని నంబర్ 15337 కు కాల్ చేసి తమ ఆరోగ్య సమస్యలు స్థానిక డాక్టర్ల వద్ద చర్చించుకోవచ్చునని అలాగే ఆసుపత్రుల్లో అందుతున్న వివిధ రకాల సౌకర్యాలను వైద్య సేవలను పొందవచ్చు అన్నారు. కార్యక్రమ విజయవంతం కావడానికి ఆరోగ్య సిబ్బందితో పాటు ప్రజాప్రతినిధులు ప్రజలు తమ సహాయ సహకారాలు అందించి సంజీవిని కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ వైద్యం శాంతారామ్,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటరమణ, కామ్రాజనాయక్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి, ఆనంద రెడ్డి ఎంపీపీ సులోచన గురప్ప, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఎస్టి సెల్ అధ్యక్షుడు నర్సింహులు కడ అడ్వైసింగ్ కమిటీ మెంబర్ రఘు, క్లస్టర్ ఇంచార్జ్, రవి రెడ్డి,తాసిల్దార్ కౌలేష్, ముఖ్య నేతలు సీతాపతి, రామకృష్ణప్ప, బాలకృష్ణ, వైద్యశాఖ అధికారులు గంగాభవాని, డాక్టర్ లోకేష్, పంచాయితీ ఈవో సోమశేఖర్, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డికి మెదక్ జిల్లా టీయూడబ్ల్యూజే ఘన సత్కారం

**విజేత. రామాయంపేట :** తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌గా రెండవసారి బాధ్యతలు స్వీకరించిన ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ కె. శ్రీనివాస్ రెడ్డిని మెదక్ జిల్లా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) బృందం ఆత్మీయంగా సత్కరించింది. గురువారం నాడు హైదరాబాదులో జరిగిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సన్మానించారు. జిల్లా ప్రతినిధులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే వ్యక్తికి అకాడమీ బాధ్యతలు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాబోయే రోజుల్లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఆయన మరింత కృషి చేస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

**పాత్రికేయ రంగ బలోపేతానికి కృషి**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ జిల్లా టీయూడబ్ల్యూజే అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి మాట్లాడుతూ జర్నలిజం రంగంలో అపార అనుభవం ఉన్న శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో అకాడమీ జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాలను మెరుగుపరచడానికి అలాగే వారి సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి జర్నలిస్టులకు మధ్య వారధిగా ఉంటూ అకాడమీని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జి శ్రీనివాస్ శర్మ పాల్గొన్నారు. వీరితో పాటు వివిధ జిల్లాలకు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు, ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. జర్నలిస్టుల ఐక్యతను చాటే విధంగా జరిగిన ఈ కార్యవర్గ సమావేశం ఆత్మీయ వాతావరణంలో ముగిసింది.



# ఔషధ గుణాల గని పారిజాతం..

# ఈ పువ్వు ఎన్ని వ్యాధులను తగ్గిస్తుందో తెలిస్తే ఖచ్చితంగా వదిలిపెట్టరు..

సువాసనగల పుష్పాలను అలంకరణ కోసం ఉపయోగిస్తారు. కాబట్టి దీనిని హర్సింగార్ అని కూడా పిలుస్తారు. పారిజాత వృక్షం సుమారు 10 నుండి 11 మీటర్ల ఎత్తు వరకు పెరుగుతుంది. ఇది ఒక చిన్న వృక్షంగా మారుతుంది. పారిజాత వృక్షం అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటుందని ఆయుర్వేదం వివరిస్తుంది. దీని ఆకులు, పూలను వివిధ వ్యాధుల చికిత్సకు ఉపయోగిస్తారు.

పారిజాత పుష్పాలను దేవతార్చనలో మాత్రమే కాకుండా ఆరోగ్యపరంగా కూడా ఇది దివ్యౌమనదిగా పరిగిణిస్తారు. ఈ చెట్టు అనేక ఔషధ గుణాలను కలిగి ఉందని చాలా మందికి తెలియదు. దీని సువాసనగల పుష్పాలను అలంకరణ కోసం ఉపయోగిస్తారు. కాబట్టి దీనిని హర్సింగార్ అని కూడా పిలుస్తారు. పారిజాత వృక్షం సుమారు 10 నుండి 11 మీటర్ల ఎత్తు వరకు పెరుగుతుంది. ఇది ఒక చిన్న వృక్షంగా మారుతుంది. పారిజాత వృక్షం అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటుందని ఆయుర్వేదం వివరిస్తుంది. దీని ఆకులు, పూలను వివిధ వ్యాధుల చికిత్సకు ఉపయోగిస్తారు.

పారిజాత చెట్టు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీని పువ్వులను సౌందర్య ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. ఇందులో ఆరోగ్యానికి మేలు చేసే అనేక ఔషధ గుణాలు నిండి ఉన్నాయి. ఆయుర్వేదంలో పారిజాతం మొక్కకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ముఖ్యంగా వాత, కఫ అసమతుల్యత ఏర్పడి, ఆర్థరైటిస్ ప్రమాదాన్ని పెంచుతుంది. పారిజాత చెట్టు ఆర్థరైటిస్ చికిత్సకు దివ్యౌషధం. దీని ఆకులను ఈ చికిత్స కోసం ఉపయోగిస్తారు. ముందుగా, ఆకులను నీటిలో మరిగించి కషాయం తయారు చేస్తారు. తరువాత దానిని




రోగికి నిర్ణీత మొత్తంలో (30 మి.లీ) ఇస్తారు. అదనంగా, పారిజాత ఆకుల పేస్ట్ మోకాలి, కీళ్ల నొప్పులకు అప్లై చేయటం వల్ల మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. పారిజాత ఆకులు యాంటీఆక్సిడెంట్లుగా, రోగనిరోధక శక్తిని పెంచేవిగా పనిచేస్తాయి. మంచి సువాసనగల ఈ తెల్లని పువ్వులు యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి. శరీరాన్ని హానికరమైన ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. వాటిలో విటమిన్ సి కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరానికి చాలా ప్రయోజనకరం. ఇంకా, పారిజాత ఆకులను రోగనిరోధక శక్తిని పెంచేదిగా ఉపయోగిస్తారు. దీని ఔషధ లక్షణాలు ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి.

# ప్రమాదంలో చికిత్స పొందుతూ యువకుడు మృతి



**విజేత గోపాలపురం :** గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి రెండో వార్డుకు చెందిన కొడమంచిలి సతీష్ (35) సంవత్సరాలు మంగళవారం తన కుటుంబంతో కలిసి ద్వారకాతిరుమల మండలం రామసింగవరం. తమ.బంధువులు ఇంటికి బైక్ పై బయలుదేరారు ఎర్నగూడెం గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదం సంభవించి తలకు తీవ్ర గాయాలు కావడంతో రాజమహేంద్రవరం లో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు ఈ ప్రమాదంలో తన చిన్న కుమార్తెకు కాలు ప్యాక్చర్ అయింది. సతీష్ కు భార్య శాంతకుమారి. ఇద్దరు కుమార్తెలు కలరు. ఇతను ఒక ప్రైవేటు పొగాకు కంపెనీలో గుమస్తాగా పనిచేస్తూ ఉంటాడు. సతీష్ మృతితో దేవరపల్లి గ్రామం లో విషాదఛాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యులు. బంధువులు. స్నేహితులు గ్రామస్తులు అంతిమయాత్రలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.

# పాఠశాల నిర్మాణం కోసం భూమి కోల్పోతున్నాం పరిహారం చెల్లించండి

## తహసిల్దార్ కు బాధితుల విన్నపం



**విజేత.రామాయంపేట :** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ కోసం తమ సాగు భూములను సేకరిస్తున్నారని, ప్రభుత్వం తమకు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు జలగడుగుల యాదగిరి స్థానిక తహసీల్దార్ రజని కుమారికి గురువారం వినతి పత్రం సమర్పించారు. రామాయంపేట శివారులోని సర్వే నంబర్లు 1421/239/2, 1421/239/1 లో ఉన్న సుమారు 2 ఎకరాల భూమిని ప్రభుత్వం పాఠశాల భవన నిర్మాణం కోసం సేకరిస్తోందని, తమకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే, జీవనాధారమైన ఈ భూములను తీసుకోవడం వల్ల తమ కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.

**మహబూబ్ నగర్ తరహాలో పరిహారం ఇవ్వాలి**

గతంలో మహబూబ్ నగర్ జిల్లా ముక్తాల్ ప్రాంతంలో ఇదే తరహా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం ఏ విధంగానైతే నష్టపరిహారం అందించిందో, తమకు కూడా అదే రీతిలో పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.తమకు న్యాయమైన నష్టపరిహారం అందేలా చూడాలని ఈ సందర్భంగా వారు అధికారులను వేడుకున్నారు.

# పటాకులు కాల్చేటప్పుడు ఈ 7 విషయాలు అస్సల మర్చిపోవద్దు లేకపోతే..



దీపావళి అనేది ఆనందాల పండుగ. కొంచెం జాగ్రత్త ఉంటే మీరు దానిని మరింత ప్రత్యేకంగా చేసుకోవచ్చు. ముఖ్యంగా పిల్లలు పటాకులు కాల్చే సమయంలో 7 విషయాలు తప్పక గుర్తుంచుకోవాలి. లేకపోతే సరదా కాస్త పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉంది. అవేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.. దీపావళి అంటే దీపాల వెలుగులు, స్వీట్లు, ముఖ్యంగా టపాసుల సందడి. ఈ దీపాల పండుగ అంటే పిల్లలకు చెప్పలేనంత సంతోషం. వారు ఉత్సాహంగా క్రాకర్లు పేల్చడానికి ఇష్టపడతారు. ముఖ్యంగా పిల్లలు బాణసంచా కాల్చే విషయంలో, జాగ్రత్తలు పాటించడం చాలా అవసరం. చిన్నపాటి అజాగ్రత్త కూడా తీవ్రమైన ప్రమాదాలకు దారితీస్తుంది. కాబట్టి ఈ దీపావళికి మీరు మీ పిల్లలతో టపాసులు కాల్చడానికి సిద్ధమవుతున్నప్పుడు, ఖచ్చితంగా గుర్తుంచుకోవాల్సిన 7 ముఖ్యమైన భద్రతా నియమాలను ఇక్కడ తెలుసుకుందాం.

**మీరు పాటించాల్సిన 7 నియమాలు:**

పెద్దల పర్యవేక్షణ ముఖ్యం: పిల్లలను ఎప్పుడూ ఒంటరిగా టపాసులు కాల్చడానికి అనుమతించవద్దు. ఉత్సాహంలో వారు తప్పులు చేసే అవకాశం ఉన్నందున, ఎల్లప్పుడూ వారి పక్కన ఒక పెద్దవారు ఉండేలా చూసుకోండి. సరదా ఒక్కోసారి పెద్ద ప్రమాదానికి దారితీస్తుంది. సరైన ప్రదేశం: మండే వస్తువులు, ఎండిన ఆకులు, గడ్డి లేదా బట్టలు లేని బహిరంగ ప్రదేశంలో మాత్రమే బాణసంచా కాల్చండి. బాల్కనీలో లేదా ఇంటి లోపల పేల్చడం చాలా ప్రమాదకరం. ఖాళీ పొలం లేదా ఖాళీ స్థలం ఉత్తమ ఎంపిక. నీరు ఇసుక: అవాంఛనీయ ప్రమాదాలను నివారించడానికి ఒక బకెట్ నిండా నీరు.. అలాగే ఇసుకను సిద్ధంగా ఉంచుకోవడం తప్పనిసరి. నిప్పురవ్వలు లేదా చిన్న మంటలు సంభవించిన వెంటనే వాటిని ఆర్పివేయడానికి ఇవి ఉపయోగపడతాయి. మంచి దుస్తులు: టపాసులు కాల్చేటప్పుడు పిల్లలకు నైలాన్ లేదా సింథటిక్ బట్టలు కాకుండా త్వరగా మంటలను అంటుకోని కాటన్ దుస్తులు, కొద్దిగా బిగుతుగా ఉండేవి ధరించండి. స్కార్ఫ్‌లు లేదా వదులుగా ఉండే దుస్తులు మంటలను అంటుకునే ప్రమాదం ఉంది. దూరం పాటించండి: బాణసంచా కాల్చేటప్పుడు లేదా బిగ్గరగా పేలే క్రాకర్లు కాల్చేటప్పుడు పిల్లలను ఎల్లప్పుడూ సురక్షితమైన దూరంలో ఉంచండి. చిచ్చుబుడ్లు వంటి చిన్న బాణసంచా విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలి. నాణ్యమైన క్రాకర్లు: చౌకైన, స్థానిక లేదా నాణ్యత లేని క్రాకర్లను కొనకుండా ఉండండి. మంచి, విశ్వసనీయ దుకాణాల నుండి మాత్రమే కొనుగోలు చేయండి. నాణ్యమైన క్రాకర్లు సురక్షితంగా పేలి, ప్రమాదాల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మిగిలిపోయిన క్రాకర్లు: పూర్తిగా కాల్చని లేదా మిగిలిపోయిన క్రాకర్లను గమనించకుండా వదిలివేయవద్దు. అవి తరువాత మంటలు అంటుకునే ప్రమాదం ఉంటుంది. వాటిని నీటిలో నానబెట్టడం ద్వారా లేదా ఇసుకలో పాతిపెట్టడం ద్వారా మాత్రమే పారవేయండి. ఈ నియమాలను పాటించడం ద్వారా మీరు, మీ పిల్లలు సురక్షితంగా, సంతోషంగా దీపావళి పండుగను ఆస్వాదించవచ్చు.

# ఆపరేషన్ టైంలో డాక్టర్స్ ఈ రంగు దుస్తులనే ఎందుకు ధరిస్తారో తెలుసా? అసలు కారణం ఇదే..



మీరు హాస్పిటల్‌కు వెళ్లినప్పుడు అక్కడ ఆపరేషన్ థియేటర్‌లో వైద్యులు,నర్సులు ఎక్కువగా గ్రీన్ లేదా బ్లూ కలర్ దుస్తులు ధరించడం ఎక్కువగా చూసి ఉంటారు. కానీ వారు ఎప్పుడూ ఇవే రంగు దుస్తువులు ఎందుకు ధరిస్తారో మీకు తెలుసా? అయితే అలసు దీని వెనక ఉన్న శాస్త్రీయ, ఆరోగ్య,సాంప్రదాయ కారణాలు ఏంటో తెలుసుకుందాం పదండి.ఆపరేషన్ సమయంలో డాక్టర్‌లు ఎక్కువగా కర్తాన్ని చూస్తారు. అది ఎరుపు రంగులో ఉంటుంది. మన శరీరంలోని అవయవాల్లో కూడా మొత్తం రక్ నిండి ఉంటుంది.దీంతో వాళ్లు ఎక్కువ సమయం ఎరుపు రంగునే చూడాల్సి వస్తుంది.ఈ ఎరుపురంగు వారి కళ్లపై ఒత్తిడి తెస్తుంది.అలాంటి సందర్భంలో ఆకుపచ్చ లేదా నీలం రంగులు చూడడం వల్ల కళ్లకు కాస్త విశ్రాంతి లభిస్తుంది.దీంతో వైద్యులు సూక్ష్మవస్తువులను కూడా స్పష్టంగా చూడగలుగుతారు.

**ఏకాగ్రతను పెంచడం**

కొన్ని ఆపరేషన్స్ గంటల తరబడి చేయాల్సి ఉంటుంది.అలాంటి పరిస్థితుల్లో వైద్యులు పరధ్యానంలో పడటం సహజం. ఆకుపచ్చ లేదా నీలం రంగు దుస్తులు వంటి ప్రశాంతమైన రంగులు మనస్సును రిఫ్రెష్ చేస్తాయి. ఇవి ఎక్కువసేపు దృష్టి పెట్టడంలో, పనితీరును పెంచడంలో సహాయపడతాయి.

**లైటింగ్ ప్రభావ నియంత్రణ**

ఆపరేషన్ థియేటర్లలో చాలా తీవ్రమైన లైట్స్‌ను ఉపయోగిస్తారు.అలాంటప్పుడు డాక్టర్లు తెల్లటి దుస్తులు ధరిస్తే, ఆ కాంతి ప్రతిబింబించి కళ్ళపై ఎఫెక్ట్ పడుతుంది.అలా పండకుండా ఆకుపచ్చ, నీలం రంగు దుస్తులు ధరిస్తారు. ఇవి కాంతిని రిఫ్లెక్ట్ చేయవు.

**పరిశుభ్రత,ఇన్ఫెక్షన్ నియంత్రణ**

ఆసుపత్రిలో పరిశుభ్రత పాటించడం చాలా ముఖ్యం. ఆకుపచ్చ లేదా నీలం రంగు దుస్తులపై ఏదైనా రక్తం లేదా మందు మరకలు ఉంటే వెంటనే కనిపిస్తాయి.

# ఉరి తప్ప వేరే కేసులపై అత్యవసర విచారణ కుదరదు

మా బాధలు ఎవరికీ అర్థం కావడం లేదు

అసలు మేం ఎన్ని గంటలు నిద్రపోతున్నామో తెలుసా?

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆవేదన



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24: ఎవరినైనా ఉరితీస్తుంటే తప్ప అదే రోజున కేసుపై విచారణ జరగాలని తాను ఆదేశాలు ఇవ్వనని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ బుధవారం స్పష్టం చేశారు. న్యాయమూర్తుల బాధ ఎవరికైనా అర్థమవుతోందా అని ప్రశ్నించిన ఆయన.. వారు ఎన్ని గంటలు పనిచేస్తున్నారో, ఎంతసేపు నిద్రపోతున్నారో ఎవరికీ తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసరంగా విచారణ జరపాల్సిన కేసుల లిస్టింగ్ విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయనతోపాటు ధర్మాసనంలో జస్టిస్ ఉజ్జల్ భయాన్, జస్టిన్ ఎన్ కోటీశ్వర్ సింగ్ ఉన్నారు. రోస్టర్‌ను నిర్వహించాల్సిన బాధ్యత భారత ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ)ది కాగా సీజేఐ బీఆర్ గవాయ్ ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనంలో ఉన్నందున ఆయన తర్వాత అత్యంత సీనియర్ న్యాయమూర్తి అయిన జస్టిస్ సూర్యకాంత్‌పైన రోస్టర్ బాధ్యత పడింది. రాజస్థాన్‌లో ఒక ఇంటికి ఈరోజే వేలం జరుగుతోందని, అందుకు సంబంధించిన కేసుపై నేడే అత్యవసర విచారణ జరపాలని న్యాయవాది శోభా గుప్తా ధర్మాసనాన్ని అర్థించినపుడు జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ ఎవరికైనా ఉరిశిక్ష అమలు జరుగుతుంటే తప్ప అదేరోజు కేసును విచారించడం కుదరదని స్పష్టం చేశారు. న్యాయమూర్తుల బాధ మీకు అర్థం కావడం లేదు. మేము ఎన్ని గంటలు పనిచేస్తున్నామో, ఎన్ని గంటలు నిద్రపోతున్నామో మీకు తెలుసా? ఎవరి స్వేచ్ఛకైనా భంగం కలుగుతుంటే తప్ప అదే రోజున కేసుపై విచారణ చేపట్టడం జరగదు అని న్యాయవాదిని ఉద్దేశించి ఆయన తేల్చిచెప్పారు.

# పచ్చి కొబ్బరితో జాగ్రత్త!

## ఈ సమస్యలు ఉంటే తినకపోవడమే మంచిది




కొబ్బరి ఆరోగ్యానికి ఎంతో మంచిది అని మనం నమ్ముతాం. కానీ కొన్నిసార్లు దాని వాడకం ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. కొబ్బరిని ఎక్కువగా తింటే గుండె జబ్బులు, జీర్ణ సమస్యలు, బరువు పెరగడం లాంటివి వస్తాయి. కొన్ని రకాలైన ఆరోగ్య సమస్యలున్నవారు దీనికి దూరంగా ఉండటమే మంచిదని నిపుణులు చెప్తున్నారు. కొబ్బరిని ఎవరు తినకూడదో ఇప్పుడు చూద్దాం.కొబ్బరి అనేది మన ఆహారపు అలవాట్లలో ఒక ముఖ్యమైన భాగం. పచ్చి కొబ్బరి తినవచ్చు, కొబ్బరి నీళ్లు తాగవచ్చు, లేదా కొబ్బరి నూనెను వంటకు, శరీరానికి వాడవచ్చు. కొబ్బరిలో పొటాషియం, మాంగనీస్, విటమిన్ సి, కాల్షియం, ఐరన్ లాంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కొబ్బరి జుట్టుకు, చర్మానికి కూడా మంచిది. కానీ కొబ్బరిలో ఆరోగ్యానికి హాని కలిగించే కొన్ని విషయాలు ఉన్నాయి. వాటి గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. ఎంతో ఆరోగ్యకరమైన కొబ్బరి, కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి ఎలా హాని చేస్తుందో ఇప్పుడు చూద్దాం.

**గుండె ఆరోగ్యానికి హానికరం**

ఎక్కువగా కొబ్బరి తినడం ఆరోగ్యానికి మంచిది కాదు. ఇందులో సంతృప్త కొవ్వు ఎక్కువగా ఉంటుంది. ఇది రక్త ప్రసరణను తగ్గిస్తుంది. కొబ్బరి నూనె గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ కూడా కొబ్బరి నూనెను గుండెకు ప్రమాదకరం అని ప్రకటించింది. కొబ్బరి నూనె చెడు కొలెస్ట్రాల్ ను పెంచి గుండె జబ్బులకు దారి తీస్తుంది.

**జీర్ణ సమస్యలు**

జీర్ణ సమస్యలు ఉన్నవారు కొబ్బరి, కొబ్బరి నీళ్లు, కొబ్బరి నూనె వాడకాన్ని తగ్గించుకోవాలి. ఎక్కువగా తింటే కడుపులో గ్యాస్, ఉబ్బరం, విరేచనాలు లాంటి సమస్యలు పెరుగుతాయి.

**బరువు పెరుగుతారు**

ఎక్కువ బరువు ఉన్నవారు కొబ్బరి తినడం మానేయాలి. కొబ్బరిలో కేలరీలు తక్కువగా ఉన్నా, చక్కెర, నూనె ఎక్కువగా ఉంటుంది. ఇది వేగంగా బరువు పెరగడానికి దారి తీస్తుంది. కొబ్బరి ఎక్కువగా తింటే కడుపులో కొవ్వు కూడా పెరుగుతుంది. అందుకే కొబ్బరిని మితంగా తినాలి.

**మధుమేహ రోగులు**

షుగర్ ఉన్నవారు పచ్చి కొబ్బరి తినకూడదని చెబుతున్నారు. ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. అందుకే మధుమేహ రోగులు దీన్ని తినకపోవడమే మంచిది.

**అలెర్జీ సమస్యలు**

అలెర్జీ సమస్యలు ఉన్నవారు పచ్చి కొబ్బరి తినడం మానేయాలి. ఇది చర్మం మీద దద్దుర్లు, దురద, శ్వాస సమస్యలు, కడుపులో ఇబ్బందులు కలిగించవచ్చు.

# వారికి కాకరకాయలు విషంతో సమానమట..

## జాగ్రత్త.. తినే ముందు ఒకసారి ఆలోచించండి!




కూరగాయలు ఆరోగ్యానికి చాలా మంచివి. అందుకే వైద్యులు, పోషకాహార నిపుణులు మీ ఆహారంలో వీలైనన్ని ఎక్కువ కూరగాయలను చేర్చుకోవాలని సిఫార్సు చేస్తున్నారు. కూరగాయలు అనేక ప్రయోజనాలను అందిస్తున్నప్పటికీ, కొంతమంది కొన్ని కూరగాయలు తినకపోవడమే మంచిదని అంటున్నారు. వాటి జిబితాలో కాకరకాయలు కూడా ఉన్నాయి. కాబట్టి కాకరకాయను ఎవరు తినకూడదు, ఎందుకు తినకూడదదో ఇప్పుడు తెలుసుకుందాం. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించేందుకు కాకరకాయలు చాలా మంచివి. కాకరకాయలు టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ప్రయోజనకరంగా ఉంటాయి. అయితే, సహజంగా రక్తంలో తక్కువ చక్కెర స్థాయిలు ఉన్నవారు లేదా హైపోగ్లైసీమియాకు గురయ్యే అవకాశం ఉన్నవారు, కాకరకాయ తినడం వల్ల వారి శరీరంలో గ్లూకోజ్ స్థాయిలు చాలా వరకు తగ్గవచ్చని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో గ్లూకోస్ తగ్గితే తలతిరగడం లేదా మూర్ఛపోవడం, అధిక చెమట, గందరగోళం లేదా చిరాకు, హార్ట్‌బీట్‌లో మార్పులు వంటి సమస్యలు రావచ్చని చెబున్నారు.

**కాకరకాయలు ఎవరు తినకూడదు**

గర్భిణీ స్త్రీలు: గర్భిణీ స్త్రీలు కాకరకాయను పచ్చిగా లేదా గాఢంగా తినకూడదు ఎందుకంటే ఇందులో గర్భాశయ సంకోచాలకు కారణమయ్యే సమ్మేళనాలు ఉంటాయి. ఇది గర్భస్రావం లేదా అకాల జనన ప్రమాదాన్ని పెంచుతుంది. ఉడికించిన కాకరకాయను తక్కువ పరిమాణంలో తీసుకోవడం సురక్షితమే అయినప్పటికీ, గర్భిణీ స్త్రీలు దానిని తమ ఆహారంలో చేర్చుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# బతుకమ్మ సాచ్చిగా మీరు సల్లంగుండాలె!



కాదా మరి..! ఎంత చేస్తున్నరు. ఎంతగనం నెట్టుకొస్తున్నరు. ఒక్కటా, రెండా.., తలకు మించిన బరువులు మోయలేక, చెయ్యక తప్పక లాగుతూనే ఉన్నరు. అంతా కలిసుండాలని, ఎల్లవేళలా తలుసుకుంటూ గడపాలని, ఎక్కడున్నా మీ తలపే ఉండాలని, ఎప్పటికీ మర్చిపోకుండా ఉండేలా చేయడానికి మీరు పడుతున్న పాట్లు అన్నీ ఇన్నీ కాదాయే. కుటుంబం అనేది ఇడ్సిపెట్టి, మీ అనే వాళ్లను పక్కనపెట్టి, ఆ మాటకొస్తే మీకు సంబంధించినవన్నీ వదిలేసి ఎప్పుడు జూడు.. జనం.. జనం.. జనం%ఔ% అంటూ వాళ్ల కోసమే కాలమంతా ఖర్చు జేస్తున్న మీరు కారణజన్ములే. మీ కష్టం ఎవ్వరూ పట్టించుకోవడం లేదుగానీ., నిజంగా ప్రపంచంలోనే లేని ఏదైనా గొప్ప గుర్తింపు ఇవ్వాల్సినంత పెద్ద శ్రమజీవికి దక్కాల్సిన గౌరవం గిదా..? మేధావులంతా ఆలోచించాలె. మనిషన్నవాడు కనీసంగానైనా సోయితో సూడాలె!

అందరినీ రోడ్డుపైకి తేవడమంటే మాటలా..? ఎవ్వరినీ వదలమని చెప్పి మరీ చేస్తున్న తీరు అంత తేలికా? రుణం తీర్చుకోవడానికి, నమ్మి గద్దెనెక్కించినందుకు మీరు చేస్తున్న తీరు అమోఘం. మీరు అనుసరిస్తున్న విధానం అత్యద్భుతం. గంపెడాశలు కాదు, కోటి ఆశలతో మిమ్ముల కొలువులో కూర్చోబెట్టిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మీ వంతుగా పంచుతున్న ఆ అనుభవాలను ఎంత చెప్పినా తక్కువే. దానిగురించి ఎంత రాసినా ఒడ్వనిదే. చెప్పినవి చేయడం రొటీన్, చెప్పకుండా, ఎవ్వరూ చేయడానికి కూడా సాహసించని వాటిని.., కలలో కూడా ఊహించకుండా వణుకు పుట్టించేలా చేయడమనేదే వెరైటీ. మీరు అది చేస్తున్నారు. దానికి హాట్సాఫ్. ఎలా ఇవ్వడం అనేది కాదు, ఇగో ఇస్తాం, అగో ఇస్తామని మాటలతో పూట గడుపుతున్న మీ లౌక్యం వీళ్లకు ఎలా తెలిసేదయ్యా? ఏ.. గత ప్రభుత్వం ఇచ్చినంత మాత్రాన ఇవ్వాలని రూలా? వాళ్లు చేసిన పనులను యథావిధిగా మీరు చేయాలనే నిబంధనా? లేకపోతే ఏంటండి. మహిళలు దేవాలయం దగ్గరో, లేదంటే మైదానంలో.. అదీ కాదంటే చెరువు గట్టుమీదనో బతుకమ్మ ఆడటం రొటీన్, అలాంటివారిని అంతా యూరియా బస్తాల కోసం దుకాణాల ముందుకు చేర్చిన ఘనత అంత మామూలుదా? పండుగ వేళ పిల్లాపాపలతో గడుపుతూ, పోరగాండ్లకు నాలుగైదు అప్పతునకలు చేసిపెట్టి బాయికాడనో, ఇంటిముందో కూర్చొని తినే విధానం రొటీన్. అప్ప తునకలు కాదు కదా, కనీసం పండుగపూట ఇచ్చిన సెలవుల్లో పిల్లలు ఇంటికొస్తే నచ్చింది వండిపెట్టేందుకు కూడా సమయం లేనంత బిజీగా ఆడోళ్లను బస్తాల కోసం లైన్లో నిలబెట్టిస్తున్న తీరు మహాద్భుతం. కూలీ పనుల్లో గడియ రికాం లేకుండా గడపాల్సిన పని సమయంలో అమ్మలక్కలంతా హాయిగా దుకాణాల ముందు మందు బస్తా దొరుకుద్దో లేదో అని టెన్షన్ టెన్షన్‌గా గడిపేలా కల్పించిన ఆ వాతావరణం మరీ వెరైటీ. పనులు తప్ప మరేమీ తెలియకుండా, ఒకరంటే ఒకరు గౌరవం ఇచ్చిపుచ్చుకుంటూ గడిపే గ్రామీణ మహిళలు మాయదారి మందు బస్తాల కోసం సిగలు పట్టుకొని తన్నుకునేలా చేసిన ఏర్పాట్లు అబ్బో.. న భూతో న భవిష్యత్తు. ఇంత చేస్తున్నా మీ గురించి మెచ్చుకోకపోగా తిడుతున్నారు చూడండి.. ఎంత ఘోరమండి!

ఇగ పండుగ పూట సరిపడా బస్సులు ఏర్పాటుచేయకుండా బస్టాండ్లలో గంటల తరబడి ఎదురుచూసేలా చేసి, అంతా ఒకరికొకరు ముచ్చట్లతో కాలం గడిపేలా ఆటవిడుపు కల్పిస్తున్న మీ ముందుచూపును ఎంత మెచ్చుకున్నా తక్కువే. రాక రాక బస్సొస్తే అందులో ఎక్కడానికి మల్లగుల్లాలు పడేలా ఫీజు తీసుకోకుండా మల్లయుద్ధాన్ని నేర్పిస్తున్న తీరు ఇంకెంత మంచిదో కదా! బస్సు ప్రయాణం అంటేనే దడుసుకొని, ఎవరికి తోచినవిధంగా వాళ్లు పోవాలని చేస్తున్న మీ దూరదృష్టికి నిజంగా నీరాజనాలు అర్పించాల్సిన జనాలు, ఇలాంటి సందర్భాన్ని గుర్తించకపోవడమే అతి దారుణం. ఆడపడుచులంతా కష్టాలన్నీ మర్చిపోయి హాయిగా బతుకమ్మ ఆడుకోవాల్సిన వేళ ఇండ్లు కూల్చకండి మహా ప్రభో అని అర్థించేలా చేస్తున్న తీరుకు మీకు ఎంత ధైర్యం కావాలి. రాజధాని అంతా ఊర్లకు ప్రయాణమవుతున్న వేళ, ఎక్కడ ఇండ్లు కూల్చేస్తారో అనే టెన్షన్‌తో కొందరు ఇంటినే పట్టుకొని వేలాడేలా చేస్తున్న తీరు ఇంకా హైలైట్. కడుపు మండి బతుకమ్మను రోడ్డుపైనే ఆడేలా, గౌరమ్మను గొడగొడ ఏడ్చేలా, ఇండ్లు లేకుండా పిల్లలతో వీధుల్లోనే పండుకునేలా కల్పించిన పండుగ పూట ఈ ఏర్పాట్లను ఏ ఒక్కరూ అర్థం చేసుకున్న పాపాన పోవడం లేదు. పేదల విషయంలో మడమ తిప్పనిదిగా, పెద్దల దగ్గరికి వచ్చేసరికి చూసీ చూడనట్టుగా వ్యవహరించేలా హుకూం జారీ చేసిన మీ దీర్ఘదృష్టిని పొగడాలంటే పదాలు రావడం లేదండి బాబూ. ఇంతా చేస్తున్నది మీ ఇంట్లోకా అనే సోయి లేకుండా అటు హైడ్రాను, ఇటు మిమ్మల్ని తిట్టిపోయడం ఎంత ఘోరమండి? ఇలాంటి ఘనకార్యాల గురించి చెప్పుకోవడానికి మీకేమో మొహమాటం అడ్డొస్తున్నది. మీవాళ్లకేమో మరేదో కాలొడ్డుతుంది, ఇదంతా ఏందో ఎప్పటికీ అర్థం కాని వ్యవహారంగా మిగిలిపోతున్నది!

పెరుగుట విరుగుటకే. విరుగుట పెరుగుటకే. అనేది తెల్వకుండా కూలగొడ్తున్నరని ఏడ్వటం ఎందుకో తెలుస్తలేదు. మీరు చిన్న చిన్న వాళ్లది కూలగొట్టి పెద్ద పెద్ద సౌలతులు కల్పించి, బడా బడా కంపెనీలను రప్పించి బతుకుదెరువు చూపెట్టేందుకు గాదా ఏంది? పేదోడికి నిల్వ నీడ లేకుండా చేస్తే ఎలా బతుకాలో కసిగా తీసుకొని కొత్తగా ఆలోచిస్తాడని ఇంత చేస్తుంటే జనాలకు ఎందుకు అర్థం కావడం లేదో? ఎంతసేపూ అంతా కలిసి పాపం మిమ్మల్ని తిట్టిపోసుకోవడమే తప్ప మీ పనుల వెనక మర్మాన్ని ఎందుకు గమనించడం లేదు? ఏదైనా చేద్దామంటే పలుకుబడి ఉపయోగించి మోకాలడ్డే పెద్దలను వదిలేసి, ఏమీ చేసినా కడుపు బాదుకుంటూ, నెత్తినోరు కొట్టుకునే జనాల్నే రాచిరంపాన పెడుతున్నట్టు నడుచుకుంటున్న మీ తీరును, అమాయకపు ప్రజలు ఎందుకు తప్పుబడుతున్నారో తెలియడం లేదు. సర్కార్ చేస్తున్న ఘనకార్యాన్ని శాపనార్థాలతో కడిగిపారేస్తున్న జనం తీరే మనస్సును కకావికలం చేస్తున్నది. ఇగ చీరల ముచ్చట గురించి ఎంత చెప్పుకొన్నా ఒడ్వది. గత సర్కార్ ఇచ్చింది బోడి రంగురంగుల చీరలని ఆడిపోసుకున్న మీరు పట్టుపితాంబరాలో, మరేదో ఇవ్వడానికి ప్రణాళికలు చేస్తున్న తీరును ఎవ్వరూ గమనించడం లేదు. ఏడాది పోతేంది, రెండేండ్లు గడిస్తేంది, ఇంకో మూడేండ్లు ముందరున్నది కదా, కనీసం అందులో ఒక్కఏడాదైనా ఇవ్వకపోతరా? అప్పటి దాక కూడా ఆగకుండా, ఏదో కొంపలంటుకున్నట్టుగా, కోకలు మూటగట్టుకున్నట్టుగా గగ్గోలుపెడుతున్న వీళ్లను ఏమనాలి? ఎలా ఇవ్వడం అనేది కాదు, ఇగో ఇస్తాం, అగో ఇస్తామని మాటలతో పూట గడుతున్న మీ లౌక్యం వీళ్లకు ఎలా తెలిసేదయ్యా? ఏం.. గత ప్రభుత్వం ఇచ్చినంత మాత్రాన మీరు ఇవ్వాలని రూలా? వాళ్లు చేసిన పనులను యథావిధిగా మీరు చేయాలనే నిబంధనా? మీ స్వతంత్రం మీకు లేదా? ఉట్టిగనే ఎలచ్చన్ల ఎన్నికైంద్రా ఏంది? అనుభవించినంత అనుభవించడానికి మీకు అర్హత లేదా?అయినా మీరు చేయనని చెప్తున్నరా? మీకు ఓ కమాండ్, అది హస్తిలో కూర్చుంటది, ఏది చెయ్యాల్నన్నా దాని పర్మిషన్, దాన్ని కల్వడానికి మీకు సమయముండాలి. అది సమయమివ్వాలి. ఇప్పటికే మీరు ఆ పని, ఈ పని అంటూ అర్ధ సెంచరీకి పైగా ఢిల్లీ పోతిరి, వస్తిరి. గిదేమన్న మీ ఇష్టమున్నట్టుగా నడ్సేదా ఏంది? పైగా మీరేమైనా పనీపాటా లేకుండా ఉత్తగనే తిరిగేటందుకు మీరు తిరుగుబోతులా? మీ వంతుగా తిరగాల్సింది తిరుగుతున్నరు. కలవాలని ఉబలాటపడుతున్నరు. మిమ్మల్ని దూరం పెట్టి, కల్వకుండా దాక్కుంటే వాళ్ల బ్యాడ్‌లక్, ఇటు జనాల దౌర్భాగ్యం తప్ప మీరేం చేస్తారు మహానుభావా?

జనమంతా రోడ్లెక్కి, ఒకరినొకరు తిట్టుకుంటూనో, కొట్టుకుంటూనో.. ఎలాగైతేనేం.. అంతా కలిసి గడిపే సౌలత్ కల్పించిన మీ తీరు అందరూ అర్థం చేసుకోదగినది. యూరియా కోసమైతేనేం, హైడ్రా భయకంపితం కావొచ్చు గాకా, విద్యావిధానాలపై మీ వంతు నియంతృత్వపు పోకడలైనాఅవ్వనివ్వండి. గ్రూప్ వన్ వ్యవహారంలో మీ లోపమైనా కావచ్చు, హాస్టళ్ల సౌకర్యాల లేమి అయ్యుండనీ గాక, అందని పింఛైన్లైతే మరీ మంచిది. నీళ్లిద్వని కాల్వల్లో మెలిసిన గడ్డి సాక్షిగా పంటలు వెనక్కి వస్తే ఏమి? బెస్ట్ అవైలబుల్ నిధులు విడుదల కాక పిల్లలూ మీరిక ఇంటి దగ్గరే ఉండొచ్చు అని పాఠశాలల హుకుం అయితేనేం, ఎదురుతిరిగినా, ఏదైనా కావాలని అడిగిన వారికి పార్టీ రంగులు పూసి కటకటాల్లోకి నెట్టడం అయితేనేం, రియల్ ధమాల్ చేస్తేనేం, కాళేశ్వరం కూలుతుందని చెప్పి, మళ్లీ దానికే కొనసాగింపుగా కొత్త శంకుస్థాపనలు చేస్తేనేం, నగరం నుంచి తరలిపోయే కంపెనీల విషయమైతేనేం, ఎన్నైతేనేం.., ఎంతైతేనేం%ఔ% ఏదైతేనేం మీ వల్ల చేయాల్సినవన్నీ చేస్తున్నారు., చూపించాల్సిందంతా చూపుతున్నారు. ఇంతకన్నా చేయడానికి మీకు రెండు చేతులు కాక ఎక్కువేమైనా ఉన్నయా? మీరు మానవ మాత్రులు కాక అతీతులేమైనా అవుతారా? ఇన్ని తీర్లుగా చేసుకుంటూ సబ్బండవర్ణాలు సడక్ మీదికి వచ్చేలా చేస్తున్న మీ పట్టుదలకు శతకోటి వందనాలు. ఎవ్వరు ఎన్ని చెప్పినా, జనమెంత తిట్టుకున్నా పట్టువదలని విక్రమార్కుడిలా ముందుకెళ్తున్న మీ తీరుకు జోహార్లు. అనుకున్నయన్నీ చెయ్యాలె? అందరినీ రోడ్డెక్కించాలె! మీరు సల్లగుండాలి. మీరు బతుకమ్మ వేళ ఆ అమ్మ దీవెనలతో మరింత సల్లంగుండాలె.

# ఇంట్లో సీసీటీవీ పెట్టాలంటే.. గవర్నమెంట్ పర్మిషన్ అవసరమా.?







ఎవరైనా ఇంట్లో సీసీటీవీ కెమెరా ఏర్పాటు చేయాలనుకుంటే, దాని కోసం ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరం ఉందా..? ఒక్క మాటలో చెప్పాలంటే, దాని సమాధానం 'లేదు'. కానీ కొన్ని నిబంధనలు, షరతులు వర్తిస్తాయి. ఇవి మాత్రం తప్పక పాటించాలి. మరి ఆ నిబంధనలు ఏంటి.? ఈరోజు మనం వివరంగా తెలుసుకుందాం..

ప్రస్తుతం పెద్ద నగరాల్లోనే కాకుండా చిన్న పట్టణాల్లో కూడా సీసీటీవీలను ఏర్పాటు చేయడం సర్వసాధారణమైపోయింది. అంటే క్లోజ్డ్ సర్క్యూట్ టెలివిజన్ - వీడియో ద్వారా నిఘా కోసం పనిచేస్తుంది. రక్షణతో పాటు నేర కార్యకలాపాలను అరికట్టడానికి ఉపయోగపడుతుంది.

1 / 5

ఆసుపత్రిలో రోగి సంరక్షణతో పాటు అనేక ఇతర కారణాల వల్ల వైద్య రంగంలో కూడా %జజుం%లను ఎక్కువగా ఉపయోగించడం జరుగుతోంది. దీంతో రోగికి సమయానికి చికిత్స అందించడం సులభతరంగా మారిందనే చెప్పాలి.

2 / 5





భారతదేశంలో ఇంట్లో %జజుం% కెమెరాలను ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి తీసుకోవలసిన అవసరం లేదు. అయితే వీటి విషయంలో అధికారాలు కొన్ని నిబంధనలు, షరతులు విధించారు. అవి మాత్రం పాటించాలి.

3 / 5

మీ ఆస్తిని మాత్రమే రికార్డ్ చేసేంత వరకు %జజుం% ఉపయోగించాలి. పొరుగువారి గోప్యతను ఉల్లంఘించనంత వరకు కెమెరాను ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు. లను ఏర్పాటు చేసినప్పుడు గోప్యతా హక్కుకు అనుగుణంగా ఉండాలి. మీ కెమెరాతో బహిరంగ ప్రదేశాలు లేదా ఇతరుల ఆస్తుల చిత్రాలను తీయడం నేరం.

4 / 5

భారతదేశంలోని మీ ఇంట్లో ఏర్పాటు చేసిన సీసీటీవీ వాడకాన్ని నియంత్రించడానికి ప్రత్యేకంగా ఎటువంటి చట్టం అమలులో లేదు. ఇంట్లో సీసీటీవీ కెమెరాను ఏర్పాటు చేసుకుంటే, మీ ఇంటికి వచ్చే వ్యక్తులకు, ముఖ్యంగా ఇంటి పని చేసే వారికి ఖచ్చితంగా సమాచారం ఇవ్వాలి.

# ఎడమ వర్సెస్ కుడి.. ఏ వైపు పడుకుంటే గుండెకు మంచిదో తెలుసా..?

## నిపుణులు ఏం చెబుతున్నారంటే..

మీ మొబైల్ ఫోన్‌ను ఛార్జ్‌లో ఉంచుకోవడం ఎంత ముఖ్యమో.. మన శరీరం సరిగ్గా పనిచేయడానికి నిద్ర కూడా అంతే ముఖ్యం. ప్రతిరోజూ ఉత్సాహంగా, చురుకుగా పనిచేయడానికి తగినంత, మంచి నిద్ర చాలా ముఖ్యం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. అంతేకాదు.. మనం నిద్రపోయే విధానం కూడా మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందని చెబుతున్నారు.. చాలా మందికి ఈ విషయం తెలియదు. సరైన మార్గంలో నిద్రపోవడం వల్ల జీర్ణక్రియతో సహా అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చునని నిపుణులు చెబుతున్నారు. దీని గురించి మరింత తెలుసుకుందాం. కొంతమంది ఎడమ వైపు పడుకోవడానికి ఇష్టపడతారు, మరికొందరు కుడి వైపు పడుకోవడానికి ఇష్టపడతారు. కానీ, మనం నిద్రపోయే విధానం మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందని మీకు తెలుసా? అవును.. ఎడమ వైపు పడుకోవడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా, గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుందని చెబుతున్నారు. నేటి ఆధునిక యుగంలో యువత ఒకే చోట ఎక్కువసేపు కూర్చోవాల్సిన ఉద్యోగాలు చేస్తున్నారు. దీని



కారణంగా చాలా మంది వెన్నునొప్పితో బాధపడుతున్నారు. కొన్నిసార్లు సరిగ్గా నిద్రపోకపోవడం వల్ల వెన్నునొప్పి తీవ్రమవుతుంది. దీని ప్రకారం, మీ ఎడమ వైపు పడుకోవడం వల్ల నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే ఈ స్థానం మీ వెన్నెముకకు మద్దతు ఇస్తుంది. మీ వీపుపై ఒత్తిడిని తగ్గిస్తుంది. మీరు ప్రతిరోజూ మీ కుడి వైపు లేదా బోర్లాగా పడుకునే అలవాటు కలిగి ఉంటే ఈ అలవాటును వెంటనే మార్చుకోండి. ఎందుకంటే ఈ స్థితిలో పడుకోవడం మీ నిద్రను ప్రభావితం చేయడమే కాకుండా మీ శరీర అవయవాల సరైన పనితీరును కూడా ప్రభావితం చేస్తుంది. కాబట్టి, మీరు ఎడమ వైపు తిరిగి పడుకోవడం అలవాటు చేసుకోండి. ఇది మీ పేగులు, ప్రేగు కదలికలకు ప్రయోజనకరంగా ఉంటుంది. పాత చెరువులో తవ్వుతుండగా బయటపడ్డ వెయ్యేళ్ల నాటి నిర్మాణం! ఏంటంటే ఎడమ వైపు పడుకోవడం మన గుండెకు మేలు చేస్తుంది. గుండె మన శరీరంలో ఎడమ వైపున ఉంటుంది. ఎడమ వైపు పడుకోవడం వల్ల గుండెకు రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఈ రకమైన నిద్ర ఒత్తిడిని నివారిస్తుంది. అంతేకాకుండా, ఇది గుండెకు రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. మీరు ఎడమ వైపు తిరిగి పడుకోవడం వల్ల ఆక్సిజన్ సరఫరా మెరుగుపడుతుంది. రక్తం, ఆక్సిజన్ శరీర అవయవాలు, మెదడుకు సరిగ్గా, ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రవహించి మీ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఒక వ్యక్తి బాగా అలసిపోయినప్పుడు వారు నిద్రలో గురక పెట్టడం ప్రారంభిస్తారు. ఇది సహజమైన ప్రక్రియ. అయితే, ప్రతిరోజూ నిద్రపోతున్నప్పుడు గురక పెట్టే వారికి ఇది మంచిది కాదు. ఇది తీవ్రమైన సమస్యగా మారుతుంది.

# మీ ఇంట్లో మట్టి కుండలు ఉన్నాయా.. ఈ దిక్కున పెడితే లక్ష్మీ కటాక్షం!



మట్టికుండ ఇంట్లో ఉంటే ప్రతికూల శక్తి తొలగిపోతుంది.. ఇంటి మొత్తానికి సానుకూల శక్తి వస్తుంది. దీంతో కుటుంబం మొత్తం సంతోషంగా ఉండొచ్చు. మట్టికుండని ఇంట్లో ఉంచితే మనసుకు శాంతి కలుగుతుంది. సరైన దిశలో మట్టికుండను ఉంచితే శక్తి సమతుల్యం అవుతుంది. దీంతో మానసిక సమస్యలు రావు. మట్టితో తయారు చేసిన కుండను ఇంట్లో ఉంచడం వల్ల ఇంట్లో సానుకూల శక్తి వ్యాపిస్తుంది. మట్టికుండ భూమి తత్వానికి దగ్గరగా ఉండడంతో ప్రతికూల శక్తిని తొలగుతుంది. మట్టికుండ ఇంట్లో ఉంటే ప్రతికూల శక్తి తొలగిపోతుంది.. ఇంటి మొత్తానికి సానుకూల శక్తి వస్తుంది. దీంతో కుటుంబం మొత్తం సంతోషంగా ఉండొచ్చు. మట్టికుండని ఇంట్లో ఉంచితే మనసుకు శాంతి కలుగుతుంది. సరైన దిశలో మట్టికుండను ఉంచితే శక్తి సమతుల్యం అవుతుంది. దీంతో మానసిక సమస్యలు రావు. ఆర్థిక శ్రేయస్సుఇంట్లో మట్టికుండను ఉంచడం లేదా మట్టికుండల తులసి మొక్కను పెంచడం వంటివి చేస్తే ఆర్థిక సమస్యలు తగ్గుతాయి. సంపద, శ్రేయస్సు రెండూ కలుగుతాయి. మట్టికుండను ఇంట్లో పెట్టడం వల్ల మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలు తగ్గుతాయి. ఇంట్లో మట్టికుండ ఉంటే కుటుంబ సభ్యుల మధ్య ప్రేమానురాగాలు పెరుగుతాయి. సానుకూల శక్తి ప్రవహించి ఇంట్లో అందరూ కలిసిమెలిసి ఉంటారు. మట్టికుండను ఇంట్లో ఉంచడం వల్ల ఇంట్లో అందరి ఆరోగ్యం కూడా బాగుంటుంది. వివిధ రకాల వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. మట్టికుండలో నీరు తాగితే మరీ మంచిది. మట్టికుండను పూజ గదిలో ఉంచడం వల్ల ఇంటి మొత్తానికి సానుకూల శక్తి ప్రవహిస్తుంది. భక్తితో చేసే పూజకు శక్తి కలుగుతుంది. మట్టికుండ పర్యావరణానికి ఎలాంటి హాని చేయదు. ప్రకృతికి నష్టమే ఉండదు. మట్టికుండ వాడితే పర్యావరణానికి మేలు జరుగుతుంది.

# బచ్చలికూర ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదులుకోరు!




బచ్చలి కూరలో రెండు రకాలు ఉన్నాయి. తీగబచ్చలి, కాడబచ్చలి. ఎక్కువగా కాడబచ్చలి మనకి దొరుకుతుంది. తీగబచ్చలిని ఇంటి పెరట్లోకూడా పెంచుకోవచ్చు. ఈ కూరలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఈ ఆకుకూర తినడం వల్ల శరీరానికి ఎలాంటి లాభాలు కలుగుతాయి..? దీనివల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ చూద్దాం... ఆకుకూరల్లో బచ్చలి కూరకి ప్రత్యేకమమైన స్థానం ఉంది. దీనిలో పోషకాలతో పాటు అనేకరకాల ఆరోగ్య ప్రయోజనాలు నిండివున్నాయి. ఈ బచ్చలి కూరలో రెండు రకాలు ఉన్నాయి. తీగబచ్చలి, కాడబచ్చలి. ఎక్కువగా కాడబచ్చలి మనకి దొరుకుతుంది. తీగబచ్చలిని ఇంటి పెరట్లోకూడా పెంచుకోవచ్చు. ఈ కూరలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఈ ఆకుకూర తినడం వల్ల శరీరానికి ఎలాంటి లాభాలు కలుగుతాయి..? దీనివల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ చూద్దాం ఇందులో సెలీనియం, నియాసిన్ , ఒమేగా 3ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉండటం వల్ల మెదడు, నరాల ఆరోగ్యానికి మంచిది. బచ్చలి ఆహారంలో చేర్చుకోవటంవల్ల చర్మానికి కొత్త మెరుపును ఇస్తుంది. బచ్చలి ఆకు రసానికి చెంచాడు తేనె కలిపి ప్రతిరోజూ తీసుకుంటే రక్తహీనత సమస్య తగ్గుతుంది. బరువు తగ్గాలనుకునేవారు బచ్చలి కూరను రోజువారీ ఆహారంలో భాగంగా చేసుకోవాలి. బచ్చలి ఆకులను కందిపప్పుతో తింటే గర్భిణీలు ఎదుర్కొనే మలబద్ధకం సమస్య తగ్గుతుంది. బచ్చలికూర శరీరంలోని వేడిని తగ్గిస్తుంది.. కొన్ని ఆకులు నూరి కణతకు పెడితే.. తలలోని వేడి కూడా తగ్గుతుంది. బచ్చలి కూరలో పొటాషియం, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటును తగ్గించడానికి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడతాయి. బచ్చలి కూరలో విటమిన్ ఎ, లుటీన్ పుష్కలంగా ఉంటాయి, ఇవి కంటి ఆరోగ్యానికి ముఖ్యమైనవి. బచ్చలి కూరలో విటమిన్ ఎ, సి పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడతాయి. బచ్చలి కూరలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

**21రోజులు క్రమం తప్పకుండా కొబ్బరి నీళ్లు తాగితే శరీరంలో జరిగేదిఇదే**

మూత్రవిసర్జనలో సమస్యలు ఉన్నవారు రోజూ బచ్చలికూర కషాయాన్ని తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. మూత్ర పిండాల్లో రాళ్లు ఏర్పడకుండా కాపాడుతుంది. బచ్చలి ఆకుల రసాన్ని కాలిన పుండ్ల మీద పెడితే పుండ్లు తగ్గుతాయి. పచ్చకామెర్లు వచ్చి తగ్గాక బచ్చలి కూర తింటే త్వరగా కోలుకుంటారు. దీంతో తరచుగా వచ్చే దగ్గు, పైత్యం, అతిదాహం సమస్యలు తీరతాయి. కీళ్లనొప్పుల సమస్యలు, పైల్స్ సమస్యలు, శరీరంలో కొవ్వు తగ్గడానికి బచ్చలికూర మంచి ఆహారం. అదే విధంగా బచ్చలి ఆకులను రోజుకు రెండు పూటలా నమిలి మింగుతూ ఉంటే నాలుక మీద ఏర్పడే పొక్కులు తగ్గిపోతాయి.

# ఆపిల్స్‌లో ఎలాంటి విటమిన్లు ఉంటాయో తెలుసా..? ఈ సమస్యలకు మాత్రం రామబాణమే..!




చెప్పాలంటే..ఆపిల్స్ మీ మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అందుకే రోజుకో ఆపిల్ తింటే డాక్టర్‌తో అవసరమే ఉండదని వైద్యులు కూడా చెబుతుంటారు. అలాంటి ఆపిల్‌లో లభించే విటమిన్లు, పోషకాల గురించి మీరు ఎప్పుడైనా ఆలోచించారా..? ఆపిల్స్ ఆరోగ్యానికి, ఫిట్‌నెస్‌కు ఎలా ఉపయోగపడతాయి..? అవన్నీ మనకు ఎందుకు మంచివో ఇప్పుడు చూద్దాం... ఆపిల్.. ఈ చిన్న పండు ఆరోగ్యానికి అమృతాన్నిచ్చే శక్తులను కలిగి ఉందని చెబుతారు. ఆపిల్స్ రుచికరమైనవి మాత్రమే కాదు, వాటి విటమిన్లు, పోషకాలు వాటిని ఆరోగ్య బూస్టర్‌గా చేశాయి. అందుకే రోజుకో ఆపిల్ తింటే డాక్టర్‌తో అవసరమే ఉండదని వైద్యులు కూడా చెబుతుంటారు. అలాంటి ఆపిల్‌లో లభించే విటమిన్లు, పోషకాల గురించి మీరు ఎప్పుడైనా ఆలోచించారా..? ఆపిల్స్ ఆరోగ్యానికి, ఫిట్‌నెస్‌కు ఎలా ఉపయోగపడతాయి..? అవన్నీ మనకు ఎందుకు మంచివో ఇప్పుడు చూద్దాం

**ఆపిల్స్ ఉండే ఉండే ముఖ్యమైన విటమిన్లు:**

ఆపిల్.. మంచి పోషకాలతో కూడిన పండు. ఇందులో వివిధ రకాల విటమిన్లు ఉంటాయి. ఆపిల్స్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. అదనంగా , ఆపిల్స్‌లో విటమిన్ ఎ, విటమిన్ ఇ , విటమిన్ కె, విటమిన్ బి కాంప్లెక్స్ కూడా ఉంటాయి.???

**21రోజులు క్రమం తప్పకుండా కొబ్బరి నీళ్లు తాగితే శరీరంలో జరిగేదిఇదే**

ఆపిల్స్‌లోని యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ గుండె ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. యాపిల్స్‌ను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. బరువు తగ్గడం నుండి మధుమేహం వరకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఆపిల్స్ లో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి బరువు తగ్గడానికి సహాయపడతాయి. ఆపిల్స్ తినడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండి ఉంటుంది. అనవసరంగా తినడం తగ్గుతుంది. ఇంకా, ఆపిల్స్ లో పాలీఫెనాల్స్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి .

# బాదంనూనెను తాగవచ్చా..? దీంతో ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయి..?



బాదంపప్పును తినడం వల్ల ఎన్ని ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. బాదంపప్పును తింటే అనేక పోషకాలు లభిస్తాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. పలు వ్యాధులను నయం చేస్తాయి. బాదంపప్పును రోజూ నీటిలో నానబెట్టి తినాలని పోషకాహార నిపుణులు, వైద్య నిపుణులు సూచిస్తుంటారు. బాదంపప్పులతో స్వీట్లను కూడా తయారు చేస్తుంటారు. అయితే బాదంపప్పు మాత్రమే కాదు, దీని నూనె కూడా మనకు ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది. బాదంనూనెలో రెండు రకాలు ఉంటాయి. ఒకటి బిటర్ ఆల్మండ్ ఆయిల్ కాగా మరొకటి స్వీట్ ఆల్మండ్ ఆయిల్. బిటర్ ఆల్మండ్ ఆయిల్ పేరుకు తగినట్లుగానే చేదుగా ఉంటుంది. దీన్ని ఔషధంగా లేదా మసాజ్ కోసం వాడుతారు. కనుక దీన్ని లోపలికి తీసుకోకూడదు. కానీ స్వీట్ ఆల్మండ్ ఆయిల్‌ను మాత్రం నేరుగా లోపలికి తీసుకోవచ్చు. లేదా వంటకాల్లోనూ ఉపయోగించవచ్చు. ఈ క్రమంలోనే స్వీట్ ఆల్మండ్ ఆయిల్ వల్ల మనకు అనేక ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయి.

**గుండె ఆరోగ్యానికి..**

స్వీట్ ఆల్మండ్ ఆయిల్ లో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ నూనెలో ఓలియిక్ యాసిడ్ అధికంగా ఉంటుంది. ఇది ఒమెగా 9 ఫ్యాటీ యాసిడ్ల జాబితాకు చెందుతుంది. అందువల్ల ఈ నూనెను తీసుకుంటే శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీని వల్ల గుండె సంబంధిత సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. బాదంనూనెలో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు, మినరల్స్ మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్‌గా ఉండేలా చేస్తాయి. దీంతో చురుగ్గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. బద్ధకం పోతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. తియ్యని బాదంనూనెను స్వల్ప మొత్తాల్లో తీసుకుంటే సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. దీని వల్ల మలబద్దకం తగ్గుతుంది.

**చర్మ సంరక్షణకు..**

బాదం నూనెలో విటమిన్ ఇ అధిక మొత్తంలో ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోజూ ఒక టేబుల్ స్పూన్ తియ్యని బాదంనూనెను తీసుకోవడం వల్ల విటమిన్ ఇ అధికంగా లభించి కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తుంది. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. బాదంనూనెను చర్మానికి లేదా శిరోజాలకు రాయవచ్చు. ఇది మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. చర్మానికి కావల్సిన తేమను, మృదుత్వాన్ని అందిస్తుంది. పొడి చర్మం ఉన్నవారికి మేలు చేస్తుంది. బాదంనూనెలో ఉండే విటమిన్ ఇ వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తుంది. దీంతో ముఖం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తారు. బాదంనూనెలో ఉండే యాంటీ ఫంగల్ గుణాలు జుట్టు కుదుళ్ల వద్ద ఉండే దురదను తగ్గిస్తాయి. చుండ్రు నుంచి బయట పడేలా చేస్తాయి. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి.

**ఎలా తీసుకోవాలి..?**


స్వీట్ ఆల్మండ్ ఆయిల్‌ను కొందరు వంట నూనెగా కూడా ఉపయోగిస్తారు. కొందరు నేరుగా తీసుకుంటారు. అయితే ఫుడ్ గ్రేడ్, అన్ రిఫైన్డ్, వర్జిన్ అనే పేర్లతో ఉండే స్వీట్ ఆల్మండ్ ఆయిల్‌ను వాడడం మంచిది. ఇలా లభించూ నూనె అధిక నాణ్యతను కలిగి ఉంటుంది. పోషక విలువలు అధికంగా ఉంటాయి. బిటర్ ఆల్మండ్ ఆయిల్‌ను లోపలికి తీసుకోకూడదు. కానీ చర్మం లేదా శిరోజాలకు రాయవచ్చు. తియ్యని బాదంనూనెను ఒక టేబుల్ స్పూన్ మోతాదులో తీసుకుంటే 120 క్యాలరీల శక్తి లభిస్తుంది. మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు 9.4 గ్రాములు, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు 2.3 గ్రాములు లభిస్తాయి. విటమిన్ ఇ ని అధిక మొత్తంలో పొందవచ్చు. స్వీట్ ఆల్మండ్ ఆయిల్‌ను కేవలం వంటల్లోనే కాక సలాడ్స్, స్మూతీలపై చల్లి కూడా తీసుకోవచ్చు. ఇలా ఈ నూనెను తీసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# ప్రతిభావంతులకు గాలం.. అమెరికా కఠిన నిబంధనలతో నిపుణులను ఆకర్షిస్తున్న ఇతర దేశాలు

హెచ్1బీ వీసాపై అమెరికా కఠిన నిబంధనలతో నిపుణులను ఆకర్షించేందుకు ఇతర దేశాల యత్నాలు

నిపుణులకు వీసా ఫీజుల రద్దుకు బ్రిటన్ సర్కారు యోచన

హెచ్1బీ తరహాలో కే వీసా ప్రకటించిన చైనా ప్రభుత్వం




విదేశీ ప్రతిభావంతులకు ఇచ్చే హెచ్-1బీ వీసా ఫీజును అనూహ్యంగా లక్ష డాలర్లకు పెంచి ప్రతిభావంతులైన ఉద్యోగుల రాకకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బ్రేక్ వేసిన వేళ.. అలాంటి ప్రతిభావంతులను ఒడిసిపట్టడానికి ఇతర దేశాలు సన్నద్ధమవుతున్నాయి. నిపుణులను తమ దేశానికి ఆకర్షించేందుకు ప్రయత్నాలు ప్రారంభించాయి. అమెరికా హెచ్1బీ తరహాలో చైనా కే వీసాను ప్రకటించింది. బ్రిటన్ కూడా ప్రతిభావంతులకు వీసా ఫీజును రద్దు చేయాలని నిర్ణయించింది. మరో భారత్ కూడా నిపుణులైన ప్రవాసీయులను తిరిగి స్వదేశానికి ఆహ్వానిస్తున్నది.

**కే-వీసా ప్రకటించిన చైనా**

తన ఇమిగ్రేషన్ రూల్స్‌లో చైనా స్టేట్ కౌన్సిల్ భారీ మార్పులు చేసి కొత్తగా కే-వీసాను ప్రకటించింది. సైన్స్, టెక్నాలజీ, ఇతర స్టెమ్ రంగాల్లోని యువ విదేశీ ప్రతిభావంతులను ఆకర్షించడమే లక్ష్యంగా దీనిని ప్రకటించింది. ఈ కే-వీసాను చాలా సులభంగా పొందవచ్చునని తెలిపింది. దీనికి స్థానిక కంపెనీల స్పాన్సర్ షిప్ అవసరం ఉండదు.

**నిపుణులకు బ్రిటన్ స్వాగతం**

మొన్నటి వరకు వలస ఉద్యోగులను ఎలా పంపాలా అని కిందామీద పడిన యూకే ప్రభుత్వం హఠాత్తుగా యూటర్న్ తీసుకుంది. నిపుణులను అందిపుచ్చుకోవడానికి బ్రిటన్ ముందడుగు వేస్తున్నది. విదేశీ నిపుణుల కోసం కొన్ని వీసా ఫీజులను రద్దు చేయాలని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ యోచిస్తున్నారని ఫైనాన్షియల్ టైమ్స్ వార్తా కథనాన్ని ప్రచురించింది. దేశ ఆర్థిక స్థాయిని పెంచే సైంటిస్టులు, విద్యావేత్తలు, డిజిటల్ నిపుణులను ఆకర్షించేందుకు అనుసరించాల్సిన విధానాలపై ఇప్పటికే స్టార్మర్ ఆధ్వర్యంలో 'గ్లోబల్ టాలెంట్ టాస్క్ ఫోర్స్' చురుకుగా పనిచేస్తున్నదని తెలిపింది. ప్రపంచంలోని టాప్ 5 యూనివర్సిటీల్లో చదివిన వారిని, వ్యక్తిగతంగా ప్రతిష్టాత్మక బహుమతులను గెల్చుకున్న వారికి వీసా ఫీజును సున్నాకు తగ్గించాలని వీరు యోచిస్తున్నారు. దేశ ఆర్థిక వృద్ధిని పెంచే ప్రయత్నంలో ప్రపంచంలోని అత్యుత్తమ శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, డిజిటల్ నిపుణులను ఆకర్షించే ఆలోచనలపై పనిచేస్తోందని, నెంబర్ 10 డౌన్‌టౌన్ స్ట్రీట్‌లో, ట్రెజరీ లోపల జరిగిన చర్చలపై వివరించిన వ్యక్తులను ఉటంకిస్తూ నివేదిక పేర్కొంది. 'విదేశాల్లో పనిచేస్తున్న భారతీయులు స్వదేశానికి రావాలి' విదేశాల్లో పనిచేస్తున్న భారతీయులు స్వదేశానికి రావాలంటూ పీఎంవో కార్యాలయం ముఖ్య అధికారి డాక్టర్ పీకే మిశ్రా పిలుపునిచ్చారు. 'కెపాసిటీ బిల్డింగ్ కమిషన్'లో భాగంగా ప్రతిభావంతులైన ప్రవాస భారతీయులను భారత్‌కు తీసుకొచ్చేందుకు కేంద్రం ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు.

**హెచ్-1బీ ఫీజు పెంపు నుంచి డాక్టర్లకు మినహాయింపు?**

**వైట్ హౌస్ ప్రతినిధి అంచనా**

ట్రంప్ ప్రభుత్వం తాజాగా పెంచిన హెచ్-1బీ వీసా ఫీజు నుంచి డాక్టర్లకు మినహాయింపు ఇచ్చే అవకాశం ఉన్నట్లు వైట్ హౌస్ సోమవారం వెల్లడించింది. గ్రామీణ అమెరికాలో ఇప్పటికే ఉన్న డాక్టర్ల కొరతను దృష్టిలో ఉంచుకుని దిగ్గజ వైద్య సంస్థలు వ్యక్తం చేసిన ఆందోళనను పురస్కరించుకుని ట్రంప్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోనున్నట్లు వైట్ హౌస్ అధికార ప్రతినిధి టేలర్ రోజెర్స్ బ్లూమ్‌బర్గ్ న్యూస్‌కి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవకులకు తీవ్ర కొరత ఉన్న కారణంగా దవాఖానలకు డాక్టర్ల నియామకాల కోసం హెచ్-1బీ ప్రోగ్రామ్ అత్యంత కీలకంగా మారింది. పెద్ద దవాఖానలు డాక్టర్లను, హెచ్-1బీ ప్రోగ్రామ్ ద్వారా స్పాన్సర్ చేస్తుంటాయి. తమ వైద్య శ్రామిక శక్తిలో అంతర్జాతీయ మెడికల్ గ్రాడ్యుయేట్లు కీలక భాగస్వాములని అమెరికన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు బాబీ తెలిపారు. డాక్టర్ల కొరత ఉన్నట్లు గుర్తించిన ప్రదేశాలలో 7.6 కోట్ల మందికి పైగా అమెరికన్ పౌరులు నివసిస్తున్నట్లు సమాచారం.

# ఈ సీజన్‌లో హెర్బల్ టీలను తాగడం మరిచిపోకండి.. ఇవి చేసే మేలు అంతా ఇంతా కాదు..



వర్షాకాలంలో సహజంగానే అందరికీ అనేక రకాల అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ దగ్గు, జలుబు, జ్వరం వంటి రోగాల బారిన పడుతుంటారు. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఈ వ్యాధులు త్వరగా అటాక్ అవుతుంటాయి. పైగా వారికి ఇవి ఒక పట్టాన తగ్గవు. కనుక రోగ నిరోధక శక్తిని పెంచుకోవాల్సిన అవసరం ఉంది. అందుకు గాను పలు హెర్బల్ టీలు మనకు ఎంతగానో ఉపయోగపడతాయి. వర్షాకాలంలో హెర్బల్ టీలను సేవించడం వల్ల ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఆయుర్వేద ప్రకారం ఈ టీ లు మనకు ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయి. జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తాయి. నీరు, గాలి, ఆహారం కాలుష్యం వల్ల వచ్చే ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. అలాగే బద్దకం నుంచి బయట పడవచ్చు. యాక్టివ్‌గా మారుతారు. ఉత్సాహంగా ఉంటారు. ఇక అందుకు ఏయే హెర్బల్ టీలు ఎలా పనిచేస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం.

ఏయే టీలను తాగాలంటే..

అల్లం, తులసి చాలా మంది ఇళ్లలో ఉంటాయి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. చిన్న అల్లం ముక్కను, కొన్ని తులసి ఆకులను కొన్ని నీళ్లలో వేసి మరిగించి వడకట్టి ఆ నీళ్లను గోరు వెచ్చగా ఉండగా తాగేయాలి. రుచి కోసం అందులో అవసరం అనుకుంటే కాస్త నిమ్మరసం, తేనెను కలపవచ్చు. పసుపు టీ కూడా మనకు ఎంతో మేలు చేస్తుంది. కొన్ని నీటిలో కొద్దిగా పసుపు, తురిమిన అల్లం, నల్ల మిరియాల పొడి వేసి బాగా మరిగించి అనంతరం ఆ నీళ్లను వడకట్టి గోరు వెచ్చగా ఉండగానే తాగేయాలి. అలాగే వాము గింజలు, సోంపు గింజలను నీటిలో వేసి మరిగించి తాగుతున్నా ఉపయోగం ఉంటుంది. లెమన్ గ్రాస్, కొన్ని పుదీనా ఆకులను నీటిలో వేసి మరిగించి తాగవచ్చు. దాల్చిన చెక్క పొడి లేదా ముక్కలను నీటిలో వేసి మరిగించి తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇలా పలు రకాల హెర్బల్ టీలను మీరు మీ ఇంట్లోనే తయారు చేసి తాగవచ్చు. వీటితో అనేక లాభాలను పొందవచ్చు.

రోగ నిరోధక వ్యవస్థకు..

హెర్బల్ టీలను ఇంట్లో తయారు చేసి తాగడం వల్ల శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. దగ్గు, జలుబు, జ్వరం నుంచి ఉపశమనం లభిస్తుంది. అల్లం, తులసి, పసుపు వంటి పదార్థాల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీ మైక్రోబియల్ గుణాలను కలిగి ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మార్చి ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. హెర్బల్ టీలను సేవించడం వల్ల మెటబాలిజం మెరుగు పడుతుంది. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. దీని వల్ల అజీర్తి తగ్గుతుంది. అల్లం, పుదీనా, వాము, సోంపు గింజల్లో ఉండే సమ్మేళనాలు కార్మినేటివ్ గుణాలను కలిగి ఉంటాయి. కనుక జీర్ణ సమస్యలను తగ్గిస్తాయి. గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు తగ్గిపోతాయి. ఆకలి పెరుగుతుంది. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది.

కీళ్ల నొప్పులు, వాపులకు..

హెర్బల్ టీలను సేవించడం వల్ల కీళ్ల నొప్పులు, వాపులు, ఒళ్లు నొప్పుల నుంచి బయట పడవచ్చు. శరీరంలోని వాపులు తగ్గిపోతాయి. పసుపు, అల్లం, దాల్చిన చెక్కలలో శక్తివంతమైన యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి ఒళ్లు నొప్పులను తగ్గించి వాపుల నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. హెర్బల్ టీలను సేవిస్తుంటే శరీరం డిటాక్స్ అవుతుంది. శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. ముఖ్యంగా కిడ్నీలు, లివర్ క్లీన్ అయి ఆరోగ్యంగా ఉంటాయి. ఇందుకు లెమన్ గ్రాస్ టీ చక్కగా పనిచేస్తుంది. దీన్ని సేవిస్తుంటే లివర్, కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. హెర్బల్ టీలను సేవించడం వల్ల ఒత్తిడి, ఆందోళ సైతం తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. దీంతో రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. ఇలా వర్షాకాలంలో హెర్బల్ టీలను సేవించడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## AI సాయంతో యూట్యూబ్ ఛానెల్.. ఈ ఒక్క ట్రిక్‌తో రాత్రికి రాత్రే లక్షల్లో వ్యూస్.. భారీ ఆదాయం!




తక్కువ శ్రమతో ఎక్కువ ఫలితాన్ని ఇచ్చే ఈ వ్యూహం ఇప్పుడు కంటెంట్ క్రియేటర్లకు వరంగా మారింది. సరైన ఐడియా మరియు ూ× టూల్స్ ఉంటే ఎవరైనా యూట్యూబ్‌లో సక్సెస్ సాధించవచ్చు. మీరు కూడా మీ యూట్యూబ్ ప్రయాణాన్ని వేగవంతం చేయాలనుకుంటే..ప్రస్తుతం యూట్యూబ్‌లో ఒక కొత్త ట్రెండ్ ప్రకంపనలు సృష్టిస్తోంది. ముఖ్యంగా ముఖం చూపించాల్సిన అవసరం లేని ఛానెల్స్ విపరీతమైన ఆదరణ పొందుతున్నాయి. మీరు సోషల్ మీడియాలో స్క్రోల్ చేస్తున్నప్పుడు చిన్న చిన్న కార్టూన్ వీడియోలను చూసే ఉంటారు. చాలా సరళంగా ఉండే ఈ వీడియోలు లక్షల్లో వ్యూస్ సాధిస్తున్నాయి. దీనికి ఒక గొప్ప ఉదాహరణ 'హఈశ్రీవ మీథీస్త్రశీ హ్శీతీఱవం' అనే ఛానెల్. కేవలం కొన్ని వీడియోలతోనే ఈ ఛానెల్ లక్షల మంది సబ్‌స్క్రైబర్లను సంపాదించుకుంది. ఇది అదృష్టం కాదు, ఒక స్మార్ట్ ప్లాన్.

ఈ వీడియోల వెనుక ఉన్న అసలు రహస్యం ఏమిటి?

ఈ రకమైన వీడియోల సక్సెస్‌కు ప్రధాన కారణం వాటి సరళత. ఇందులో భారీ ఎడిటింగ్ లేదా సంక్లిష్టమైన కథలు ఉండవు. ఒకే రకమైన పాత్రలు (Characters) ప్రతి వీడియోలోనూ కనిపిస్తాయి. ప్రేక్షకులు ఒకే పాత్రను పదే పదే చూసినప్పుడు వారికి ఆ పాత్రతో ఒక అనుబంధం ఏర్పడుతుంది. అదే వారిని వీడియోపై క్లిక్ చేసేలా, చివరి వరకు చూసేలా ప్రేరేపిస్తుంది. వీడియోలు వైరల్ అవ్వడం మొదలైనప్పుడు డబ్బు సంపాదించడానికి మార్గాలు వాటంతట అవే తెరుచుకుంటాయి. యూట్యూబ్ ప్రకటనలు, షార్ట్స్ నుండి వచ్చే ఆదాయం, బ్రాండ్ డీల్స్ వంటి అనేక అవకాశాలు లభిస్తాయి. ఏఐ (AI) కంటెంట్‌ను వేగంగా రూపొందించడానికి వీలు కల్పిస్తుంది. దీనివల్ల క్రియేటర్లు అలసట లేకుండా నిలకడగా వీడియోలను అప్‌లోడ్ చేస్తూ, తమ ఎదుగుదలను కొనసాగించగలుగుతారు.

AI పాత్ర, 'హయిఱఅఅ.ఖఱ' వంటి టూల్స్: ఈ కంటెంట్ క్రియేషన్ ప్రక్రియలో ఇప్పుడు AI (Artificial Intelligence) కీలక పాత్ర పోషిస్తోంది. ంయిఱఅఅ.ఖఱ వంటి టూల్స్ సహాయంతో ఇప్పుడు వీడియోలు చేయడం చాలా సులభం అయిపోయింది.

స్క్రిప్ట్, విజువల్స్: మీరు కేవలం ఒక చిన్న ఐడియా ఇస్తే చాలు AI స్వయంగా స్క్రిప్ట్ రాసి, సన్నివేశాలను సృష్టించి, పూర్తి వీడియోను సిద్ధం చేస్తుంది.

కన్సిస్టెన్సీ: సాధారణంగా ప్రతి వీడియోలో పాత్రలు ఒకేలా ఉండటం మాన్యువల్‌గా కష్టం. కానీ ూ× సహాయంతో పాత్రల రూపురేఖలు మారకుండా నిలకడగా ఉంచవచ్చు.

సంపాదన మార్గాలు:

వీడియోలు వైరల్ అవ్వడం మొదలవగానే ఆదాయానికి అనేక మార్గాలు తెరుచుకుంటాయి: వీడియోల మధ్య వచ్చే ప్రకటనల ద్వారా ఆదాయం. షార్ట్స్ ద్వారా వచ్చే రెవెన్యూ. కంపెనీల నుండి వచ్చే ప్రచార ఒప్పందాలు. తక్కువ శ్రమతో ఎక్కువ ఫలితాన్ని ఇచ్చే ఈ వ్యూహం ఇప్పుడు కంటెంట్ క్రియేటర్లకు వరంగా మారింది. సరైన ఐడియా మరియు AI టూల్స్ ఉంటే ఎవరైనా యూట్యూబ్‌లో సక్సెస్ సాధించవచ్చు. మీరు కూడా మీ యూట్యూబ్ ప్రయాణాన్ని వేగవంతం చేయాలనుకుంటే, ఈ AI ట్రిక్ ఒక 'గేమ్ ఛేంజర్' కాబోతోంది.

## ఇరాన్‌లో కిలో బియ్యం మరీ ఇంత రేటా..? ధర ఎంతో తెలిస్తే కళ్లు బైర్లు కమ్మాల్సిందే



పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు ఇరాన్ సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నాయి. యుద్ధ భయం ఒకవైపు వెంటాడుతుంటే, మరోవైపు దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. ఆర్థిక ఆంక్షలు, అంతర్గత సంక్షోభాల మధ్య ఇరాన్ కరెన్సీ విలువ దారుణంగా పడిపోవడంతో, సామాన్యులు ఒక పూట భోజనం.. ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో, ఇరాన్ మార్కెట్లు అతలాకుతలం అవుతున్నాయి. అంతర్జాతీయ ఆంక్షల వల్ల ఇప్పటికే బలహీనపడిన ఇరాన్ ఆర్థిక వ్యవస్థ, తాజా యుద్ధ పరిణామాలతో మరింత దిగజారింది. స్థానిక కరెన్సీ 'రియాల్' విలువ పతనం కావడంతో ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిపోయింది. దీనివల్ల సామాన్య పౌరులు తమ ప్రాథమిక అవసరాలను తీర్చుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారు. అక్కడి మార్కెట్లలో నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యులకు అందనంత ఎత్తుకు చేరుకున్నాయి. తాజా గణాంకాల ప్రకారం..

**బియ్యం:** అక్కడ ఒక కిలో బియ్యం ధర భారతీయ కరెన్సీలో సుమారు రూ. 600 నుంచి రూ. 800 వరకు పలుకుతోంది.

**మాంసం:** మాంసం ధరలు కిలోకు రూ. 4000 దాటిపోయాయి, ఇది మధ్యతరగతి కుటుంబాలకు తీరని భారంగా మారింది.

**ఇతర వస్తువులు:** పాలు, గుడ్లు, కూరగాయల ధరలు కూడా గత కొన్ని వారాల్లో రెట్టింపు అయ్యాయి. హోటళ్లు, తినుబండారాల కేంద్రాల్లో ధరలు పెరగడంతో జనం బయట తినడమే మానేస్తున్నారు. ధరల పెరుగుదల వల్ల ఇరాన్ ప్రజల కొనుగోలు శక్తి గణనీయంగా తగ్గింది. ప్రజలు తమ పొదుపు మొత్తాన్ని కేవలం ఆహారం కోసమే ఖర్చు చేయాల్సి వస్తోంది. నిరుద్యోగం పెరగడం, జీతాలు పెరగకపోవడం, ధరలు ఆకాశాన్ని తాకడంతో మధ్యతరగతి ప్రజలు పేదరికంలోకి జారుకుంటున్నారు. యుద్ధం వల్ల ప్రజలు వస్తువులను నిల్వ చేసుకోవడం కూడా కొరతకు, తద్వారా ధరల పెరుగుదలకు కారణమవుతోంది. కాగా, యుద్ధం ఏ దేశానికైనా విధ్వంసాన్నే మిగుల్చుతుంది అనడానికి ఇరాన్ ప్రస్తుత పరిస్థితి ఒక నిదర్శనం. ఆయుధాల మోత కన్నా ఆకలి కేకలు అక్కడ భయంకరంగా వినిపిస్తున్నాయి.

## ప్రపంచ కుబేరుల జాబితాలో అంబానీ ఏ స్థానంలో ఉన్నారో తెలుసా..? ఆయన సంపద ఎంత?



స్టాక్ మార్కెట్‌లో షేర్ల ధరలు మారిన ప్రతిసారీ అంబానీ ఆస్తి విలువ, ర్యాంకింగ్‌లో మార్పులు సహజం. అయితే, భారతీయ కుబేరుల జాబితాలో మాత్రం ఆయన సుదీర్ఘ కాలంగా అగ్రస్థానంలోనే కొనసాగుతున్నారు. రిలయన్స్‌ను ఆయన తండ్రి ధీరూభాయ్ అంబానీ 1966లో ఒక చిన్న వస్త్ర వ్యాపారంగా ప్రారంభించారు.. భారతదేశంలోని బిలియనీర్ల విషయానికి వస్తే మనకు మొదటగా గుర్తొచ్చే పేరు రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్, డైరెక్టర్ అయిన ముఖేష్ అంబానీ. భారతదేశంలో సంపద విషయంలో ఆయనకు సాటిలేరు. కానీ ప్రపంచవ్యాప్తంగా ముఖేష్ అంబానీ ఏ స్థానంలో ఉన్నారో మీకు తెలుసా? ప్రస్తుత (ఏప్రిల్ 2026) గణాంకాల ప్రకారం.. ముఖేష్ అంబానీ ప్రపంచ ధనవంతుల జాబితాలో తన స్థానాన్ని పదిలం చేసుకున్నారు. మార్కెట్ ఒడిదుడుకుల వల్ల ఆయన ర్యాంకింగ్ మారుతూ ఉన్నప్పటికీ, తాజాగా ఆయన 20వ స్థానంలో కొనసాగుతున్నారు.

**ఫోర్బ్స్ రియల్ టైమ్ జాబితా ప్రకారం..**

మొత్తం ఆస్తి విలువ: సుమారు ఎ99.7 బిలియన్ల నుండి ఎ100 బిలియన్లు (భారతీయ కరెన్సీలో సుమారు రూ.9.8 లక్షల కోట్లు).

ఆసియాలో స్థానం: ముఖేష్ అంబానీ ఇప్పటికీ భారతదేశం, ఆసియాలోనే అత్యంత ధనవంతుడిగా మొదటి స్థానంలో కొనసాగుతున్నారు.

వ్యాపార సామ్రాజ్యం: అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ దాదాపు ఎ125 బిలియన్ల వార్షిక ఆదాయాన్ని కలిగి ఉంది.

# పల్సర్ లవర్స్‌కు గుడ్ న్యూస్.. మళ్ళీ వచ్చేసిన 'లెజెండ్'.. కొత్త ఫీచర్లు, తక్కువ ధరతో బజాజ్ పల్సర్ లాంచ్!



ప్రయాణికుల భద్రత, సౌకర్యం కోసం అత్యుత్తమ హార్డ్‌వేర్‌ను బజాజ్ అందించింది. ముందు వైపు టెలిస్కోపిక్ ఫోర్క్స్, వెనుక వైపు ట్విన్ రియర్ షాక్ అబ్జార్బర్స్ ఉన్నాయి. ముందు 280 ఎఎ డిస్క్, వెనుక 230 ఎఎ డిస్క్ బ్రేక్స్ అమర్చారు.. భారతీయ రోడ్లపై 'స్పోర్ట్స్ బైక్' అంటే అందరికీ గుర్తొచ్చే పేరు బజాజ్ పల్సర్. పల్సర్ బ్రాండ్ ప్రారంభమై 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని, బజాజ్ ఆటో తన ఐకానిక్ మోడల్ పల్సర్ 180ని సరికొత్త హంగులతో మళ్లీ మార్కెట్లోకి విడుదల చేసింది. సుమారు మూడేళ్ల విరామం తర్వాత ఈ లెజెండరీ బైక్ రీ-ఎంట్రీ ఇవ్వడం విశేషం. కొత్త 2026 బజాజ్ పల్సర్ 180 ధరను కంపెనీ రూ.1.22 లక్షలు (ఎక్స్-షోరూమ్) గా నిర్ణయించింది. ఇది పల్సర్ 150, పల్సర్ 220ఖీ మోడళ్ల మధ్యలో నిలుస్తుంది. ఇది సింగిల్ వేరియంట్‌లో లభిస్తుంది.

**స్టైలిష్ డిజైన్, కొత్త ఫీచర్లు:**

పల్సర్ 180 తన పాత మజిల్ లుక్‌ను అలాగే ఉంచుకున్నప్పటికీ, నేటి కాలానికి తగ్గట్టుగా కొన్ని ఆధునిక మార్పులు చేసింది. ఇప్పుడు ఇందులో కొత్త LED హెడ్‌ల్యాంప్, ూజుణ ఇండికేటర్లు ఉన్నాయి. బ్లూటూత్ కనెక్టివిటీ కలిగిన సరికొత్త డిజిటల్ ఎల్‌సీడీ కన్సోల్‌ను ఏర్పాటు చేశారు. దీని ద్వారా మీరు కాల్స్, మెసేజ్ అలర్ట్స్ పొందవచ్చు. ఇక కలర్ ఆప్షన్స్ విషయానికొస్తే ఇది ఐదు ఆకర్షణీయమైన రంగుల్లో లభిస్తుంది. బ్లాక్-బ్లూ, బ్లాక్-గోల్డ్, బ్లాక్-గ్రే, బ్లాక్-రెడ్, వైట్.ఇంజిన్ సామర్థ్యం (Engine Specs): ఈ బైక్‌లో శక్తివంతమైన 178.6ఎఎ, సింగిల్ సిలిండర్, ఎయిర్-కూల్డ్ ఇంజిన్‌ను వాడారు. 8,500 తీజూఎ వద్ద 17 ఎష్ట్రజూ శక్తిని విడుదల చేస్తుంది. 6,500 తీజూఎ వద్ద 15 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. గేర్ బాక్స్ విషయానికొస్తే ఇది 5-స్పీడ్ గేర్ బాక్స్‌తో వస్తుంది.

**హార్డ్‌వేర్, బ్రేకింగ్:**

ప్రయాణికుల భద్రత, సౌకర్యం కోసం అత్యుత్తమ హార్డ్‌వేర్‌ను బజాజ్ అందించింది. ముందు వైపు టెలిస్కోపిక్ ఫోర్క్స్, వెనుక వైపు ట్విన్ రియర్ షాక్ అబ్జార్బర్స్ ఉన్నాయి. ముందు 280 ఎఎ డిస్క్, వెనుక 230 ఎఎ డిస్క్ బ్రేక్స్ అమర్చారు. 17-ఇంచ్ అల్లాయ్ వీల్స్‌పై ఈ బైక్ నడుస్తుంది. ఇక బరువు, కెపాసిటీ విషయంలో బైక్ బరువు 156 కిలోలు. ఇందులో 15 లీటర్ల భారీ ఫ్యూయల్ ట్యాంక్ ఉంది. ఇది లాంగ్ రైడ్స్‌కు చాలా ఉపయోగకరంగా ఉంటుందని కంపెనీ చెబుతోంది.

# అత్యధిక బంగారం ఏ దేశం వద్ద ఉంది? భారత్ ఏ స్థానంలో? టాప్ -5 దేశాలు ఇవే!



అత్యధిక బంగారం ఏ దేశం వద్ద ఉంది. ప్రపంచంలో ఏ దేశంలో అత్యధిక బంగారం ఉందో మీకు తెలుసా? బంగారం విషయంలో భారతదేశం ఏ స్థానంలో ఉంది. ఎన్ని టన్నుల బంగారాన్ని కలిగి ఉంది? పూర్తి వివరాలు తెలుసుకుందాం.. అవసరమైనప్పుడు బంగారం ఒక ఆశాకిరణం. అది కుటుంబమైనా, దేశమైనా, ప్రతి ఒక్కరూ బంగారం కొనడానికి ఆసక్తి చూపుతారు. కానీ ప్రపంచంలో ఏ దేశంలో అత్యధిక బంగారం ఉందో మీకు తెలుసా? భారతదేశంలో ఎంత బంగారం ఉంది? చైనాలో ఎంత బంగారం ఉంది? పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలో ఎంత బంగారం ఉంది? మరి గత కొన్ని నెలల్లో ఏ దేశం అత్యధికంగా బంగారం కొనుగోలు చేసింది? ఆసక్తికర విషయాలు తెలుసుకుందాం.. ప్రపంచ బంగారు నిల్వలు ఒక దేశ ఆర్థిక బలాన్ని ప్రతిబింబిస్తాయి. 2026 గణాంకాల ప్రకారం.. కొన్ని దేశాలు ద్రవ్యోల్బణం, భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నుండి రక్షించుకోవడానికి తమ బంగారు నిల్వలను గణనీయంగా పెంచుకున్నాయి.

**భారతదేశంలో టాప్ ఎలక్ట్రిక్ స్కూటర్లు.. బెస్ట్ మైలేజీ..!**

అమెరికా వద్ద అత్యధిక బంగారం: ఇప్పుడు ప్రపంచంలో ఏ దేశం వద్ద అత్యధిక బంగారం ఉందో తెలుసుకుందాం. ప్రపంచంలోనే అతిపెద్దదైన 8,133 టన్నుల బంగారు నిల్వలు యునైటెడ్ స్టేట్స్ వద్ద ఉన్నాయి. ఈ నిల్వ ప్రధానంగా ఫోర్ట్ నాక్స్‌లో ఉంది.

**యూరప్‌లో జర్మనీ :** సుమారు 3,350 టన్నుల బంగారు నిల్వలతో రెండవ అతిపెద్ద దేశంగా నిలిచింది జర్మనీ. 2,452 టన్నులతో ఇటలీ మూడవ స్థానంలో ఉంది. ఫ్రాన్స్‌లో సుమారు 2,437 టన్నుల బంగారం ఉంది. చైనా కూడా భారీ పరిమాణంలో బంగారాన్ని కొనుగోలు: బంగారు నిల్వలలో రష్యా ఐదవ స్థానంలో ఉంది. ప్రస్తుతం, రష్యా వద్ద సుమారు 2,330 టన్నుల బంగారం ఉంది. దీని అర్థం చైనా ఇంకా మొదటి 5 దేశాలలో లేదని. అయితే, గత కొన్ని సంవత్సరాలుగా చైనా తన బంగారు నిల్వలను క్రమంగా పెంచుకుంటూ వస్తోంది. ప్రస్తుతం చైనా వద్ద సుమారు 2,313.5 టన్నుల బంగారం ఉంది. గత 17 నెలలుగా చైనా తన నిల్వలను స్థిరంగా పెంచుకుంటూ వస్తోంది. చైనా ఇదే వేగంతో కొనుగోలు కొనసాగిస్తే, అది త్వరలోనే మొదటి 5 దేశాలలో చేరవచ్చు. 2026లో భారతదేశపు బంగారు: నిల్వలు కొత్త శిఖరాలను చేరుకుంటాయని అంచనా. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వద్ద సుమారు 880 టన్నుల బంగారం ఉంది. తన విదేశీ మారక నిల్వలను వైవిధ్యపరచుకోవడానికి భారతదేశం నిరంతరం బంగారాన్ని కొనుగోలు చేస్తోంది. ప్రభుత్వ స్థాయిలో మాత్రమే కాకుండా ప్రైవేట్ రంగంలో కూడా, ప్రపంచంలోనే బంగారాన్ని అత్యధికంగా వినియోగించే దేశాలలో భారతదేశం ఒకటి. భారతదేశం కూడా భారీగా బంగారం కొనుగోలు చేస్తోంది: వాస్తవానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తన కొనుగోళ్లను వేగవంతం చేసింది. 2026 ఫిబ్రవరిలో భారతదేశం సుమారు 18 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. అమెరికా డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి, తన పోర్ట్‌ఫోలియోను కాపాడుకోవడానికి భారతదేశం గత కొన్ని నెలలుగా నిరంతరం బంగారాన్ని కొనుగోలు చేస్తోంది. భారతదేశం, చైనా, రష్యా వంటి దేశాలు డాలర్ ప్రభావాన్ని తగ్గించడానికి బంగారాన్ని ఒక ఆచరణీయమైన ప్రత్యామ్నాయంగా చూస్తున్నాయి. పాకిస్తాన్ వద్ద ఇంతే బంగారం ఉంది: పాకిస్తాన్ వద్ద చాలా పరిమితమైన బంగారు నిల్వలు ఉన్నాయి. ఆ దేశం ఇప్పటికే తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. ప్రస్తుతం, పాకిస్తాన్ వద్ద సుమారు 64.77 టన్నుల బంగారం ఉంది. ఇది భారతదేశం కంటే గణనీయంగా తక్కువ. బంగ్లాదేశ్ వద్ద కేవలం సుమారు 14.28 టన్నుల బంగారం మాత్రమే ఉంది. బంగారం కొనుగోళ్లలో పోలాండ్ అగ్రస్థానం: 2026 (ఫిబ్రవరి-మార్చి 2026) ప్రాథమిక సమాచారం ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోలు చేయడానికి పోటీ పడుతున్నాయి. గత ఒకటి రెండు నెలల్లో అత్యధికంగా బంగారం కొనుగోలు చేసిన దేశాల జాబితాలో పోలాండ్ అగ్రస్థానంలో ఉంది. ఫిబ్రవరి 2026లో పోలాండ్ కేంద్ర బ్యాంకు ఒక్కటే 20 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. పోలాండ్ తన మొత్తం విదేశీ మారక నిల్వల్లో 20 శాతాన్ని బంగారంగా మార్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ఉజ్బెకిస్తాన్: ఫిబ్రవరి-మార్చి నెలల్లో తన నిల్వలకు దాదాపు 8 టన్నుల బంగారాన్ని జమ చేసింది. ఇది వరుసగా ఐదు నెలలుగా నికర బంగారు కొనుగోలుదారుగా ఉంది. కజకిస్తాన్ కూడా ఇటీవల తన కార్యకలాపాలను పెంచుకుని, గత నెలలో దాదాపు 8 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది.

# సెకండ్ హ్యాండ్ ఏసీ కొంటున్నారా? అయితే ఈ 8 విషయాలను అస్సలు మర్చిపోవద్దు!



ఏసీ కొనడం అంటే కొంత ఖర్చుతో కూడుకున్నది. సమ్మర్ వచ్చిందంటే చాలు చాలా మంది ఏసీలు కొనుగోలు చేస్తుంటారు. అయితే కొత్త ఏసీని కొనలేని వారు సెకండ్ హ్యాండ్ ఏసీల వైపు మొగ్గు చూపుతుంటారు. అయితే సెకండ్ హ్యాండ్ ఏసీ కొంటున్నారా? అయితే ఈ 8 విషయాలను అస్సలు మర్చిపోవద్దు.. వేసవి కాలంలో ఏసీ కొందామనుకుంటే బడ్జెట్ అడ్డంకిగా ఉందా? అందుకే చాలామంది సెకండ్ హ్యాండ్ ఏసీల వైపు మొగ్గు చూపుతుంటారు. అయితే తక్కువ ధరకు వస్తోంది కదా అని కళ్ళు మూసుకుని కొంటే, తర్వాత రిపేర్ల కోసం వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది. టెక్ నిపుణుల ప్రకారం..పాత ఏసీ కొనే ముందు మీరు తప్పనిసరిగా తనిఖీ చేయవలసిన 8 ముఖ్యమైన టిప్స్ ఇవే.

### 1. ఏసీ వయస్సును తనిఖీ చేయండి

ఏసీ ఎంత పాతదో తెలుసుకోవడం చాలా ముఖ్యం. సాధారణంగా 5-7 ఏళ్ల కంటే ఎక్కువ కాలం వాడిన ఏసీలను కొనకపోవడమే మంచిదంటున్నారు టెక్ నిపుణులు.. ఏసీ పాతబడే కొద్దీ దాని పనితీరు తగ్గుతుంది. అలాగే విద్యుత్ వినియోగం పెరుగుతుంది.

### 2. కూలింగ్ కాయిల్స్ పరిశీలన

ఇండోర్ యూనిట్‌లోని కూలింగ్ కాయిల్స్‌ను జాగ్రత్తగా గమనించండి. కాయిల్స్‌పై తుప్పు (జశీతీతీశీంఱశీఅ) లేదా గ్యాస్ లీకేజీ ఆనవాళ్లు ఉన్నాయేమో చూడండి. కాయిల్స్ నీలం లేదా రాగి రంగులో శుభ్రంగా ఉంటేనే అది మంచి స్థితిలో ఉన్నట్లు లెక్క.

### 3. కంప్రెసర్ కండిషన్

ఏసీకి కంప్రెసర్ గుండెకాయ వంటిది. ఏసీ ఆన్ చేసినప్పుడు కంప్రెసర్ నుండి అసాధారణమైన శబ్దాలు రాకూడదు. ఒకవేళ కంప్రెసర్ లోపభూయిష్టంగా ఉంటే, దానిని మార్చడం చాలా ఖర్చుతో కూడుకున్న పని.

### 4. గ్యాస్ లీకేజీ ఉందేమో చూడండి

గ్యాస్ తక్కువగా ఉంటే ఏసీ సరిగ్గా చల్లబరచదు. పైపుల దగ్గర నూనె మరకలు ఉంటే అక్కడ గ్యాస్ లీక్ అవుతోందని అర్థం. కొనే ముందే గ్యాస్ లెవల్స్ ఎలా ఉన్నాయో టెక్నీషియన్‌తో తనిఖీ చేయించడం ఉత్తమం.

### 5. ఇన్వర్టర్ జం నాన్-ఇన్వర్టర్

మీరు ఏసీని ఎక్కువ గంటలు వాడాలనుకుంటే 'ఇన్వర్టర్ ఏసీ'ని ఎంచుకోండి. ఇవి పాత మోడల్ నాన్-ఇన్వర్టర్ ఏసీల కంటే తక్కువ విద్యుత్తును వినియోగిస్తాయి. మీ కరెంటు బిల్లు ఆదా అవ్వడానికి ఇది చాలా ముఖ్యం.

6. వైరింగ్, ప్లగ్స్

ఏసీ లోపల వైరింగ్ ఎక్కడైనా కాలిపోయిందా లేదా ఎలుకలు కొరికేశాయా అని చూడండి. సరిగ్గా లేని వైరింగ్ వల్ల షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉంటుంది.

### 7. నాయిస్ లెవల్స్

ఏసీని కనీసం 15-20 నిమిషాల పాటు ఆన్ చేసి ఉంచండి. ఇండోర్ లేదా అవుట్‌డోర్ యూనిట్ నుండి విపరీతమైన వైబ్రేషన్ లేదా శబ్దం వస్తుంటే, ఫ్యాన్ మోటార్ లేదా కంప్రెసర్‌లో సమస్య ఉన్నట్లు గుర్తించాలి.

### 8. సర్వీస్ హిస్టరీ

వీలైతే ఆ ఏసీకి సంబంధించిన సర్వీస్ రికార్డులను అడగండి. రెగ్యులర్‌గా సర్వీసింగ్ చేయించిన ఏసీలు ఎక్కువ కాలం మన్నికగా పనిచేస్తాయి. చివరి సలహా: సెకండ్ హ్యాండ్ ఏసీని కొనేటప్పుడు మీకు నమ్మకమైన ఏసీ మెకానిక్‌ను వెంట తీసుకెళ్లడం అన్నిటికంటే ఉత్తమమైన మార్గం. వారు కేవలం ఒక లుక్ వేసి ఏసీ కండిషన్‌ను ఇట్టే చెప్పేయగలరు. ఇలా చేయడం వల్ల మీ డబ్బు వృథా కాకుండా ఉంటుంది.

# హుషారు 2
# : కొత్త హీరోతో పెద్ద రిస్క్ వర్కౌట్ అవుతుందా?



టాలీవుడ్‌లో చిన్న సినిమాగా విడుదలై ఊహించని విజయాన్ని అందుకున్న హుషారు మూవీ ఇప్పుడు సీక్వెల్‌తో మళ్లీ వార్తల్లోకి వచ్చింది. అప్పట్లో యూత్‌ఫుల్ కంటెంట్, ఫన్ ఎలిమెంట్స్‌తో బాక్సాఫీస్ వద్ద స్లీపర్ హిట్‌గా నిలిచిన ఈ సినిమా, ఇప్పుడు రెండో భాగంతో మరోసారి అదే మ్యాజిక్‌ను రిపీట్ చేస్తుందా అన్న చర్చ మొదలైంది. సాధారణంగా భారీ సినిమాలకే సీక్వెల్స్ రావడం చూస్తుంటాం. కానీ హుషారు లాంటి చిన్న సినిమా ఫ్రాంచైజ్‌గా మారడం టాలీవుడ్‌లో మారుతున్న ట్రెండ్‌ను ప్రతిబింబిస్తోంది. అయితే, మొదటి భాగం సక్సెస్‌ను సీక్వెల్ ఎంతవరకు క్యాష్ చేసుకుంటుందనేది ఇప్పుడు కీలక ప్రశ్నగా మారింది. హీరోగా అశోక్ గల్లా? ఇక ఈ సీక్వెల్ చుట్టూ ఎక్కువ చర్చకు దారితీసిన అంశం కాస్టింగ్. ఈ సీక్వెల్ కోసం ఒరిజినల్ కాస్ట్‌ను కొనసాగించకుండా, కొత్త హీరోగా అశోక్ గల్లాను తీసుకోవడం ఆసక్తికర నిర్ణయంగా మారింది. ఇప్పటికే హీరో మూవీతో డీసెంట్ డెబ్యూ అందుకున్న అశోక్ గల్లా, ఇంకా ఒక పెద్ద హిట్ కోసం ఎదురు చూస్తున్నాడు. ఈ నేపథ్యంలో హుషారు2 ఆయన కెరీర్‌లో టర్నింగ్ పాయింట్ అవుతుందా అన్న అంచనాలు పెరుగుతున్నాయి. ఒకవైపు ఫ్రెష్ ఫేస్‌తో ఫ్రాంచైజ్‌కు కొత్త ఎనర్జీ వచ్చే అవకాశం ఉండగా, మరోవైపు ఒరిజినల్ ఫీల్ మిస్ అవుతుందా అన్న సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ రిస్క్ ఫ్యాక్టర్ సినిమాపై మరింత హైప్‌ను పెంచుతోంది.

# పెయింటింగ్ చీరలో కాయాదు స్టన్నింగ్ లుక్స్



అస్సాం నుంచి వచ్చి సౌత్ ఇండియాను తన నటనతో పలుకరిస్తున్న యంగ్ బ్యూటీ కాయాదు లోహర్, తాజాగా షేర్ చేసిన ఫోటోలతో నెట్టింట మంటలు పుట్టిస్తోంది. షీర్ ఆర్గాంజా చీరలో, చేతితో గీసిన బొటానికల్ ప్రింట్స్ మెరుస్తుంటే, ఒక అందమైన పెయింటింగ్ లా కనిపిస్తున్న కాయాదును చూసి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఒకవైపు గ్లామర్ ఒలికిస్తూనే, మరోవైపు నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న కాయదు లేటెస్ట్ లుక్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఆ వివరాలు చూద్దాం.. అస్సాం నుంచి వెండితెరకు.. కాయాదు జర్నీ: తేజ్‌పూర్ కు చెందిన కాయాదు లోహర్, తన అందం మరియు అభినయంతో చాలా తక్కువ సమయంలోనే మల్టీ లాంగ్వేజ్ యాక్ట్రెస్‌గా పేరు తెచ్చుకుంది. 2021లో 'ముగిల్ పేట' అనే కన్నడ సినిమాతో కెరీర్ ప్రారంభించిన ఈమె, ఆ తర్వాత మలయాళ, మరాఠీ చిత్రాల్లో నటించి మెప్పించింది. ముఖ్యంగా 2025లో విడుదలైన 'డ్రాగన్' అనే తమిళ సినిమా ఆమె కెరీర్‌ను మలుపు తిప్పింది. ఈ సినిమా తెచ్చిన గుర్తింపుతో ఇప్పుడు సౌత్ ఇండియన్ సినిమా అంతా కాయదు వైపు చూస్తోంది. ాశ్రీంశీ =ము౹ - సాయి పల్లవి బాలీవుడ్ ఎంట్రీఁ ఏక్ దిన్ తో మ్యాజిక్ చేస్తుందా? హ్యాండ్ పెయింటెడ్ చీరలో అదిరిపోయే అందం: తాజాగా సోషల్ మీడియాలో కాయాదు పోస్ట్ చేసిన ఫోటోలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. రంగు రంగులతో కూడిన హ్యాండ్ పెయింటెడ్ బొటానికల్ ప్రింట్స్ ఉన్న షీర్ ఆర్గాంజా చీరలో ఆమె ఎంతో హుందాగా కనిపిస్తోంది. దీనికి కాంబినేషన్‌గా సేజ్ గ్రీన్ కలర్ బ్లౌజ్ ధరించి, మోడ్రన్ అండ్ ట్రెడిషనల్ లుక్‌ను పర్ఫెక్ట్‌గా మేనేజ్ చేసింది. మినిమల్ మేకప్ మరియు సింపుల్ హెయిర్ స్టైల్‌తో కాయాదు నిజంగా ఒక అందమైన కావ్యంలా ఉందంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. తెలుగు సినిమాల్లో బిజీ - వరుస ప్రాజెక్టులు: తెలుగు ప్రేక్షకులకు 'అల్లూరి' సినిమాతో పరిచయమైన కాయాదు, ఇప్పుడు టాలీవుడ్‌లో కూడా బిజీ అవుతోంది. ఇటీవల విశ్వక్ సేన్ సరసన 'ఫంకీ' అనే కామెడీ మూవీ తో మన ముందుకు వచ్చింది. ఇక నేచురల్ స్టార్ నాని నటిస్తున్న 'ది పారడైజ్' లో కూడా ఒక కీలక పాత్ర పోషిస్తోంది. అంతేకాకుండా, మలయాళంలో టొవినో థామస్ సరసన 'పల్లిచట్టంబి' వంటి క్రేజీ మూవీ లో నటిస్తుంది. నటనకు ఆస్కారమున్న వైవిధ్యమైన పాత్రలను ఎంచుకోవడమే ఆమె సక్సెస్ సీక్రెట్ అనిపిస్తోంది. ఒకప్పుడు మోడలింగ్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకున్న కాయదు, ఇప్పుడు సౌత్ ఇండియాలో బిజీయెస్ట్ నటిగా మారుతోంది. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, ప్రతి సినిమాలో తనకంటూ ఒక మార్క్ క్రియేట్ చేసుకుంటోంది. తాజాగా విడుదలైన ఫోటోలు చూస్తుంటే, ఆమె ఫ్యాషన్ సెన్స్ కూడా నెక్స్ట్ లెవల్‌లో ఉందని అర్థమవుతోంది. మరిన్ని వైవిధ్యమైన సినిమాలతో కాయదు బాక్సాఫీస్ వద్ద కూడా తన సత్తా చాటాలని ఆశిద్దాం.

# స్మైల్ తోనే చంపేస్తున్న వాణీ కపూర్!



బాలీవుడ్ గ్లామర్ క్వీన్ వాణీ కపూర్ తన స్టైలిష్ లుక్స్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. జీరో సైజ్ ఫిగర్‌తో మతులు పోగొట్టే ఈ భామ, తాజాగా ఒక అవార్డు ఫంక్షన్‌లో మెరిసి అందరి దృష్టిని ఆకర్షించింది. కేవలం గ్లామర్‌తోనే కాకుండా, తన అద్భుతమైన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంటూ కెరీర్‌లో దూసుకుపోతోంది. ముఖ్యంగా ఆమె చిరునవ్వుకు ఫిదా కాని అభిమాని లేడంటే అతిశయోక్తి కాదు. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఆ విశేషాలు చూద్దాం.. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ దాకా: వాణీ కపూర్ 'శుద్ధ్ దేశీ రోమాన్స్' సినిమాతో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి మొదటి సినిమాతోనే తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అయితే తెలుగు ప్రేక్షకులకు కూడా ఈ భామ సుపరిచితమే. నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో తన నటనతో, అందంతో సౌత్ ఆడియన్స్‌ను కట్టిపడేసింది. ఆ తర్వాత 'వార్', 'బెల్ బాటమ్' వంటి పెద్ద సినిమాల్లో గ్లామరస్ పాత్రలు చేస్తూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. ఎప్పటికప్పుడు తన ఫ్యాషన్ సెన్స్‌ను మారుస్తూ కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తోంది. అవార్డు విన్నర్.. నటనలోనూ మేటి: గ్లామర్ షో విషయంలో అస్సలు తగ్గని వాణి, నటనలోనూ తన సత్తా చాటుతోంది. తాజాగా జరిగిన 'పింక్ విల్లా స్క్రీన్ అండ్ స్టైల్ ఐకాన్స్ అవార్డ్స్'లో ఈమెకు 'బెస్ట్ యాక్టర్ ఇూ ఫిమేల్ (జూరీ)' అవార్డు దక్కింది. తన కో-స్టార్స్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ వాణి పెట్టిన పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. మతులు పోగొడుతున్న గ్లామర్ ఫోటోస్: తాజాగా ఒక ఈవెంట్ కోసం వాణి కపూర్ ముస్తాబైన ఫోటోలు చూస్తుంటే దేవకన్యలా ఉందంటూ ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఆమె కిల్లింగ్ స్మైల్, పర్ఫెక్ట్ ఫిజిక్ నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి. "నేను ఇష్టపడే పనిని నేను చేస్తున్నాను.. అది నన్ను మళ్ళీ వెతుక్కుంటూ వచ్చింది" అంటూ ఆమె తన సంతోషాన్ని ఇన్స్టాగ్రామ్ వేదికగా పంచుకున్నారు. ఈ ఫోటోలలో ఆమె అందం, ఆ నవ్వు చూసి ఫ్యాన్స్ కంగ్రాట్స్ చెబుతూనే హార్ట్ ఎమోజీలతో కామెంట్ సెక్షన్‌ను నింపేస్తున్నారు. ఇక మొత్తానికి వాణీ కపూర్ అటు గ్లామర్, ఇటు నటనను బ్యాలెన్స్ చేస్తూ కెరీర్‌లో కొత్త శిఖరాలను అధిరోహిస్తోంది. జీరో సైజ్ మెయింటైన్ చేస్తూ ఫిట్‌నెస్ ఫ్రీక్స్‌కు స్ఫూర్తిగా నిలుస్తోంది. ప్లాట్ ఫామ్స్‌లో కూడా తన సత్తా చాటుతుండటంతో ఆమెకు మరిన్ని క్రేజీ ఆఫర్లు క్యూ కడుతున్నాయి. భవిష్యత్తులో మరిన్ని విభిన్నమైన పాత్రలతో ఆమె మనల్ని అలరించాలని, తన అంద చందాలతో వెండితెరపై మెరవాలని ఆశిద్దాం. వాణి కపూర్ అంటే కేవలం గ్లామర్ మాత్రమే కాదు, ప్రతిభకు కేరాఫ్ అడ్రస్ అని మరోసారి నిరూపించుకుంది.



# బిగ్ బడ్జెట్ సినిమాలపై మృణాల్ క్లారిటీ!

గ్లామర్ కంటే పర్ఫార్మెన్స్‌కే నా ఓటు అంటున్న మృణాల్ ఠాకూర్, తాజాగా చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ అవుతున్నాయి. తన కెరీర్ గ్రాఫ్‌ను మార్చేసిన సీత, యష్ణ వంటి పాత్రల తర్వాత.. ఆ స్థాయి లేని సినిమాలకు గుడ్ బై చెబుతున్నానని ఆమె గట్టిగా చెప్పారు. తాజాగా 'డెకాయిట్' మూవీతో ఆమె ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆమె సెలెక్టివ్ జర్నీపై స్పెషల్ ఫోకస్ పెట్టారు ఆ వివరాలు చూద్దాం.. బెంచ్‌మార్క్ పాత్రల కోసం వెయిటింగ్: మృణాల్ ఠాకూర్ తన కెరీర్‌లో 'సీతా మహాలక్ష్మి' (సీతారామం), 'యష్ణ' (హాయ్ నాన్న) వంటి పాత్రలను ఒక బెంచ్‌మార్క్‌గా భావిస్తున్నారు. ఆ స్థాయి నటనకు అవకాశం ఉన్న పాత్రలు దొరకడమే కష్టంగా మారిందని, అందుకే భారీ రెమ్యూనరేషన్ లేదా పెద్ద స్టార్స్ ఉన్నా సరే, తన పాత్రకు ప్రాధాన్యత లేకపోతే నిర్మొహమాటంగా 'నో' చెబుతున్నట్లు ఆమె వెల్లడించారు. కథలో లోతు లేని సాధారణ కమర్షియల్ రోల్స్ చేయడం కంటే, కాస్త ఆలస్యమైనా మంచి స్క్రిప్ట్ కోసమే ఎదురుచూస్తానని మృణాల్ స్పష్టం చేయడం విశేషం. డెకాయిట్‌తో అదిరిపోయే రీ-ఎంట్రీ: విమర్శలు ఎలా ఉన్నా, తాజాగా విడుదలైన 'డెకాయిట్' మూవీతో మృణాల్ మళ్ళీ ఫామ్ లోకి వచ్చారు. ఏప్రిల్ 10, 2026న విడుదలైన ఈ యాక్షన్ డ్రామాలో అడివి శేష్‌తో కలిసి ఆమె పోటీపడి నటించారు. ఇక ముఖ్యంగా ఇంటర్వెల్ సీక్వెన్స్‌లో వచ్చే ట్విస్ట్ మరియు క్లైమాక్స్‌లో ఆమె పర్ఫార్మెన్స్ చూసి విమర్శకులు సైతం ఫిదా అయ్యారు. కొన్ని సీన్లలో అయితే హీరో శేష్‌ను కూడా మించిపోయేలా మృణాల్ తన నటనతో మాయ చేసిందని ఆడియన్స్ ప్రశంసిస్తున్నారు. పెద్ద ప్యాకేజీ ఆఫర్ కు నో : సీతారామం, హాయ్ నాన్న వంటి క్లాసిక్ హిట్లలో మృణాల్ చేసిన పాత్రలు ప్రేక్షకులలో ఒక బలమైన ముద్ర వేశాయి. అందుకే ఇప్పుడు తన దగ్గరకు వచ్చే ప్రాజెక్టుల విషయంలో ఆమె చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారు. కేవలం భారీ బడ్జెట్ ఉంది కదా అనో, లేదా పెద్ద హీరో సినిమా అనో కళ్ళు మూసుకుని సంతకం చేయకుండా.. కథలో లోతు, తన పాత్రకు ఉన్న ప్రాధాన్యతను మాత్రమే చూస్తున్నానని ఆమె పేర్కొన్నారు. ఒక నటిగా తన స్థాయిని పెంచుకోవడమే కాకుండా, ప్రేక్షకులకు ఎప్పుడూ నాణ్యమైన కంటెంట్‌నే అందించాలనే ఉద్దేశంతోనే, ఎంత పెద్ద ప్యాకేజీ ఆఫర్ చేసినా పాత్రలో దమ్ము లేకపోతే నిర్మొహమాటంగా తిరస్కరిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. మొత్తానికి మృణాల్ ఠాకూర్ ఇప్పుడు తన కెరీర్ లో మంచి హిట్ అందుకున్నారు. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, నటనకు ఆస్కారమున్న 'డకాయిట్' వంటి కథలను ఎంచుకోవడం ఆమె పరిణతిని చూపిస్తోంది. చిన్నపాటి విమర్శలు ఉన్నప్పటికీ, తెలుగు ప్రేక్షకులు మాత్రం ఆమెను 'సీత' లాగానే ప్రేమిస్తున్నారు. మరిన్ని వైవిధ్యమైన పాత్రలతో మృణాల్ తన బెంచ్‌మార్క్‌ను ఇంకా పెంచుకోవాలని కోరుకుందాం.



# 'రావ్ బహదూర్' కోసం సత్యదేవ్ ఇన్ని కష్టాలు పడ్డారా..నిజం గ్రేట్ బాస్!



టాలెంటెడ్ నటుడు సత్యదేవ్ తన కొత్త సినిమా 'రావు బహద్దూర్' కోసం చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చకు దారితీశాయి. సినిమా ఇంకా రిలీజ్ కాకముందే దీన్ని బాహుబలి, అవతార్ వంటి ప్రపంచ స్థాయి చిత్రాలతో పోల్చడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఓవర్ హైప్ వల్ల సినిమాలు దెబ్బతినే ప్రమాదం ఉన్నా, సత్యదేవ్ ఇంత కాన్ఫిడెంట్‌గా ఎందుకు ఉన్నారో? అసలు ఈ సినిమా వెనుక ఉన్న బలమైన అంశాలేంటో ఇప్పుడు చూద్దాం. అవతార్, బాహుబలితో పోలికా? సినిమా ప్రమోషన్లలో భాగంగా సత్యదేవ్ చేసిన స్పీచ్ అందరినీ షాక్‌కు గురిచేసింది. "బాహుబలి, అవతార్ వంటి సినిమాలు థియేటర్లలో మిమ్మల్ని ఎలాగైతే సీట్లకు అతుక్కుపోయేలా చేశాయో, రావు బహద్దూర్ కూడా అదే రేంజ్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది" అని సత్యదేవ్ చాలా కాన్ఫిడెంట్‌గా చెప్పారు.

సాధారణంగా ఇలాంటి పెద్ద సినిమాలతో పోల్చడం వల్ల అంచనాలు పెరిగి, ఒకవేళ సినిమా కొంచెం తేడా కొట్టినా భారీ డ్యామేజ్ జరిగే ప్రమాదం ఉంది. అయితే ఇక సత్యదేవ్ మాటలు చూస్తుంటే, ఆయన ఈ ప్రాజెక్ట్ కోసం పడ్డ కష్టం మరియు అవుట్‌పుట్‌పై ఉన్న నమ్మకమే అలా మాట్లాడించిందని అర్థమవుతోంది సత్యదేవ్ విశ్వరూపం - మేకప్ కష్టాలు: ఈ సినిమా కోసం సత్యదేవ్ పడ్డ శ్రమ అంతా ఇంతా కాదు. ప్రతిరోజూ తెల్లవారుజామున 4 గంటలకే సెట్స్‌కు వెళ్లి, దాదాపు 5 గంటల పాటు మేకప్ వేసుకునేవారట. సుమారు 80 రోజుల పాటు ఇదే షెడ్యూల్ కొనసాగిందంటే ఈ పాత్ర కోసం ఆయన ఎంతలా ప్రాణం పెట్టారో అర్థం చేసుకోవచ్చు. 'నాట్ ఈవెన్ టీజర్'లో ఆయన లుక్ చూసినప్పుడే సత్యదేవ్ విశ్వరూపం ఎలా ఉండబోతోందో ఒక క్లారిటీ వచ్చింది. అందుకే తన కష్టానికి తగ్గ ఫలితం వస్తుందనే ధీమాతోనే ఆయన ఈ రేంజ్ స్టేట్‌మెంట్స్ ఇస్తున్నట్లు కనిపిస్తోంది. మహేష్ బాబు బ్రాండ్ - భారీ బడ్జెట్: సత్యదేవ్ కెరీర్‌లోనే రూ. 25 కోట్లు అత్యధిక బడ్జెట్‌తో ఈ సినిమా రూపొందుతోంది. దీనికి తోడు సూపర్ స్టార్ మహేష్ బాబు నిర్మాణ సంస్థ జి.ఎమ్.బి ఎంటర్టైన్మెంట్ ఈ ప్రాజెక్ట్‌లో భాగస్వామిగా ఉండటం సినిమాకు పెద్ద ఎసెట్. నమ్రత గారు దాదాపు ఆరు గంటల పాటు కథ విని ఓకే చేశారంటే, సినిమాలో ఏదో బలమైన విషయం ఉండే ఉంటుందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇక 1960-80ల నాటి నేపథ్యం, వారణాసి అందాలు ఈ సినిమాను గ్లోబల్ స్థాయికి తీసుకెళ్తాయని మేకర్స్ గట్టిగా నమ్ముతున్నారు. అంచనాలను అందుకుంటారా?: అతివిశ్వాసం ఒక్కోసారి కొంపముం చుతుంది, కానీ సరైన కంటెంట్ ఉంటే అదే సినిమాను ఆకాశానికి తీసుకెళ్తుంది. సత్యదేవ్ మాటలు ఇప్పుడు సినిమాపై హైప్‌ను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లాయి. జూన్‌లో విడుదల కాబోతున్న ఈ చిత్రం నిజంగానే 'బాహుబలి' అంతటి ప్రభావాన్ని చూపిస్తుందా? లేదా కేవలం ప్రమోషన్ స్టంట్‌గానే మిగిలి పోతుందా? అన్నది చూడాలి. ఏదేమైనా, వెంకటేష్ మహా మార్క్ మేకింగ్‌పై ప్రేక్షకుల్లో ఉన్న నమ్మకం ఈ సినిమాకు అతిపెద్ద ప్లస్ పాయింట్. నిలకడగా రాణిస్తున్న సత్యదేవ్‌కు ఇది ఒక మైలురాయిగా నిలవాలని కోరుకుందాం.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com